ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

https://prajakalam.com
RNI No.TELTEL/2010/33275
ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
తెలుగు దినపత్రిక

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds
&
Public Notice
Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్
సంప్రదించండి
9010972526

గురువారం | 30-01- 2025 సంపుటి: 15 , సంచిక: 301 నిజామాబాద్ పేజీలు: 12, వెల: 3/- ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆

Circulated to Hyderabad,Ranagareddy,Nizamabad, Warangal, Mulugu, Shadnagar, Yadadri, Nalgonda, karimnagar, khammam, Medak, Sangareddy, Siddipet, Medchal, Jagityal,Vemulawada

### ఎకో టూరిజంపై

# ప్రత్యేక దృష్టి సారించాలి

## ఫిబ్రవరి 10 లోగా సమగ్ర పర్యాటక విధానం రూపొందించాలి..
## అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో పర్యాటకులను ఆకర్షించాలి: సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, జనవరి 29 (ప్రజాకలం ప్రతినిధి):** తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన సమగ్ర పర్యాటక విధానాన్ని ఫిబ్రవరి 10వ తేదీలోగా సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. రాష్ట్రంలో ఉన్న పర్యాటక ప్రదేశాలు, అభయారణ్యాలు, ఆలయాల ప్రాతిపదిక చేసుకొని పాలసీని రూపొందించాలని సీఎం సూచించారు. తెలంగాణ రాష్ట్ర సమగ్ర పర్యాటక విధానంపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తన నివాసంలో బుధవారం సమీక్ష నిర్వహించారు. దేశీయంగా వివిధ రాష్ట్రాలు అనుసరిస్తున్న పర్యాటక పాలసీలతో పాటు అంతర్జాతీయంగా ప్రముఖమైన పాలసీలను అధ్యయనం చేసి తెలంగాణ పర్యాటక పాలసీ రూపొందించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. తెలంగాణకు దేశీయ పర్యాటకులనే కాకుండా అంతర్జాతీయ పర్యాటకులను ఆకర్షించాలన్నారు. పర్యాటక రంగంలో బహుళ జాతి కంపెనీలు (ఎంఎన్‌సీ) పెట్టుబడులను ఆకర్షించేలా పాలసీ ఉండాలని సీఎం తెలిపారు. ఎంఎన్‌సీలు పెట్టుబడులు పెట్టినప్పుడు అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో వసతులు ఏర్పడతాయని.. అప్పుడు పర్యాటకుల ఆకర్షణ సులవవుతుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణలో కవ్వాల్, ఆమ్రాబాద్ పులుల అభయారణ్యాలను సఫారీ టూరిజానికి అనువుగా తీర్చిదిద్దాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సమ్మక్క-సారక్క, రామప్ప దేవాలయం, లక్నవరాలను సర్క్యూట్‌గా తీర్చిదిద్దాలని, నాగార్జున సాగర్, శ్రీశైలం బ్యాక్ వాటర్‌ల్లో కేరళ తరహాలో బోటు హౌస్‌ల ద్వారా పర్యాటకుల సంఖ్య పెరిగేలా చూడాలని సీఎం సూచించారు. రాష్ట్రంలో బౌద్ధ పర్యాటక ప్రదేశాలను కలుపుతూ బౌద్ధ సర్క్యూట్ ఏర్పాటు చేయాలన్నారు. సమ్మక్క-సారక్క జాతరకు పెద్ద సంఖ్యలో వచ్చే భక్తులు సమీపంలోని పర్యాటక ప్రదేశాలను సందర్శించేలా ప్రణాళికలు రూపొందించాలన్నారు.

తరువాయి 2వ పేజీలో...

### కృత్రిమ మేధ (ఏఐ) తో

# ఇందిరమ్మ ఇండ్ల పథకం

## మంజూరైన ఇండ్ల నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలి
## ఇందిరమ్మ ఇండ్ల సమీక్షలో మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**హైదరాబాద్, జనవరి 29 (ప్రజాకలం ప్రతినిధి):** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఎలాంటి అక్రమాలకు, అవినీతికి తావులేకుండా లబ్దిదారులకు మేలు చేకూరేలా సాంకేతిక పరిజ్ఞానాన్ని విరివిగా వాడుకోవాలని రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్లపై డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో బుధవారం నాడు మంత్రిగారు అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్బంగా మంత్రిగారు మాట్లాడుతూ లబ్దిదారుల ఎంపిక నుండి ఇండ్ల నిర్మాణం పూర్తయ్యే వరకూ కృత్రిమ మేధస్సు ( ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్- ఎఐ) వాడుకోవాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. పారదర్శకంగా లబ్దిదారుల ఎంపిక చేపట్టేందుకు ఇప్పటికే ప్రత్యేక యాప్‌ను రూపొందించి సర్వే నిర్వహించడం జరిగిందని ఇండ్ల నిర్మాణం, చెల్లింపులలో ఎలాంటి అవకతవకలకు ఆస్కారం లేకుండా రాష్ట్రంలో ఎక్కడినుంచైనా రోజువారీగా ఇండ్ల నిర్మాణ పురోగతిని పర్యవేక్షించేలా ఏఐని ఉపయోగించుకోవాలని నిర్ణయించినట్లు తెలిపారు. నిజమైన నిరుపేదలను గుర్తించేందుకు అత్యాధునిక సాంకేతిక



విధానాలను అమలు చేస్తున్నామన్నారు. మొబైల్ యాప్ ద్వారా నిర్వహించిన సర్వే వివరాలను క్లౌడ్ ఆధారిత కృత్రిమ మేధస్సు ( ఎ.ఐ) టెక్నాలజీతో సరిపోలుస్తూ అనర్హులను గుర్తించి అర్హులను ఎంపిక చేయాలని అధికారులకు సూచించారు. ఇండ్ల నిర్మాణానికి సంబంధించి నాలుగు దశల్లో చెల్లింపులు చేస్తామని, ఈ చెల్లింపుల్లో ఎలాంటి జాప్యానికి

తరువాయి 2వ పేజీలో...

# రక్షణశాఖ భూముల్లోని అక్రమ నిర్మాణాల కూల్చివేత

## కోర్టు తీర్పుతో నిర్మాణాలను తొలగించిన అధికారులు - రోడ్డున పడ్డ ఏవియేషన్ అకాడమీ విద్యార్థులు



బోయిన్‌పల్లి, జనవరి 29 : సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో రక్షణశాఖ భూములలో వెలసిన అక్రమ నిర్మాణాలను అధికారులు నేలమట్టం చేశారు. కంటోన్మెంట్ పరిధిలో రక్షణ శాఖ బీ-3 క్యాటగిరీకి చెందిన సుమారు 120 బంగ్లాల్లో కొన్ని కోర్టు వివాదంలో ఉన్నాయి. వాటిలో ఒకటి బంగ్లా నంబర్ 190. ఇది మేడ్చల్ హైవేను అనుకుని బోయిన్‌పల్లిలోని మల్లారెడ్డి గార్డెన్ పక్కన ఉంది. ఇక్కడ కొన్ని సంవత్సరాల క్రితం వెలసిన అక్రమ నిర్మాణాలతోపాటు ఈ భవనంలో అనుమతులు లేకుండా నడిపిస్తున్న రాజీవ్ గాం?ధీ ఏవియేషన్ అకాడమీని కంటోన్మెంట్ సీఈవో ఆదేశాల మేరకు అధికారులు బుధవారం కూల్చివేశారు.

దీంతో ఈ కాలేజీలో చదువుకుంటున్న విద్యార్థులు రోడ్డున పడ్డారు. జీఎల్ఆర్ సర్వేనెంబర్ 538లో భూమిని ఆక్రమించి 190 భవనాన్ని నిర్మించారని గతంలో హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. కొంతకాలంగా విచారణ జరగ్గా, ఈ స్థలంలోని అక్రమ నిర్మాణాలను కూల్చి వేయాలని ఇటీవల కోర్టు తీర్పు ఇచ్చింది. దీంతో కూల్చివేతలు చేస్తున్నట్లు బోర్డు అధికారులు తెలిపారు. ఇదే తరహాలో కంటోన్మెంట్ పరిధిలోని అక్రమ నిర్మాణాలనూ త్వరలోనే నేలమట్టం చేస్తామని అధికారులు తెలిపారు. రక్షణశాఖకు సంబంధించిన భూములను కబ్జా చేస్తే ఉపేక్షించేది లేదని పేర్కొన్నారు.

### మహాకుంభమేళా.. చీకట్లో తొక్కిసలాట..

# 40 మంది దుర్మరణం



మహాకుంభ్‌నగర్, జనవరి 29: ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక మహాకుంభమేళాలో తీవ్ర అపశ్రుతి చోటు చేసుకుంది! మౌని అమావాస్య సందర్భంగా పవిత్ర త్రివేణి సంగమస్థలి వద్ద బ్రహ్మ ముహూర్తంలో అమృత స్నానాలు ఆచరించేందుకు దేశం నలుమూలల నుంచీ కోట్లాది మంది భక్తులు ప్రయాగరాజ్‌కు చేరుకున్న వేళ.. అక్కడ తొక్కిసలాట జరిగి 40 మంది దుర్మరణంపాలయ్యారు.ఠరో 60 మందికి పైగా గాయాలపాలయ్యారు. బుధవారం తెల్లవారుజామున రెండు గంటల సమయంలో జరిగిందీ విషాదం. ఒకవైపు అంబులెన్స్ సైరన్లు.. మరోవైపు పోలీసు వాహనాల సైరన్లు.. భక్తుల ఆర్తనాదాలు.. తొక్కిసలాట జరిగిన ప్రాంతంలో చెల్లాచెదురుగా పడి ఉన్న మృతదేహాలు.. అయినవారిని కోల్పోయి, తీవ్రంగా గాయపడి రోదిస్తున్నవారితో.. చిందరవందరగా పడిపోయిన సంచులు, పాదరక్షలు, బ్యాక్‌ప్యాక్‌లు, దుస్తులు, దుప్పట్లు, ఇతర వస్తువులతో ఆ ప్రాంతమంతా భీతావహంగా మారిపోయింది. అప్రమత్తమైన అధికారులు క్షతగాత్రులను అంబులెన్సుల్లో మేళా ఏరియాలో ఏర్పాటు చేసిన ఆస్పత్రికి, మృతదేహాలను మోతీలాల్ నెహ్రూ వైద్య కళాశాల ఆస్పత్రి మార్చురీకి తరలించారు. ఆస్పత్రికి తీసుకొచ్చినవారిలో కొందరికి ఎముకలు విరిగిపోయాయని.. మరికొందరికి తీవ్రగాయాలయ్యాయని.. కొంతమంది అప్పటికే చనిపోయారని వైద్యుడొకరు వెల్లడించారు. అయితే, మృతుల సంఖ్య క్రమంగా పెరుగుతుండడంతో.. బుధవారం మధ్యాహ్నం 12 గంటల దాకా మోతీలాల్ నెహ్రూ వైద్య కళాశాల ఆస్పత్రికి మృతదేహాల తరలింపు కొనసాగుతూనే ఉందని తెలిసింది. మృతుల బంధువులు ఆ ఆస్పత్రికి పెద్ద ఎత్తున చేరుకుని తమవారి మృతదేహాల కోసం సాయంత్రం దాకా ఎదురుచూశారు.

**చీకటిలో కనిపించక..** మౌని అమావస్య కావడంతో పది కోట్ల మంది దాకా భక్తులు వస్తారని తెలిసినా అధికారులు ఏర్పాట్లు సరిగ్గా చేయలేదని, చీకటిగా ఉండడంతో అసలు ఎటు వెళ్తున్నామో తెలియని పరిస్థితి నెలకొందని.. తొక్కిసలాటకు అదే కారణమైందని బాధితులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సంగమస్థలికి వెళ్లే దారిలో నిర్వాహకులు ఏర్పాటు చేసిన చెత్తడబ్బాలు చీకటి కారణంగా కనపడకపోవడంతో కొంతమంది భక్తులు వాటిని తట్టుకుని కింద పడిపోయారని.. అప్పటికే విపరీతమైన రద్దీ ఉండడంతో వెనక వచ్చేవారు కిందపడ్డవారిని తొక్కుకుంటూ వెళ్లిపోయారని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. "భక్తుల్లో చాలామంది చేతుల్లో బ్యాగులు, ఇతర లగేజీ ఉంది. వారు నడిచే దారిలో పెద్ద సంఖ్యలో చెత్తడబ్బాలున్నాయి. వాటిని తట్టుకుని కొంతమంది కిందపడిపోయారు.

తరువాయి 2వ పేజీలో...

### ఇస్రో 100వ ప్రయోగం

# విజయవంతం



## నింగిలోకి దూసుకెళ్లిన జీఎస్ఎల్వీ-ఎఫ్15
## 19 నిమిషాల్లోనే కక్ష్యలోకి నావిక్-02
## దేశీయ నావిగేషన్ వ్యవస్థ మరింత బలోపేతం
## రికార్డు విజయంతో ఇస్రో సరికొత్త చరిత్ర

సూళ్లూరుపేట, జనవరి 29: ఇస్రో మహాద్భుత విజయాన్ని అందుకుంది. ఈ ఏడాది ఇస్రో చేపట్టిన తొలి ప్రయోగం.. షార్‌లో వందో మిషన్.. విజయవంతమైంది. తిరుపతి జిల్లా శ్రీహరికోటలోని సతీష్ ధవన్ అంతరిక్ష కేంద్రంలోని రెండో ప్రయోగ వేదికపై నుంచి బుధవారం ఉదయం 6:23 గంటలకు ఇస్రో చేపట్టిన జీఎసఎల్వీ-ఎఫ్15 రాకెట్ ప్రయోగం గ్రాండ్ సక్సెస్ అయింది. 27:30 గంటల కౌంట్‌డౌన్ ముగియగానే రెండోతరం నావిగేషన్ ఉపగ్రహం ఎన్‌వీఎస్-02 (నావిక్-02)ను తీసుకుని నిప్పులు చిమ్ముకుంటూ నింగిలోకి ఎగిరిన రాకెట్.. మూడు దశలను నిరాటంకంగా పూర్తిచేసుకుని 19.12 నిమిషాల్లోనే దాన్ని నిర్దేశిత కక్ష్యలో ప్రవేశపెట్టింది. మిషన్ కంట్రోల్ సెంటర్ నుంచి రాకెట్ గమనాన్ని పర్యవేక్షిస్తున్న ఇస్రో చైర్మన్ డాక్టర్ వి.నారాయణన్.. జీఎసఎల్వీ-ఎఫ్15 రాకెట్ ప్రయోగం విజయవంతమైందని ప్రకటించారు. ఇస్రో అధిపతిగా బాధ్యతలు చేపట్టిన ఆయనకు ఇదే మొదటి ప్రయోగం. శాస్త్రవేత్తలు ఉపగ్రహంలో ఉన్న 1,250 కిలోల ఇంధనాన్ని దశలవారీగా మండిస్తూ, భూమికి 36 వేల కిలోమీటర్ల ఎత్తులోని భూస్థిర కక్ష్యలోకి దాన్ని ప్రవేశపెడుతారు.

**నావిగేషన్ వ్యవస్థ బలోపేతం దిశగా..**

ఎన్‌వీఎస-02.. ఇస్రో శాస్త్రవేత్తలు అభివృద్ధి చేసిన స్వదేశీ నావిగేషన్ ఉపగ్రహ వ్యవస్థ. ఇది కొత్తతరం నావిగేషన్ ఉపగ్రహాల్లో రెండోది. భౌగోళిక, వైమానిక, సముద్ర నేవిగేషన్, సేవలు, వ్యవసాయంలో సాంకేతికత, మొబైల్ లోకేషన్ ఆధారిత సేవలకు ఉపయోగపడుతుంది. దేశీయ నావిగేషన్ వ్యవస్థ ఐఆర్ఎన్ఎసఎస ఇప్పటికే అందుబాటులో ఉండగా... దీన్ని మరింత బలోపేతం చేసేందుకు నావిక్ సిరీస్ కొత్త ఉపగ్రహాలు దోహదపడతాయి. గతంలో పంపిన ఉపగ్రహాల్లో ఎస్-బ్యాండ్, కె-బ్యాండ్, కేయూ-బ్యాండ్ లాంటి ఉపకరణాలను అమర్చారు. రెండోతరం నావిగేషన్ సిరీస్ ఉపగ్రహాలైన నావిక్-01, నావిక్-02లో ఎల్-1, ఎల్-5, ఎస్-బ్యాండ్ సిగ్నల్ వ్యవస్థను అమర్చారు. ఎల్-1లో ప్రజలకు ఉపయోపడే సివిలియన్ ఫ్రీక్వెన్సీ బ్యాండ్ ఉంటుంది. భూ, జల, వాయు మార్గాల్లో పొజిషన్‌ను 20 మీటర్ల అత్యంత ఖచ్చితత్వంతో, 50 నానోసెకన్ల రియల్‌టైమ్‌తో చూపించడం ఈ కొత్తతరం ఉపగ్రహాల ప్రత్యేకత. భారతదేశ సరిహద్దుల ఆవల 1,500 కిలోమీటర్ల పరిధి వరకూ ఈ వ్యవస్థ పనిచేస్తుంది.

తరువాయి 2వ పేజీలో...

# 'వక్ఫ్' నివేదికకు జేపీసీ ఓకే..

## 15-11 మెజారిటీతో ఆమోదం
## నేడు లోక్‌సభ స్పీకర్‌కు సమర్పణ
## జేపీసీ చైర్మన్ జగదంబికాపాల్ వెల్లడి

న్యూఢిల్లీ, జనవరి 29: కేంద్రం తెచ్చిన వక్ఫ్ సవరణ బిల్లును పరిశీలించి.. పలు మార్పులు, సవరణలు ప్రతిపాదిస్తూ రూపొందించిన నివేదికకు సంయుక్త పార్లమెంటరీ సంఘం (జేపీసీ) బుధవారం ఆమోదముద్ర వేసింది. 15-11 మెజారిటీతో కమిటీ సదరు రిపోర్టును అంగీకరించిందని బీజేపీ ఎంపీ, జేపీసీ చైర్మన్ జగదంబికాపాల్ విలేకరులకు తెలిపారు. ప్రతిపక్షాలు లేవనెత్తిన పలు అంశాలను పరిగణనలోకి తీసుకున్నామని.. బిల్లు చట్టరూపం దాలిస్తే వక్ఫ్ బోర్డు తన విధులను మరింత సమర్థంగా, పారదర్శకంగా నిర్వర్తించేందుకు తోడ్పడుతుందని చెప్పారు. వక్ఫ్ ఆస్తుల ప్రయోజనాలు పొందేవారి జాబితాలో తొలిసారి పస్మాందా ముస్లింలు, పేదలు, మహిళలు, అనాథలను చేర్చామన్నారు. 655 పేజీలతో కూడిన తమ నివేదికను గురువారం లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు సమర్పిస్తామని చెప్పారు. బడ్జెట్ సమావేశాల్లో పార్లమెంటులో బిల్లును ఆమోదిస్తారా అని విలేకరులు ప్రశ్నించగా.. భావి కార్యాచరణను నిర్ణయించాల్సింది సభాపతి, పార్లమెంటేనని ఆయన స్పష్టంచేశారు. నిరుడు ఆగస్టు 8న ఏర్పాటైన ఈ జేపీసీ ఢిల్లీలో 38 సమావేశాలు నిర్వహించింది.కాగా.. ఈ బిల్లు రాజ్యాంగ విరుద్ధమని




విపక్షాలు మండిపడ్డాయి. కమిటీ పనితీరుపైన, అది ఆమోదించిన బిల్లుపైన కాంగ్రెస్, డీఎంకే, టీఎంసీ, ఆప్, ఎంఐఎం సభ్యులు విమర్శలు గుప్పించారు. వారిలో కొందరు కమిటీకి అసమ్మతి నోట్‌ను సమర్పించారు. నివేదికలో దీనిని నమోదుచేయాల్సి ఉంటుంది. రిపోర్టు 655 పేజీలు ఉందని.. దానిని తమకు మంగళవారం సాయంత్రం పంపిణీ చేశారని బుధవారం సాయంత్రం 4 గంటల్లోపు అభిప్రాయం చెప్పాలన్నారని.. అన్ని పేజీలు చదివి నిరసన సిద్ధం చేసుకోవడానికి చాలా తక్కువ వ్యవధి ఇచ్చారని విపక్ష ఎంపీలు ఆక్షేపించారు. 'వక్ఫ్ బై యూజర్ (దీర్ఘకాలం వక్ఫ్ బోర్డు వినియోగంలో ఉండే ఆస్తి దానికే శాశ్వతంగా సంక్రమిస్తుంది. కోర్టుల్లో సవాల్ చేయడానికి వీల్లేదు)' అనే నిబంధనను తొలగించడాన్ని ఒవైసీ వ్యతిరేకించారు.

## ఎకో టూరిజంపై
# ప్రత్యేక దృష్టి సారించాలి

మొదటి పేజీ తరువాయి...

సింగపూర్ వంటి దేశాలు తక్కువ ప్రదేశంలో వైవిధ్యమైన ప్రణాళికలతో పెద్ద సంఖ్యలో పర్యాటకులను ఆకర్షించడం ద్వారా ఆర్థికాభివృద్ధి సాధిస్తున్నాయని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్ నగరంలోని ఎన్టీఆర్ గార్డెన్, సంజీవయ్య పార్క్, ఇందిరా పార్క్‌లను కలుపుతూ స్కైవాక్, సర్క్యూట్‌ను అభివృద్ధి చేయాలని సీఎం సూచించారు. అనంతగిరితో పాటు ఇతర ప్రాంతాల్లోనూ వసతులు మెరుగుపర్చాలని సూచించారు. పరిశ్రమలు, ఇతర రంగాల నుంచి వచ్చే ఆదాయమే కాకుండా పర్యాటక రంగం నుంచి వచ్చే ఆదాయం పెరిగితేనే రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ మరో దశకు చేరుకుంటుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సమీక్షలో రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, తెలంగాణ రాష్ట్ర పర్యాటకాభివృద్ధి సంస్థ ఛైర్మన్ పటేల్ రమేశ్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (మౌలిక వసతులు) శ్రీనివాసరాజు, ముఖ్యమంత్రి ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, పర్యాటక శాఖ ముఖ్య కార్యదర్శి స్మితా సబర్వాల్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికలు.. బీసీ రిజర్వేషన్లు తేలిన తరువాతే జరగనున్నాయి. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుల సర్వే వివరాల ముసాయిదా మరో రెండు రోజుల్లో ప్రభుత్వానికి అందనుంది. అనంతరం పూర్తి నివేదికను క్యాబినెట్ సబ్ కమిటీకి ఫిబ్రవరి 2 నాటికి అధికారులు అందజేయనున్నారు. ఆ వెంటనే సబ్‌కమిటీ సమావేశమై.. నివేదికపై చర్చిస్తుంది. ఆపై రాష్ట్ర మంత్రివర్గం భేటీ అయి.. బీసీ రిజర్వేషన్ల అంశంపై చర్చించి, నిర్ణయం తీసుకుంటుంది. అనంతరం ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటుచేసి బీసీల రిజర్వేషన్లపె తీర్మానం చేసి కేంద్రానికి పంపనున్నారు. దీనిపై కేంద్రం నుంచి సమాధానం వచ్చిన తరువాత రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు అత్యంత విశ్వసనీయంగా తెలిసింది. రాష్ట్రంలో తాము అధికారంలోకి వచ్చాక స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్‌ను 42 శాతానికి పెంచుతామని 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన రెండు నెలల్లోనే 2024 ఫిబ్రవరిలోకులగణనకు శ్రీకారం చుట్టింది. ఈ సర్వేలో వచ్చిన వివరాల ఆధారంగా రాష్ట్రంలో బీసీల లెక్కలు తేలనున్నాయి. కాగా, బీసీలకు ఖరారు చేయాల్సిన రిజర్వేషన్ల కోసం ప్రభుత్వం ప్రత్యేక కమిషన్‌ను కూడా నియమించింది. కుల సర్వేలో వచ్చిన వివరాలను ఇచ్చిన అనంతరం.. రిజర్వేషన్లను సూచిస్తూ ప్రత్యేక కమిషన్ ప్రభుత్వానికి నివేదికను సమర్పిస్తుంది.

**50 శాతం మించరాదని సుప్రీంకోర్టు తీర్పు**

స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు 50 శాతానికి మించరాదని సుప్రీంకోర్టు గతంలోనే తీర్పునిచ్చింది. మరోవైపు ఎస్సీ, ఎస్టీలకు వారి జనాభా దామాషా ప్రకారం 27 శాతం రిజర్వేషన్ అమలు చేయాల్సి ఉంది. దీంతో ప్రస్తుతం బీసీలకు 23 శాతం రిజర్వేషన్ మాత్రమే అమలవుతోంది. ఇప్పుడు కులసర్వేలో వచ్చిన వివరాల ఆధారంగా బీసీలకు 42శాతం రిజర్వేషన్ అమలు చేయాలంటే మొత్తం రిజర్వేషన్లు 50 శాతం పరిమితిని దాటాల్సి ఉంటుంది. ఇందుకు కేంద్రం నుంచి ఆమోదం అవసరం. దీంతో బీసీలకు రిజర్వేషన్లు పెంచుకునేందుకు అవకాశం ఇవ్వాలని, ఇందుకోసం పార్లమెంటులో చట్టం చేయాలని కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం కోరనున్నట్లు సమాచారం. ఒకవేళ ఈ విజ్ఞప్తిని కేంద్రం అనుమతించకపోతే స్థానిక ఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వ వైఖరి ఉంటుందన్నది చర్చనీయాంశంగా మారింది. పాత పద్ధతిలోనే ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చి.. కాంగ్రెస్ పార్టీ పరంగా బీసీలకు 42 శాతం టిక్కెట్లు ఇస్తుందా? లేక ఇతర మార్గాలను అన్వేషిస్తుందా? అన్నదానిపై స్పష్టత రావాల్సి ఉంది.

**సర్వేపై జాతీయ స్థాయిలో ప్రశంసలు: సీఎం**

తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సమగ్ర సర్వే.. దేశ వ్యాప్తంగా అందరి దృష్టినీ ఆకర్షించిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. జాతీయ స్థాయిలో ఈ సర్వేపై ప్రశంసలందుతున్నాయని చెప్పారు. సర్వేను విజయవంతంగా నిర్వహించిన అధికారులు, ఉద్యోగులను అభినందించారు. బుధవారం సమగ్ర కులగణన, సర్వే నివేదికపై బంజారాహిల్స్‌లోని పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ కులగణన ప్రక్రియ సామాజిక సాధికారతతోపాటు, భవిష్యత్తులో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, బలహీన వర్గాలందరి అభ్యున్నతికి ఉపయోగపడుతుందన్నారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం ఈ కులగణన సర్వేను చేపట్టి తమ చిత్తశుద్ధిని చాటుకుందన్నారు. ఫిబ్రవరి 2వ తేదీ లోగా క్యాబినెట్ సబ్ కమిటీకి తుది నివేదికను అందజేయాలని అధికారులను ఆదేశించారు. సమీక్షలో ఉప ముఖ్యమంత్రి భట్టివిక్కమార్క, మంత్రులు దామోదర రాజనర్సింహ, ఉత్తమ్‌కుమార్ రెడ్డి, సీతక్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ప్రభుత్వ సలహాదారులు కే.కేశవరావు, మాజీ మంత్రి జానారెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, వివిధ విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**టీటీడీ తరహాలో యాదగిరి గుట్టబోర్డు**

యాదగిరిగుట్ట దేవస్థానానికి తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) తరహాలోనే ప్రత్యేక బోర్డును ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం యాదగిరిగుట్ట బోర్డు నియామకానికి సంబంధించిన అంశాలపై జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో సీఎం సమీక్ష నిర్వహించారు. ధర్మకర్తలి మండలి ఏర్పాటుకు ఇప్పటికే రూపొందించిన ముసాయిదాలో ఆయన పలు మార్పులను సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆలయం సమీపంలో రాజకీయాలకు తావులేకుండా చూడాలని, ఆలయ పవిత్రతకు భంగం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఆలయం తరపున చేపట్టాల్సిన పలు ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలపై ముసాయిదాలో పేర్కొన్న నిబంధనల్లో మార్పులు చేయాలన్నారు. సమీక్షలో సీఎస్ శాంతికుమారి, దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, ప్రభుత్వ సలహాదారు శ్రీనివాసరాజు, సీఎం కార్యదర్శి మాణిక్‌రాజ్, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు పాల్గొన్నారు.

**'కుంభమేళా' మృతుల కుటుంబాలను కేంద్రం ఆదుకోవాలి**
**రాష్ట్రం నుంచి సాయం అందిస్తాం: సీఎం**

మహా కుంభమేళాలో జరిగిన తొక్కిసలాట ఘటనపై సీఎం రేవంత్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతి చెందిన కుటుంబాలను కేంద్రంతో పాటు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఆదుకోవాలని, గాయపడిన వారికి చికిత్స అందించాలన్నారు. ఈ విషయంలో అవసరమైన సాయం అందించడానికి తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని సీఎం తెలిపారు. ఈ మేరకు సీఎంవో బుధవారం మీడియాకు విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొంది. కాగా, మహా కుంభమేళాలో తొక్కిసలాట జరిగి భక్తులు ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. కుంభమేళాకు తెలంగాణ నుంచి వెళ్లిన వారు క్షేమంగా తిరిగివాలంటూ ఎక్స్‌లో పోస్టు చేశారు.

# కృత్రిమ మేధ (ఏఐ) తో ఇందిరమ్మ ఇండ్ల పథకం

మొదటి పేజీ తరువాయి...

తావు లేకుండా ఎప్పటికప్పుడు చెల్లించేలా ఏఐ టెక్నాలజీ ని వాడుకోవాలని నిర్ణయించినట్టు వెల్లడించారు. రాజకీయ ప్రమేయానికి తావు లేకుండా, ఇతర ప్రభావిత విభాగాల జోక్యం లేకుండా లబ్దిదారుల ఎంపిక జరిగేలా ఈ విధానాలు సహకరిస్తాయని, అనర్హులు ఎవరైనా ఉంటే పూర్తిగా గుర్తించే అవకాశాలు ఈ నూతన సాంకేతిక విధానం వలన సాధ్యపడుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రారంభించిన 4 ప్రతిష్టాత్మక పథకాలలో ఇందిరమ్మ ఇండ్ల పథకం ఒకటి. దీనిలో తొలి విడతగా నివాస స్థలం కలిగిన 72 వేల మంది లబ్దిదారులకు మంజూరు పత్రాలను అందజేయడం జరిగిందని ఈ ఇండ్ల నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. తొలివిడత ఇండ్ల మంజూరులో అత్యంత నిరుపేదలు, వికలాంగులు, వితంతువులు, ట్రాన్స్‌జెండర్లకు ప్రాధాన్యత ఇస్తునట్టు తెలిపారు. ఈ సమావేశంలో హౌసింగ్ సెక్రెటరీ శ్రీ జ్యోతి బుద్ధ ప్రకాష్, హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ వి.పి. గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

## మహాకుంభమేళా.. చీకట్లో తొక్కిసలాట..
# 40 మంది దుర్మరణం

మొదటి పేజీ తరువాయి...

వారి చేతుల్లో ఉన్న బ్యాగులు చెల్లాచెదురుగా పడిపోయాయి. వాటిని తట్టుకొని మరికొందరు కిందపడిపోయారు. నా కాలు కూడా ఒక డస్ట్‌బిన్‌లో ఇరుక్కుపోయింది. వెనక వస్తున్నవారిలో కొందరు యువకులు ముందున్నవారిని తోసుకుంటూ వచ్చేశారు. ఈ తొక్కిడిలో నేను కిందపడిపోవడంతో.. నా కాలికి గాయమైంది. ఎలాగోలా పైకి లేచి, కిందపడిపోయిన మా అమ్మానాన్నల్ని, మరో మహిళను కాపాడి పక్కకు తీసుకెళ్లా" అని ప్రయాగరాజ్‌కు చెందిన వివేక్ మిశ్రా అనే కంటెంట్ క్రియేటర్ అక్కడ జరిగిన విషాదాన్ని కళ్లకు కట్టారు. "మేం రెండు బస్సుల్లో మొత్తం 60 మందిమి మహాకుంభమేళాకు వచ్చాం. తెల్లవారుజామున తొమ్మిది మంది ఒక బృందంగా వెళ్తుండగా ఉన్నట్టుండి తోపులాట మొదలైంది. దాంట్లో మేం చిక్కుకుపోయాం. ఆ తొక్కిసలాటలో మాలో చాలా మంది కిందపడిపోయాం. అన్నివైపుల నుంచి జనం ఒకరినొకరు తోసుకోవడంతో మాకు అసలు తప్పించుకునే అవకాశమే లేకపోయింది. ఎలాగోలా బయటపడ్డాం" అని కర్ణాటక నుంచి వచ్చిన సరోజిని అనే మహిళ తెలిపారు. పోలీసులు సరైన ఏర్పాట్లు చేయలేదని ఆమె మండిపడ్డారు. "తోపులాటలో ఎటువెళ్లాలో తోచని పరిస్థితి. మమ్మల్ని తోసేస్తున్న చాలా మంది పెద్దగా నవ్వుతున్నారు. కనీసం పిల్లల మీదయినా దయచూపించాలని వేడుకున్నా వారు పట్టించుకోలేదు" అని ఈ ఘటనలో గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మరో మహిళ తనకు ఎదురైన భయానక అనుభవాన్ని వివరించారు. సామాన్యభక్తులతోపాటు వీఐపీల తాకిడి కూడా ఎక్కువగా ఉండడం.. భద్రతా ఏర్పాట్లు, క్యూలైన్లను సరిగ్గా ఏర్పాటు చేయకపోవడం కూడా తొక్కిసలాటకు కారణాలుగా చాలా మంది చెబుతున్నారు.

**బ్యారికేడ్లు విరగ్గొట్టడం వల్లే..**

చీకటి, ఏర్పాట్లు సరిగా లేకపోవడమే ఈ ప్రమాదానికి కారణమని భక్తులు ఆరోపిస్తుండగా.. యూపీ సర్కారు భిన్న వాదన వినిపిస్తోంది. తెల్లవారుజామున 2 గంటల సమయంలో కొంత మంది భక్తులు బ్యారికేడ్లను విరగ్గొట్టి అవతలివైపునకు దూసుకెళ్లడంతో.. అప్పటికే అటువైపు ఉన్నవారు వీరికింద నలిగిపోయారని యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్, మహాకుంభ్ డీజీపీ వైభవ్‌కృష్ణ చెప్పడం గమనార్హం. ఈ తొక్కిసలాటలో 30 మందికిపైగా మరణించారని.. 60 మంది గాయపడ్డారని వైభవ్‌కృష్ణ బుధవారం సాయంత్రం మీడియా సమావేశంలో వెల్లడించారు. మొత్తం 90 మందికి పైగా గాయపడ్డారని.. ఆస్పత్రికి తరలించేటప్పటికే వారిలో 30 మంది మరణించారని ఆయన వివరించారు. మృతుల్లో 25 మందిని ఇప్పటికే గుర్తించినట్టు చెప్పారు. వారిలో నలుగురు కర్ణాటకవాసులు, అసోం, గుజరాత్, మధ్యప్రదేశ్, ఝార?ండ్ తదితర రాష్ట్రాల భక్తులు ఉన్నట్టు చెప్పారు. క్షతగాత్రుల్లో 36 మంది ఇంకా ఆస్పత్రిలోనే చికిత్స పొందుతుండగా.. మిగతావారు ప్రాథమిక చికిత్స చేయించుకుని వెళ్లిపోయినట్టు తెలిపారు. ఇక.. తొక్కిసలాటకు కారణాలపై న్యాయవిచారణకు రిటైర్డ్ జడ్జి హరీశ్‌కుమార్, మాజీ డీజీపీ వీకే గుప్తా, రిటైర్డ్ ఐఏఎస్ డీకే సింగ్‌తో కూడిన త్రిసభ్య ప్యానెల్‌ను నియమించినట్టు ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ వెల్లడించారు. దీంతోపాటు విడిగా పోలీసు విచారణ కూడా జరిపించనున్నట్టు తెలిపారు. మృతుల కుటుంబాలకు రూ.25 లక్షల పరిహారం ఇవ్వనున్నట్టు ఆయన ప్రకటించారు. ఈ ఘోరం జరగడానికి గల కారణాలను తెలుసుకోవాల్సిన అవసరం ఉందని.. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీ గురువారం ఘటనాస్థలికి వెళ్లి దీనిపై లోతైన విచారణ జరుపుతారని యోగి పేర్కొన్నా రు. ప్రస్తుతం 9 నుంచి 10 కోట్ల మంది భక్తులు ప్రయాగ రాజ్‌లో ఉన్నారని.. వారి భద్రతే తమకు ముఖ్యమని.. భక్తులంతా తాము ఉన్న ప్రాంతాలకు సమీపంలోని ఘాట్లలో స్నానం చేయాలని.. త్రివేణి సంగమ స్థలి వద్దకు చేరుకునే ప్రయత్నాలు చేయొద్దని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ఇస్రో 100వ ప్రయోగం విజయవంతం

మొదటి పేజీ తరువాయి...

**2 నెలల్లో నిసార్ ప్రయోగం**

నావిక్-02 ప్రయోగం విజయానంతరం షార్‌లోని మీడియా సెంటర్‌లో సహచర శాస్త్రవేత్తలతో కలిసి నారాయణన్ మీడియాతో మాట్లాడారు. నావిక్-02 పదేళ్లపాటు సేవలందిస్తుందని వివరించారు. ఇస్రో, నాసా సంయుక్తంగా చేపట్టిన నిసార్ ఉపగ్రహాన్ని మరో 2నెలల్లో జీఎస్ఎల్వీ-ఎఫ్16 రాకెట్ ద్వారా ప్రయోగిస్తామని నారాయణన్ వెల్లడించారు. కాగా, శ్రీహరికోట నుంచి వందో ప్రయోగాన్ని చేపట్టిన ఇస్రోకు అభినందనలు వెల్లువెత్తాయి. ఈ ప్రయోగం ద్వారా ఇస్రో చరిత్రాత్మక మైలురాయిని అధిగమించిందని ప్రధాని మోదీ ప్రశంసించారు.

**ఐదేళ్లలో 100 మిషన్లు సాధ్యమే!**

100 మిషన్ల మైలురాయిని చేరుకోవడానికి ఇస్రోకు దాదాపు ఐదు దశాబ్దాలు (46 ఏళ్లు) పట్టింది. ఇది చాలా ఎక్కువ కాలమే..! 1979లో షార్‌లో తొలి ప్రయోగాన్ని చేపట్టినప్పుడు ఇస్రో వద్ద ఇప్పుడు ఉన్నంత టెక్నాలజీ లేదు. రాకెట్ టెక్నాలజీ కోసం రష్యా వంటి దేశాలపై ఆధారపడాల్సి వచ్చేది. దీంతో మెల్లగా ఒక్కో మెట్టు ఎక్కుతూ వచ్చిన ఇస్రో వంద మిషన్లు పూర్తిచేసుకుంది. ఇప్పుడు పరిస్థితులు పూర్తిగా మారాయి. అత్యాధునిక టెక్నాలజీని ఇస్రో అందిపుచ్చుకుంది. సొంతంగా రాకెట్లు, ఇంజన్లు నిర్మించుకుంటోంది. ఈ క్రమంలో 2000వ సంవత్సరం నుంచి దూకుడు పెంచింది. ఇదే జోరు కొనసాగిస్తే వచ్చే ఐదేళ్లలో మరో వంద ప్రయోగాలు నిర్వహించి 200 మార్కు అందుకోగలమని ఇస్రో ఛైర్మన్ నారాయణన్ అన్నారు. సైకిల్, ఎడ్లబండిపై రాకెట్ విడిభాగాలను తరలించిన కాలం నుంచి.. అంతరిక్షంలో రెండు ఉపగ్రహాలను డాకింగ్ చేసే స్థాయికి ఇస్రో ఎదిగింది. చంద్రుడి దక్షిణ ధ్రువంపై ల్యాండర్, రోవర్‌ను దింపి చరిత్ర సృష్టించిన ఇస్రో.. సూర్యుడి గుట్టు విప్పేందుకు ఆదిత్య-ఎల్1 మిషన్‌ను కూడా చేపట్టింది. త్వరలోనే చంద్రుడిపైకి మన వ్యోమగామిని పంపే ప్రయత్నాలు చేస్తోంది.

# కంటోన్మెంట్ లో బంగ్లా స్వాధీనం,అక్రమ నిర్మాణాల తొలగింపు
## రక్షణశాఖకు అప్పగించిన బోర్డు అధికారులు



కంటోన్మెంట్ః జనవరి 29 ప్రజాకలం ప్రతినిధి

కంటోన్మెంట్ నియోజకవర్గంలో రక్షణశాఖ ఆస్థులు రక్షించేందుకు శ్రీకారం చుట్టారు. బోర్డు పరిధిలో ఉన్న బంగ్లాలను స్వాధీనం చేసుకునేందుకు కరసత్తు చేపట్టారు. అందులోభాగంగా గడువు ముగిసిన బంగ్లాలను కోర్టు ఉత్తర్వుల మేరకు స్వాధీనం చేసుకుని అందులో నిర్మించిన భవనాలను కూల్చి వేసినట్లు బోర్డు సీఈఓ మధుకర్ నాయక్ వివరణ ఇచ్చారు. బోయినపల్లి, మేడ్చల్ రోడ్డుకు దగ్గరలో ఉన్న బీ కెటగిరికి చెందిన 190 వ బంగ్లాలో రాజీవ్ గాంధీ ఏవియేషన్ సంస్థకు లీజ్ ఇచ్చారు. లీజ్ ముగిసింది, కానీ వారు మాత్రం ఆ బంగ్లాను ఖాళీ చేయకపోగా కోర్టును ఆశ్రయించారు. దీనితో కోర్టు ఇచ్చిన తీర్పు మేరకు బోర్డు అధికారులు రంగంలోకి దిగి ఆ బంగ్లాలో నిర్మించిన భవనాలను కూల్చి వేశారు. కొన్ని ఏళ్లుగా ఇలా అక్రమంగా ఆయా బంగ్లాలను దుర్వినియోగం చేస్తున్నారని గుర్తించారు. సుమారు మూడున్నరం ఎకరాల్లో రాజీవ్ గాంధీ ఏవియేషన్ అకాడమీ బంగ్లాను వ్యాపారం కోసం వినియోగించుకుని బోర్డు ఆధాయంకు గండికొట్టారని తెలిపారు. వ్యాపారం చేస్తు తమ స్వలాభం కోసమే వినియోగించారని స్పష్టం చేశారు. ఈ భూములని తిరిగి రక్షణ శాఖకు అప్పగిస్తామని బోర్డు అధికారులు తేల్చి చెప్పారు.

# ప్రపంచ స్థాయి రిబాస్
# సేవలను అందిస్తున్న అనంత రిహాబ్
## రిహాబ్,ట్రాన్సిషేశనల్ కేర్, పేయిన్ రిలీఫ్




సికింద్రాబాద్ఃజనవరి 29 ప్రజాకలం ప్రతినిధి

ఆరోగ్యాన్ని పునరుద్ధరించడమే మా లక్ష్యం అని అనంత రీహాబ్ సీఈఓ డాక్టర్ చంద్రశేఖర్ తెలిపారు. వైద్య చికిత్స పొందిన వారు గౌరవప్రదమైన, స్వతంత్ర జీవనాన్ని సాగించాల్సిన అవసంర ఉందని గుర్తు చేశారు. అనంత రీహాబ్‌లో అత్యాధునిక టెక్నాలజీని వ్యక్తిగత చికిత్సా ప్రణాళికలతో సేవలను అందిస్తున్నామని వివరణ ఇచ్చారు. ఏడాది కాలంలోనే 30వేలకు పైగా థెరపీ గంటలు అందించామని, నాన్-ఇన్వేజివ్ బ్రెయిన్ స్టిమ్యులేషన్, నొప్పి నివారణ పద్ధతులు, సమగ్ర ట్రాన్సిషనల్ కేర్ లాంటి సరికొత్త టెక్నిక్‌లు సేవలు ఇక్కడు అందుబాటులో ఉన్నాయని వివరణ ఇచ్చారు. దక్షిణ భారతదేశంలో అతిపెద్ద, అత్యాధునిక రీహాబిలిటేషన్ సెంటర్‌గా స్ట్రోక్, శస్త్రచికిత్సలు, ట్రామా, దీర్ఘకాలిక నొప్పి లాంటి సమస్యలున్న రోగులు తిరిగి కోలుకునేందుకు ఒక ఆశాదీపంలా నిలిచింది. మోకాలి మార్పిడి శస్త్రచికిత్స చేయించుకున్నవారు తిరిగి నడిచేందుకు అనంత రిహాబ్ అండగా ఉంటుందని తేల్చి చెప్పారు. అంతర్జాతీయ గుర్తింపు ఉన్న నిపుణులతో అత్యాధునిక సదుపాయాలు, అడ్వాన్స్‌డ్ ఫిజియోథెరపీ, క్రిటికల్ కేర్, పోషకాహార సేవలు అనంత రిహాబ్ ప్రత్యేకతన్నారు. ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి, డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ జనరల్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డైరెక్టర్ వి.బి. కమలాసన్ రెడ్డి, హైదరాబాద్ డీఎంహెచ్ఓ డాక్టర్ జె. వెంకట్ తదితరులు పాల్గొన్నారు.




# బేగంపేట్ మహర్షి కాలేజీలో వేధింపులు
## విద్యార్థులతో కలిసి బాధితురాలి ఆందోళన.




సికింద్రాబాద్ఃజనవరి 29 ప్రజాకలం ప్రతినిధి

బేగంపేటలోని మహర్షి కాలేజీలో వద్ద విద్యార్థులు ఆందోళన కు దిగారు. ఇంగ్లీష్ లెక్చరర్ నాగేంద్రమాలకు జరిగిన అన్యాయాన్ని నిరసిస్తూ విద్యార్థులు నిరసన చేపట్టారు. క్లర్కు స్వామి, ఇంచార్జి ప్రిన్సిపల్ రజినీ తనను వేధిస్తున్నారని, ఇంగ్లీష్ లెక్చరర్ నాగేంద్రమాల ఆరోపించారు. జనవరి 25 కాలేజీ లెక్చరర్ చీర మార్చుకుంటున్న సమయంలో వీడియోలు తీసిన క్లర్క్ స్వామి, ఇంచార్జీ ప్రిన్సిపల్ రజినీ, తన వీడియోలు రహస్యంగా తీశారని ఆరోపించారు. ఇదే విషయమై 27 న బేగంపేట పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా బేగంపేట ఇన్స్పెక్టర్ సి. హెచ్ రామయ్య మాట్లాడుతూ ప్రిన్సిపల్ సీటు కోసమే ఇద్దరి మధ్య గొడవకు కారణమని, కోర్టు పరిధిలో ఉంది కాబట్టి ఎలాంటి జోక్యం చేసుకోలేమని వారికి వివరించారు. ముందు జాగ్రత్త చర్యగా బందోబస్తును ఏర్పాటు చేశామని తెలిపారు. ఇంగ్లీష్ ఉపాధ్యాయురాలైన నాగేంద్రమాలకు న్యాయం చేయాలంటూ డిమాండ్ చేస్తూ విద్యార్థులు నిరసన కు దిగారు. నాగేంద్రమాల మాట్లాడుతూ తన పట్ల కళాశాల యాజమాన్యం వ్యవహరిస్తున్న తీరుపై ఆమె తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే తనకు న్యాయం చేయాలని తన పట్ల అసభ్యంగా ప్రవర్తించిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు ఆమె వెల్లడించారు. కాలేజీలో ప్రిన్సిపాల్ పోస్ట్ కొరకు ఇద్దరి మధ్య ఉన్న విభేదాలు వివాదానికి కారణం అన్నట్లుగా భావిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



**గళం మీద కలం మాది**

మీ ప్రాంతంలో ఏ సమస్యనైనా పరిష్కరించడానికి 'ప్రజాకలం' మీకు తోడుగా ఉంటుంది. మీ సమస్యల వివరాలను, ఫోటోలను మాకు వాట్సప్ ద్వారా పంపవచ్చు. లేదా ఫోన్లో వివరించవచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

జగిత్యాల: 94403 52123
పెద్దపల్లి :9849007793,9121348522
మెట్‌పల్లి : 95535 39999
రుద్రంగి : 86888 05981
బుగ్గారం : 99897 94948
గోదావరిఖని : 99899 35750
సిరిసిల్ల : 9014368563

◆ కరీంనగర్ ◆ జగిత్యాల ◆ పెద్దపల్లి ◆





# ప్రజాకలం

◆ ఉమ్మడి కరీంనగర్ ◆

గురువారం, జనవరి 30, 2025




## మినీ స్టేడియంని పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి, సత్య ప్రసాద్



మెట్ పల్లి : ప్రతినిధి జనవరి 29 (ప్రజా కలం) బుధవారం పట్టణంలోని మినీ స్టేడియాన్ని గ్రౌండ్ ని క్షేత్రస్థాయిలో ఆర్డీవో శ్రీనివాస్ కలిసి పరిశీలించారు. స్టేడియం ఆవరణలోని ఆగిపోయిన బిల్డింగ్ నిర్మాణ పనులను పరిశీలించారు. నిర్మాణ దశలోనే ఆగిపోయిన బిల్డింగ్ లను సందర్శించి ఆగిపోయిన పనుల గురించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయిలో బిల్డింగ్ లో ఉన్న చెత్త వ్యర్థాలను పిచ్చి మొక్కలను శుభ్రపరచాలని అధికారులకు ఆదేశించారు. అలాగే మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించి పలు రికార్డులను దరఖాస్తులను కలెక్టర్ పరిశీలించారు. ఆఫీస్ కు వచ్చే ప్రజలకు ప్రజ పాలన సేవ కేంద్రంలో కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు వచ్చే దరఖాస్తులను నిరంతరం ప్రక్రియ కావున ఎప్పటికప్పుడు తీసుకోవాలని సూచించారు. అనంతరం మెట్ పెల్లి పట్టణంలోని పురపాలక సంఘంలోని డంపింగ్ యార్డ్ వైకుంఠధామంను కలెక్టర్ పరిశీలించారు. డంపింగ్ యార్డ్ లో తడి చెత్తను పొడి చెత్తను వేరువేరుగా సేకరించాలని సూచించారు. అలాగే వైకుంఠధామంలో పిచ్చి మొక్కలను పూర్తిస్థాయిలో తొలగించాలని నీటి సదుపాయం కల్పించాలని ఆవరణలో ఉన్న వ్యర్థాలను వస్తువులను పూర్తిస్థాయిలో శుభ్రపరచాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. కలెక్టర్ వెంట, ఆర్డీవో శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ టి. మోహన్ , ఎంపీడీవో, రెవిన్యూ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జనవరి 31న ద్విచక్ర వాహనాల వేలం నిర్వహణ

### -ఎక్సైజ్ శాఖ ఇన్స్ పెక్టర్ ఎన్.నరేందర్



పెద్దపల్లి,జనవరి 29:(ప్రజాకలం ప్రతినిధి) ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్, పెద్దపెల్లి పరిధిలో వివిధ కేసులలో పట్టుబడిన ద్విచక్ర వాహనాలను జనవరి 31న ఉదయం 11 గంటలకు వేలం నిర్వహించనున్నట్లు ఎక్సైజ్ శాఖ ఇన్స్ పెక్టర్ ఎన్.నరేందర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రొహిబిషన్ చట్టం ప్రకారం సీజ్ చేసిన తొమ్మిది ద్విచక్ర వాహనాలను జనవరి 31న వేలం వేస్తున్నామని,ఈ వేలంలో పాల్గొనాలనుకునే ఆసక్తి గల వారు జనవరి 31న ఉదయం 9 నుంచి 10 గంటల వరకు ధరావత్ డబ్బున్న చెల్లించి రసీదు తీసుకోవాలని, ఉదయం 11 గంటలకు బహిరంగ వేలం కార్యక్రమం ఉంటుందని, వాహనాల గురించి ఏదైనా సందేహం ఉంటే పెద్దపల్లి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ నందు సంప్రదించవచ్చని ఎన్.నరేందర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

### కాంగ్రెస్ హయాంలో రుణమాఫీ లేదు..

## రైతు భరోసా లేదు..

### - బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తిరుపతి నాయక్



రుద్రంగి జనవరి 29, (ప్రజాకలం ప్రతినిధి)

కాంగ్రెస్ హయాంలో రైతులకు రుణమాఫీ లేదు రైతు భరోసా లేదని రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తిరుపతి నాయక్ అన్నారు. బుధవారం మండలంలోని దెగావత్ తండా గ్రామంలో బిఆర్ఎస్ నాయకులతో కలిసి సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తిరుపతి నాయక్ పార్టీ నాయకులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఇచ్చినటువంటి ఆరు గ్యారెంటీలలో ఏ ఒక్క గ్యారెంటీ సంపూర్ణంగా అమలు చేయడంలేదని, రైతుల ప్రభుత్వం అని చెప్పుకునే కాంగ్రెస్ నాయకులు రైతులకు సంవత్సరంలో రైతు భరోసా డబ్బులు రూ. 15 వేలు బాకీ ఉందని అన్నారు. ఏకకాలంలోనే రుణమాఫీ చేస్తామన్న ప్రభుత్వం ఇప్పటికీ రుణమాఫీ చేయలేదని అన్నారు. ఈ ప్రాంత కాంగ్రెస్ నాయకులు చేతనైతే పోడుపట్టాల భూములకు మాజీ మంత్రి బాల్కొండ శాసనసభ్యులు వేముల ప్రశాంత్ రెడ్డి చోరవతో ప్రొసీడింగ్స్ వచ్చాయని వీలైతే వాటిని పట్టాజేపియాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ శ్యాంసుందర్, మానాల సొసైటీ డైరెక్టర్ భూపతి నాయక్, బిఆర్ఎస్ పార్టీ అన్ని గ్రామ శాఖల అధ్యక్షులు, కమలాకర్, దేవా, గంగాధర్, భూమ నాయక్ గజన్ నాయక్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# స్త్రీ నిధి బకాయిలను పూర్తిగా చెల్లించాలి

### - లోకల్ బాడీస్ అదనపు కలెక్టర్ అరుణ శ్రీ



పెద్దపల్లి,జనవరి 29:(ప్రజాకలం ప్రతినిధి)

స్త్రీ నిధి బకాయిలను పూర్తిగా చెల్లించి రుణాలను పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని లోకల్ బాడీస్ అదనపు కలెక్టర్ అరుణ శ్రీ అన్నారు. బుధవారం లోకల్ బాడీస్ అదనపు కలెక్టర్ అరుణ శ్రీ ఆధ్వర్యంలో మెప్మాలోని స్త్రీ నిధి లో అత్యల్ప ప్రగతి కలిగిన రిసోర్స్ పర్సన్ ను సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా లోకల్ బాడీస్ అదనపు కలెక్టర్ అరుణ శ్రీమాట్లాడుతూ మహిళా సమాఖ్యలలో దీర్ఘకాలంగా బకాయిలు ఉన్న కమ్యూనిటీ ఆర్గనైజర్స్,రిసోర్స్ పర్సన్ లను సమీక్ష చేసి బకాయిలు పూర్తిగా కట్టించాలని అన్నారు.సమీక్షకు హాజరు కాని రిసోర్స్ పర్సెన్స్ పై చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.రికవరీలలో అవకతవకలు జరిగితే క్రిమినల్ కేసులు పెట్టాలని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు.ప్రతి ఒక్క సమాఖ్య,రిసోర్స్ పర్సన్ వారి బకాయిలను పూర్తిగా చెల్లించి స్త్రీ నిధి రుణాలు వినియోగించుకునేలా రుణ ప్రణాళికను తయారు చేసుకోవాలని అన్నారు.మహిళా శక్తిలో భాగంగా లోన్ భీమా ప్రమాద భీమాలలో నమోదైన క్లేయిమ్ లను తక్షణమే పూర్తి చేయాలని సూచించారు.

మహిళా శక్తిలో భాగంగా కొత్త యూనిట్ లను నెలకొల్పాలని అన్నారు.సంఘాలలో లేని సభ్యులను సంఘాలలో చేర్చి కొత్త సంఘాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎ.ఓ.పి సంపత్,డి.ఎం.సీ డి సతీష్ బాబు,శ్రీనిధి రీజనల్ మేనేజర్లు,రిసోర్స్ పర్సన్స్,తదితరులు పాల్గొన్నారు

### జంతు సంరక్షణపై ప్రతి ఒక్కరు

# అవగాహన కలిగి ఉండాలి

### - జంతు సంరక్షణ చర్యలపై రూపొందించిన పోస్టర్ ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



పెద్దపల్లి,జనవరి 29:(ప్రజాకలం ప్రతినిధి)జంతు సంరక్షణకు పాటించాల్సిన నిబంధనలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని,నిబంధనల మేరకు జంతువులను సంరక్షించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షఅన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో జంతు సంరక్షణ చర్యలపై రూపొందించిన పోస్టర్ ను ఆవిష్కరించారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,జంతు సంరక్షణకు భారత ప్రభుత్వం జాతీయ జంతు కళ్యాణ మండలిని (ఎనిమల్ వెల్ఫేర్ బోర్డ్ ఆఫ్ ఇండియా) ను స్థాపించిందని, వీధి కుక్కలు జంతువుల పట్ల సానుభూతితో వ్యవహరించాలని కలెక్టర్ తెలిపారు.కుక్క కాటుకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు,కుక్క ఒకవేళ కరిస్తే వెంటనే తీసుకోవాల్సిన ప్రథమ చికిత్స పై విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 51ఏ,జి ప్రకారం అడవులు, సరస్సులు,నదులు వన్యప్రాణులతో సహా సహజ పర్యావరణాన్ని రక్షించడం, జీవుల పట్ల కరుణ కలిగి ఉండడం ప్రతి పౌరుడి కర్తవ్యం అని కలెక్టర్ తెలిపారు.పెంపుడు జంతువులకు తప్పకుండా క్రమం తప్పకుండా టీకాలు వేయించాలని,వాటిని నిర్దయగా బయట వదిలి వేయవద్దని,పశువులను ఇతర జంతువులను,పక్షులను రవాణా చేసే సమయంలో తప్పనిసరిగా జంతు రవాణా నిబంధనలు పాటించాలని,వన్యప్రాణులను చూస్తే వెంటనే అటవీశాఖ అధికారులకు సమాచారం అందించి వాటిని సురక్షిత అటవీ ప్రాంతానికి తరలించుటకు సహకరించాలని కలెక్టర్ తెలిపారు.వీధి కుక్కలను చంపుట వేరే ప్రాంతాలకు తరలించుట,హింసించుట నేరమని,జంతు సంరక్షణ కొరకు సేవ చేయు వారికి,స్వచ్ఛంద సంస్థలకు ప్రతి పౌరుడు సహకరించాలని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి శంకర్,జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## గద్దర్ పైన బండి వాక్యలు సరైనవి కావు

### - జిల్లా ఎస్సి ఎస్టీ అట్రాసిటీ మెంబర్ మురుకుట్ల నరేందర్



మంగపేట జనవరి 29 (ప్రజా కలం ప్రతినిధి)

ప్రజా గాయకుడు ప్రజా యుద్ధ నౌకగా పేరుగాంచిన ప్రజా నాయకుడు గద్దర్ పై కేంద్ర మంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు తీవ్రంగా ఖండిస్తున్నాము అని జిల్లా ఎస్సి ఎస్టీ అట్రాసిటీ మెంబర్ మురుకుట్ల నరేందర్ అన్నారు ఆయన బుధవారం మీడియాతో మాట్లాడుతూ గద్దర్ ప్రజానీకానికి చేసిన సేవలు వెలకట్టలేనివి ఆయన ఏ ఒక్కరి పక్షంలో లేకుండా అన్ని కులాలకు సంబంధించి అన్ని పార్టీలకు సంబంధించి ఆయన ఒక ప్రజా గాయకుడిగా పేరుందిన వ్యక్తి తెలంగాణ రాష్ట్ర సాదనలో ఎన్నో రకాలుగ ముందంజలో ఉంటూ రాష్ట్ర సాదనకు కృషి చెసిన వ్యక్తి గద్దర్ అయన ఒక విప్లవ స్ఫూర్తి ఆయన మాటలతొ ఆటలతొ పాటలతొ డప్పు చిందులతో తెలంగాణ విప్లవ స్ఫూర్తిని నింపిన వ్యక్తి గద్దర్ ఆయన సెవలను గుర్తించి తెలంగాణా ప్రభుత్వం గద్దర్ పేరు మీదనే అవార్డులను ప్రదానం చేస్తున్న విషయం అందరికీ తెలిసినదే అలాంటి గొప్ప వ్యక్తికీ పద్మశ్రీ అవార్డు కేంద్ర ప్రభుత్వం ఎందుకు ఇవ్వడం లేదో యావత్ ప్రజాణికం అందరూ ఆలోచించాలి కేంద్ర మంత్రి బండి సంజయ్ చేసిన మాటలు కరెక్ట్ కాదని వ్యక్తిగత కక్షతో అక్కసుతో బిజెపి పార్టీ ఒక కళాకారునికి దక్కాల్సిన గౌరవాన్ని ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు తెలంగాణ మలిదశ ఉద్యమానికి తాను తన గలముతో యావత్ తెలంగాణ స్థితి గతులను బాధలను బయటి ప్రపంచానికి తెలిసేలా చేసాడని ఆయనది ఒక చరిత్ర అన్నారు కేంద్ర మంత్రి బండి సంజయ్ కేవలం పార్టీ అనే ముసుగులో గద్దర్ ని అవమానించడం సరికాదని అన్నారు ఆయన మాట్లాడిన మాటలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలంగాణ రాష్ట్రం కావాలని అన్ని పార్టీలను అన్ని కులాలను అన్ని సంఘాల నాయకులను ఏకతాటిపైకి తెచ్చి రాష్ట్రం అంతా కాలి నడకన నడిచిన రోజులు సైతం గుర్తు ఉన్నాయని అన్నారు రాష్ట్రానికి గద్దర్ అన్న చేసిన సేవలు వెల కట్టలేనివని కొనియాడారు కేంద్ర మంత్రి బండి సంజయ్ గద్దర్ పైన చేసిన వాక్యలు సరికావు వాటిని వెనక్కు తీసుకోవాలి ఆయన పై ఎస్సి ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి కేంద్ర మంత్రి పదవి నుంచి తొలగించాలని జిల్లా ఎస్సి ఎస్టీ అట్రాసిటీ మెంబర్ మురుకుట్ల నరేందర్ డిమాండ్ చేశారు.

## రెండో విడత దళిత బందు నిధులు విడుదల

### - రాష్ట్ర దళిత బంధు సాధన సమితి రాష్ట్ర కన్వీనర్ చిట్టి మల్ల సమ్మయ్య



మంగపేట జనవరి 29 (ప్రజా కలం ప్రతినిధి)

రెండో విడత దళిత బంధు పథకం ద్వారా ఎంపికై గ్రౌండింగ్ అయి అలాగే కలెక్టర్ ఎకౌంట్లో ఉన్నటువంటి డబ్బులను వెంటనే లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసే విధంగా అధికారులకు ఉత్తర్వులు జారీ చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని దళిత బంధు సాధన సమితి పక్షాన స్వాగతిస్తున్నట్లు రాష్ట్రకన్వీనర్ చిట్టిమల్ల సమ్మయ్య తెలిపారు గత 13 నెలలుగా ప్రభుత్వానికి తమ ఆకాంక్ష తెలిపే విధంగా శాంతియుత మార్గంలో అనేక కార్యక్రమాలు చేపట్టడం ద్వారానే రాష్ట్ర ప్రభుత్వం దానిని గుర్తించి ప్రక్రియను ప్రారంభించిందని తెలిపారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కి రాష్ట్ర మంత్రి వర్గానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి దళిత బంధు లబ్ధిదారులు కూడా అండగా ఉంటారని కాపాడుకున్న ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతామని తెలిపారు. దయచేసి రెండో విడత ద్వారా ఎంపికైన రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రతి లబ్ధిదారుడికి జిల్లాల కలెక్టర్ల అకౌంట్ లో ఉన్న డబ్బులను తక్షణమే షరతులు లేకుండా వారి అకౌంట్లో జమ చేయాలని చిట్టిమళ్ళ సమ్మయ్య కోరారు త్వరలోనే రాష్ట్ర బృందం ముఖ్యమంత్రికి ఉప ముఖ్యమంత్రికి మంత్రి మండలికి కలిసి కృతజ్ఞతలు తెలియజేస్తామని ఈ ఉద్యమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి వివిధ రాజకీయ పార్టీలకు వివిధ ప్రజా సంఘాలకు మేధావులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నట్లు చిట్టిమళ్ల సమ్మయ్య తెలిపారు.

### చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 పై

# అవగాహన కల్గి ఉండాలి

### - జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్ రావు

పెద్దపల్లి,జనవరి 29:(ప్రజాకలం ప్రతినిధి)

చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 పై అవగాహన కల్గి ఉండాలని జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్ రావు తెలిపారు.బుధవారం జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్ రావు రేగడిమద్దికుంట లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ



సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్ రావు మాట్లాడుతూ బాలల సంరక్షణ కోసం తీసుకుంటున్న చర్యలను వివరించారు.బాల్యవివాహాలు,బాల కార్మికులు,మైనర్లకు లైంగిక వేధింపులు,పిల్లలను ఇతర రకాల వేధింపులకు గురి చేస్తే 1098 నెంబర్ కు ఫోన్ చేసి ఫిర్యాదు నమోదు చేయాలని తెలిపారు.మైనర్ ప్రేమ వివాహాలు,మొబైల్ వాడకం వల్ల పిల్లలకు జరుగుతున్న నష్టాలను వివరిస్తూ చిన్నతనం నుండి పుస్తక పఠనం వంటి మంచి అలవాట్లు అలవర్చుకోవాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రిన్సిపల్,ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## కంటి పరీక్ష శిబిరాన్ని నిర్వహించిన రవాణా శాఖ

### - జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి



పెద్దపల్లి,జనవరి 29:(ప్రజాకలం ప్రతినిధి) జిల్లాలోని రవాణా శాఖ కార్యాలయంలో కంటి పరీక్ష వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించడం జరిగిందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి తెలిపారు.బుధవారం జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలలో భాగంగా జిల్లా వైద్యారోగశాఖ అధికారి ఆదేశాల మేరకు వైద్య అధికారులు జిల్లా రవాణా శాఖ అధికారి కార్యాలయంలో కంటి పరీక్ష శిబిరం నిర్వహించారు.రవాణా శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కమిటీ పరీక్ష శిబిరంలో వైద్య సిబ్బంది పాల్గొని వైద్య సేవలు అందించారు.ఈ శిబిరంలో 60 మందికి సాధారణ వైద్య పరీక్షలు,51 మందికి కంటి పరీక్షలు నిర్వహించే 39 మంది దృష్టి దోషాలను గుర్తించి కంటి అద్దాలకు సిఫార్సు చేశారు,టెరిజీయం కు మరో ఇద్దరిని సిఫార్సు చేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ రామకృష్ణ,ఆప్తాల్మిక్ అధికారులు అజయ్ కుమార్,సమ్మయ్య,నర్సింగ్ అధికారి షర్మిల,తదితరులు పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ కు సన్మానం..



మెట్ పల్లి: ప్రతినిధి జనవరి 29 ( ప్రజా కలం) గణతంత్ర దినోత్సవం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం అందజేసే ప్రతిష్టాత్మక ఇండియన్ పోలీస్ మెడల్ కు మెట్‌పల్లి సీఐ నిరంజన్ రెడ్డిని ఎంపిక చేయడంతో బుధవారం మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా (టి యు డబ్ల్యూ జె ఐజేయు) ఆధ్వర్యంలో కార్యవర్గ సభ్యులు సీఐ నిరంజన్ రెడ్డిని పట్టణంలోని సర్కిల్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. జాతీయ స్థాయిలో అందజేసే ప్రతిష్టాత్మక అవార్డు కు మెట్‌పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ హోదాలో నిరంజన్ రెడ్డి ఎంపిక కావడం గర్వంగా ఉందని. అవార్డు ప్రదానోత్సవం లో దేశ రాజధానిలో రాష్ట్రపతి నోట మెట్‌పల్లి పేరు వినబడుతుండడం సంతోషదాయకం అన్నారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా అధ్యక్షుడు ఆగ సురేష్, ప్రధాన కార్యదర్శి భూరం సంజీవ్, ఉపాధ్యక్షుడు మహమ్మద్ అజీమ్, కార్యవర్గ సభ్యులు సాజీత్, అఫ్రోజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చిలకల చిన్నమ్మ జాతర..



మల్లాపూర్ జనవరి 29 ( ప్రజా కలం ప్రతి నిధి) మల్లాపూర్ మండలం సంగెం శ్రీరాంపూర్ గ్రామంలో శ్రీ చిలకల చిన్నమ్మ జాతర గ్రామ పెద్ద మనుషుల ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పవిత్రమైన గోదావరి నది లో భక్తులు స్నానాలు ఆచరించి అమ్మవారీ పట్టు వస్త్రాలతో గోదావరి తీరం నుండి సంగెం గ్రామం నుండి ఊరేగింపుగా బయలుదేరి దేవాలయానికి చేరుకొని భక్తులు మొక్కలు సమర్పించుకున్నారు.దేవాలయ ప్రాంగణం లో భక్తులకు దండలు వేయడం కార్యక్రమం లో చుట్టూ పక్కల గ్రామాల నుంచి వచ్చిన భక్తులు ఆసక్తి గా పాల్గొన్నారు.చిలకల చిన్నమ్మ అమ్మవారు కోరిన కోర్కెలు తీరుస్తుందని భక్తులు విశ్వసిస్తారు. ఈ జాతర మహోత్సవం లో గ్రామ పెద్ద మనుషులు, భక్తులు పాల్గొన్నారు.

# ఏడాది ముందే ముగిసిన చరిత్ర

నక్సల్ ఉద్యమం చివరి దశకు చేరుకుంది. 2026 మార్చి నాటికి వారి కథ ముగించేస్తాం” ఈ మధ్య కాలంలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా చేసిన వ్యాఖ్యలు ఇవి. కానీ జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే అంతకంటే ముందే మావోయిస్టు ఉద్యమాన్ని అణిచేసే పనిలో కేంద్ర బలగాలు ఉన్నట్టు కనిపిస్తోంది. కొత్త ఏడాది వచ్చి 20 రోజులు పూర్తికాకముందే రెండు ఎన్‌కౌంటర్లలో 40 మంది మావోయిస్టులు మృత్యువాత పడ్డారు. తాజాగా జరిగిన ఛత్తీస్‌గఢ్ ఎన్‌కౌంటర్‌లో 16 మంది చనిపోయారు. వారిలో కేంద్ర కమిటీ సభ్యుడు చలపతి, గుడ్డూ లాంటి వాళ్ళు ఉన్నారు. ఇది మావోయిస్టులకు చావు దెబ్బగా చెప్పవచ్చు.కోబ్రా, అఖీఖఈ దళాలతో పాటు లొంగిపోయిన మాజీ నక్సలైట్స్‌కు శిక్షణనిచ్చి మావోయిస్టులపైకి ప్రయోగించడం భద్రతా దళాలకు ప్లస్ అయింది. దండకారణ్యంలోని అణువణువు తెలిసిన ఈ మాజీ నక్సలైట్లను ముందు పెట్టి భద్రత దళాలు వేట కొనసాగిస్తున్నాయి. దాదాపు 1000 మంది సైనికులు పన్నిన పద్మవ్యూహంలో 60 మంది మావోయిస్టులు చిక్కుకుపోయినట్టు సమాచారం. ఎటువైపు తప్పించుకోకుండా వారికున్న అన్ని దారులు మూసేయడంతో నక్సలిజం చిక్కుకుపోతోంది. ఆంధ్రప్రదేశ్‌లో ఒకప్పుడు బలంగా ఉన్న మావోయిస్టులు ఇప్పుడు తుడిచిపెట్టుకుపోయారు. ఇక్కడ వారు చేసిన చివరి అతి పెద్ద ఆపరేషన్ అరకు ఎమ్మెల్యే కిడారు సర్వేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే సివేరి సోమా హత్యలే. ఇది జరిగి 7 ఏళ్లు దాటిపోయింది. ఆ ఘటన తర్వాత ఉత్తరాంధ్రలో పోలీసుల ఎదురుదాడి ఎక్కువ అవ్వడంతో యాఃలో మావోయిస్టులు ఖాళీ అయిపోయారు. ఆ హత్యలకు సూత్రధారి చలపతి అలియాస్ రామచంద్రారెడ్డి తాజాగా జరిగిన ఎన్‌కౌంటర్‌లో చనిపోయారు. ఒకప్పుడు కొన్ని ప్రాంతాల్లో సమాంతర ప్రభుత్వాన్ని నడిపిన మావోయిస్టులు ఇప్పుడు నాయకులు లేక అల్లాడుతున్నారు. ఖీఐ, అజాద్ లాంటి వాళ్లు చనిపోయారు. గణపతి ఏమయ్యాడో తెలియదు. హిడ్మా అజ్ఞాతంలో ఉన్నాడు. మిగిలిన నాయకుల్లో కొందరు వృద్ధాప్యంతోనూ, అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. దీంతో మావోయిస్టులకి దిశానిర్దేశం చేసేవారు కరవయ్యారు. ప్రజల మద్దతు కోల్పోవడం. ఒకప్పుడు మావోయిస్టు ఉద్యమానికి పీడిత గ్రామాల మద్దతు ఉండేది. కాని ఇటీవల కాలంలో ప్రజలకు చట్టాలపై అవగాహన పెరగడం, ఎక్కడ ఏం జరిగినా ప్రభుత్వంలోని పెద్దల వరకు ఆ సమస్యను తీసుకెళ్లే అవకాశం ఉండడంతో అన్నలపై ఆధారపడాల్సిన అవసరం మారుమూల గ్రామాలకు కూడా లేకుండా పోయింది. దిశ లేని ప్రయాణం60 ఏళ్ల మావోయిస్టు ఉద్యమం చెప్పుకోవడానికి ఒకటి రెండు విజయాలు మినహా సాధించిందేమీ లేదనే అభిప్రాయం సామాన్యుల్లోకి వెళ్లిపోయింది. నేపాల్ లాంటి దేశాల్లో సైతం చివరికి తుపాకీ విడిచిపెట్టి ఓటింగ్ ద్వారా అధికారంలోకి రాగలిగారు వామపక్ష అతివాదులు. చాలా దేశాల్లో ఇదే పరిస్థితి ఉంది. మన దేశంలో మాత్రం మావోయిస్టు ఉద్యమానికి ఎండ్ పాయింట్ ఏంటి అన్నది వాళ్ల నాయకులే స్పష్టత ఇవ్వలేని పరిస్థితి ఉంది. పోలీసులు మావోయిస్టుల మధ్య జరుగుతున్న 60 ఏళ్ల రక్తపాతానికి అంతిమ అధ్యాయం ఏంటనేది ఎవరూ చెప్పలేరు. ఆగిపోయిన రిక్రూట్మెంట్లుఒకప్పుడు మావోయిస్టులు ఉన్నత విద్యాసంస్థల్లో చదివి నిరుద్యోగం, ప్రజా సమస్యల పట్ల ఆవేశం ఉన్న వారిని గుర్తించి తమ ఉద్యమంలోకి ఆహ్వానం పలికేవారు. కానీ ఇప్పుడు గ్లోబలైజేషన్ పుణ్యమా అంటూ ఉద్యోగ అవకాశాలు పెరిగాయి. ప్రభుత్వ ఉద్యోగం కోసం ఎదురు చూడకుండా ఏదో ఒక రంగంలో ఉపాధి పొందే ఛాన్సెస్ ఎక్కువగానే ఉన్నాయి. దానికి తోడు సంప్రదాయ కోర్సుల స్థానంలో ఇంటర్మీడియట్ నుంచే ఎంసెట్ అని ఐఐటీ అని స్టూడెంట్స్‌కి చదువు తప్ప మరో అంశం మీద దృష్టి పెట్టేంత టైం దొరకడం లేదు. పోటీ ప్రపంచంలో పరిగెట్టడం మినహా అతివాద ఉద్యమంలోకి అడుగుపెట్టే అంత టైం లేదు. దానితో బాగా చదువుకున్న విద్యావంతులు మావోయిస్టుల్లోకి రిక్రూట్ కావడం లేదు వేటాడేస్తున్న భద్రతా దళాలుఒకప్పుడు ఏదైనా ఎన్కౌంటర్ జరిగితే దాని మీద వంద ఎంక్వయిరీలు, ప్రజాసంఘాల పోరాటాలను పోలీసులు ఎదుర్కోవాల్సి వచ్చేది. అది ఎదురు కాలుల్లో భాగంగా జరిగిందని వారి నుంచి వివరణ వచ్చేది. రాజకీయ పార్టీలు కూడా వాటిపై స్పందించడానికి పెద్దగా ఇష్టపడేవి కావు. కానీ ప్రస్తుతం మావోయిస్టులపై జీరో టోలరెన్స్‌తో ఉన్నామని లొంగిపోవడం లేదాచచ్చిపోవడం తప్ప మరొక ఆప్షన్ లేదని కేంద్ర హోంమంత్రి స్థాయిలో డైరెక్ట్‌గా చెప్పేస్తున్నారు. అందుకే భద్రతా దళాలు మరింత వేగంగా చొచ్చుకుపోతున్నాయి. పెరిగిన సాంకేతిక సహాయంపోలీసులు, భద్రతా దళాలకు గతంలో ఎన్నడూ లేనంత సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చింది. ఇన్‌ఫ్రారెడ్, నైట్ విజన్ కెమెరాలు, డ్రోన్ల వినియోగం కేంద్ర బలగాలకు బాగా ఉపయోగపడుతున్నాయి. ముఖ్యంగా డ్రోన్ల సహాయంతో దట్టమైన అడవుల్లోనూ మావోయిస్టుల కోసం జల్లెడ పట్టేస్తున్నారు. మావోయిస్టులు మాత్రం ఇంకా చాలావరకు సంప్రదాయ ఆయుధాలతో పోరాడుతున్నారు. దీంతో భద్రతా దళాలదేపై చేయి అవుతోంది. అర్బన్ ఏరియా నుంచి కరువైన మద్దతు ఒకప్పుడు మావోయిస్టులకు అర్బన్ ఏరియాల్లో సైతం షెల్టర్స్ ఉండేవి. అలాంటి వాటిని ఉపయోగించుకునే గతంలో ఐపీఎస్ వ్యాస్, ఉమేష్ చంద్ర లాంటి ఆఫీసర్లను హత్య చేశారు నక్సలైట్లు. కానీ రాను రాను అర్బన్ ఏరియాల్లో మావోయిస్టులకు మద్దతు కరవైంది. షెల్టర్స్ మొత్తం పోలీస్ నిఘాలోకి వచ్చేశాయి. దానితో ఉన్న కొద్దిమంది నక్సలైట్లు రిమోట్ ఏరియాలకే పరిమితం అయిపోయారు. అలాంటివారిని వివిధ శాఖల భద్రత దళాలు సంయుక్తంగా వేటాడుతున్నాయి. ఇవన్నీ చూస్తుంటే అమిత్ షా చెప్పినట్టు మావోయిస్టు సాయుధ ఉద్యమం క్లైమాక్స్కు చేరినట్టే కనిపిస్తోంది.

## నితిన్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా కుట్టు మిషన్ అందజేత



ఇబ్రహీంపట్నం జనవరి 29 ( ప్రజా కలం ప్రతినిధి ) మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాలలో నితిన్ చారిటబుల్ ట్రస్ట్ సహకారం తో బుధవారం విద్యార్థి సౌకర్యం కుట్టుమిషన్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నితిన్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు డాక్టర్ ఆనంద్ బాబు, మాజీ లైన్స్ క్లబ్ అధ్యక్షులు నేమురి సత్యనారాయణ ,పాఠశాల సిబ్బంది,విధ్యర్దులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా

# ప్రతి కార్యకర్త పనిచేయాలి

### - బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్



పెద్దపల్లి,జనవరి 29:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని భారతీయ జనత పార్టీ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ పిలుపునిచ్చారు.జిల్లా కేంద్రంలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో ఆదిలాబాద్,నిజామాబాద్,కరీంనగర్,మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలపై బుధవారం పెద్దపల్లి అసెంబ్లీ నియోజకవర్గ సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి దుగ్యాల ప్రదీప్ కుమార్ హాజరై మాట్లాడుతూ మోసపూరిత హామిలిచ్చి ఆరు గ్యారెంటీలు అమలు చేయడం చేతకాక కాంగ్రెస్ ప్రభుత్వం చేతులెత్తేసిందని విమర్శించారు.అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ వాగ్దానాలకు ప్రజలు మోసపోయి ఆ పార్టీ అభ్యర్థులను గెలిపించారని,ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ కు తగిన గుణపాఠం చెప్పాలంటే త్వరలో జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ బలపరుస్తున్న టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా మల్కా కొమురయ్య, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా చిన్నమైల్ అంజిరెడ్డి లకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు.గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డి గెలుపు పట్టభద్రుల పక్షాన ప్రభుత్వాన్ని ప్రశ్నించే గొంతుకగా వుంటుందని అన్నారు. నిరుద్యోగుల సమస్యలను శాసన మండలిలో వినిపించి నిరుద్యోగులకు న్యాయం చేసే విధంగా పోరాటం చేస్తారని అన్నారు.టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా మల్కా కొమురయ్య ఉపాధ్యాయులకు పెండింగ్‌లో ఉన్న సమస్యలన్నింటినీ పరిష్కారినికి కృషి చేస్తారని అన్నారు.వారి గెలుపు కోసం నియోజకవర్గంలోని ప్రతీ బీజేపీ కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో శిలారపు పర్వతాలు,తంగెడ రాజేశ్వరరావు,మండల అధ్యక్షులు పింజర్ల రాకేష్,వేల్పుల రమేష్,కూకట్ల నాగరాజ్,కారంగుల శ్రీనివాస్,సిరివెరి సంపత్, కొప్పుల మహేష్,కందుల శ్రీనివాస్,ఈర్ల శంకర్,కావేటి రాజగోపాల్,పోల్సాని సంపత్ రావు,మేకల శ్రీనివాస్,రాజన్న పటేల్,వొల్లె తిరుపతి,ఉప్పు కిరణ్,ముంజ రాజేంద్రప్రసాద్,గుడ్ల సతీష్,మాటూరి లత,ఉమేష్,వేణు,కలువల శ్రీనివాస్ రెడ్డి,రాజ గౌడు,చిలుక తిరుపతి,అనిల్ రావు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై ఆటో డ్రైవర్లకు అవగాహన

### - రోడ్ సేఫ్టీ,ట్రాఫిక్ నిబంధనల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

### - ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్



పెద్దపల్లి,జనవరి28:(ప్రజాకలం ప్రతినిధి)రోడ్ భద్రత మాషోత్సవాల సందర్భంగా పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో పెద్దపల్లి పట్టణ కేంద్రం లోని ఐటిఐ కళాశాల ఆవరణలో ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.అనంతరం ఐటిఐ కళాశాల,బస్ స్టాండ్,కమాన్ చౌరస్తా నుండి,కలెక్టరేట్ అక్కడ నుండి ఆర్టిఓ,కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించరు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.ఆటో డ్రైవర్లు బాధ్యతాయుతంగా వాహనాలు నడుపుతూ ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాలని సూచించారు.ఖాకీ చొక్కా విధిగా ధరించడంతో పాటు లైసెన్స్ కలిగి ఉండాలని,వాహనానికి ఇన్సూరెన్స్ చేయించుకోవాలని సూచించారు.ట్రాఫిక్ నిబంధనల పట్ల,సైనేజ్ ల పట్ల అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు.ముఖ్యంగా పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకొని ప్రమాదాలకు కారణం కావద్దని డ్రైవర్లకు సూచించారు.ఆటో డ్రైవర్లు ప్రయాణికులతో సత్ప్రవర్తనతో మెలుగాలని,ప్రమాదాల నివారణకు సహకరిస్తూ ప్రమాదరహిత ప్రాంతంగా తీర్చిదిద్దాలని సీఐ కోరారు.ట్రాఫిక్ నిబంధనల పట్ల అవగాహన కలిగి ఉండాలని,రోడ్ల మీద ఎక్కడ పడితే అక్కడ వాహనాలు నిలపవద్దని సూచించారు.ప్రయాణికులను ఆటోలో ఎక్కించుకునే సమయంలో,దింపే సమయంలో రోడ్డు పక్కన ఆపాలని,తద్వారా ప్రయాణికుల భద్రత లక్ష్యంగా మన్ననలు పొందాలని సూచించారు.ఎక్కడ పడితే అక్కడ ఆటోలు నిలపకుండా ఆటో స్టాండ్ లలో మాత్రమే నిలపాలని కోరారు.వాహనం నడిపే సమయంలో డ్రైవింగ్ పై శ్రద్ధ వహించాలని,అలా కాకుండా భారీ శబ్దాలతో కూడిన మైక్ సెట్లను అమర్చి ప్రయాణికులకు అసౌకర్యం కల్పించవద్దని కోరారు.రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు సామజిక బాధ్యతగా క్షతగాత్రులను దగ్గర లో ఉన్న ఆస్పత్రికి తరలిస్తే వారిని బతికించుకోవచ్చు అన్నారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి సీఐ ప్రవీణ్ కుమార్,ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్,జిల్లా రవాణా అధికారి రంగా రావు,ఎ ఎం వి ఐ మధు,సిబ్బంది,ఆటో డ్రైవర్స్ యూనియన్ నాయకులు బొంకూరి నర్సయ్య,తహేర్,అజ్గర్,రెడ్డి,డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.



# డ్రాపవుట్ పిల్లాడిని ఓపెన్ స్కూల్లో జాయిన్ చేసిన సిఆర్పి

కాల్వశ్రీరాంపూర్,జనవరి 29:(ప్రజాకలం ప్రతినిధి)బడి బయట పిల్లల సర్వేలో తారుపల్లికి చెందిన సూరం శాంత రాజు ఎనిమిదవ తరగతి చదివి,బడి మానేశాడు.ప్రస్తుతం గొర్ల కాపరిగా పని చేస్తున్నాడు.బడిబయటి పిల్లల గుర్తింపు సర్వేలో భాగంగా సిఆర్పి ఉయ్యాల వీరయ్య గౌడ్ డ్రాపవుట్ అబ్బాయిని గుర్తించారు.అతనికి ముత్తారం మండలం అడవిశ్రీరాంపూర్ హైస్కూల్ అనుబంధంగా ఉన్న ఓపెన్ స్కూల్లో ప్రవేశం కల్పించారు.శాంత రాజుకు చదువు ఆవశ్యకత పై అవగాహన కల్పించి,ఓపెన్ స్కూల్లో చేర్పించినట్లు సిఆర్పి తెలిపారు.ఈ సందర్భంగా వీరయ్య మాట్లాడుతూ రెగ్యులర్ గా చదవడానికి వీలు కానీ పరిస్థితుల్లో ఓపెన్ స్కూల్ వ్యవస్థ అనేది చాలా ఉపయోగకరంగా ఉంటుందని,మధ్యలో బడిమానువేసిన వారు ఓపెన్ స్కూల్లో జాయిన్ కావాలని ఆయన కోరారు.

## విద్యార్థినిలను సన్మానించిన

# న్యాయ సేవా అధికార సంస్థ




గొల్లపెల్లి జనవరి 29 ప్రజాకలం ప్రతినిధి భేటీ బచావో, బేటి పడావో దశాబ్ది ఉత్సవాలు జాతీయ బాలికల దినోత్సవం కార్యక్రమంలో మండలం లోని మల్లన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న జాహ్నవి ,భవ్యశ్రీ విద్యార్థినిలను జిల్లా కేంద్రంలోని వివేకానంద మిని స్టేడియంలో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి (డి ఎల్ ఎస్ ఎ) ప్రసాద్ జ్ఞాపిక ,శాలువాతో విద్యార్థినిలను సత్కరించారు. గత నెలలో నిర్వహించిన నెట్ బాల్ పోటీల్లో రాష్ట్ర స్థాయి కి ఎంపికైనందున వారిని బుధవారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రాము, సెక్టోరల్ అధికారి అనుపమ, ఫిజికల్ డైరెక్టర్ విజయ పాల్గొన్నారు.విద్యార్థినీలను జిల్లా స్థాయిలో సత్కరించడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి జమున, ఉపాధ్యాయులు అమర్నాథ్ రెడ్డి, కర్ణాకర్, సుధాకర్, రాజేశం, హరికృష్ణ, సత్య, రవీందర్, బాలచంద్రుడు, కుమారస్వామి, చంద్రశేఖర్, శరత్ చందర్, విజయ, స్రవంతి,నందయ్య, రాజనర్సయ్య లు విద్యార్థినులకు శుభాకాంక్షలు తెలిపారు ఆనందం వ్యక్తం చేశారు

# డ్రాప్ అవుట్ స్టూడెంట్ ను గుర్తించి తిరిగి పాఠశాలలో చేర్పించిన సిఆర్పి



కాల్వశ్రీరాంపూర్,జనవరి28:(ప్రజా కలం ప్రతినిధి)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బడి బయట పిల్లల సర్వేలో భాగంగా సిఆర్పి కుర్మశెట్టి చందర్ వెన్నంపల్లి గ్రామంలో బడి బయట పిల్లల సర్వే చేయగా డ్రాప్ అవుట్ స్టూడెంట్ అయినా కోట సన్నీ ని గుర్తించరు.స్థానిక జెడ్ పి హెచ్ ఎస్,వెన్నంపల్లి పాఠశాలలో 9వ తరగతికి చదివి ఈ విద్యా సంవత్సరం జూన్ నెలలో బడి కి వెళ్లకుండా ఇంటి వద్దనే ఉంటున్నాడు.అట్టి విద్యార్థికి సిఆర్పి కౌన్సిలింగ్ చేసి చదువు యొక్క ఆవశ్యకత సమగ్ర శిక్ష అభియాన్ యొక్క నినాదమైన అందరూ చదవాలి అందరూ ఎదగాలి అనే దానిని స్ఫూర్తిగా తీసుకొని చదువు మనిషిలో ఆలోచన శక్తిని విచక్షణ జ్ఞానాన్ని అభివృద్ధి పెంపొందిస్తుందని కోట సన్నీకి కౌన్సిలింగ్ చేసి ఎంఈఓ ఆధ్వర్యంలో వెన్నంపల్లి ఉన్నత పాఠశాల లో 9వ తరగతిలో జాయిన్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు తమ కుమారుడైన కోట సన్నీ తిరిగి చదువుకోవడానికి కౌన్సిలింగ్ చేసిన సి ఆర్ పి ని విద్యార్థి యొక్క తల్లిదండ్రులు అభినందించారు.

# పశువులకు ఉచితంగా గర్భకోశ చూడి పరీక్షలు



ఎండపల్లి, జనవరి 29 : ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలం కొత్తపేట గ్రామం లో ఎండపల్లి మండలం నందు మండల పశు వైద్యాధికారి డాక్టర్ మనోజ్ ఉచితంగా పశువులకు గర్భకోశ వ్యాధి నివారణ శిబిరమును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి డాక్టర్ మనోజ్ మరియు డాక్టర్ తిరుపతి డాక్టర్ శ్రీ ప్రియ గార్ల పర్యవేక్షణలో 32 గేదెలకు గర్భకోశ పరీక్షలు, 20 చూడి పరీక్షలు, 60 సాధారణ చికిత్సలు మొత్తంగా 112 పశువులకు ఉచితంగా చికిత్సలు అందించినట్లు డాక్టర్ బుర్ర మనోజ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది రాజేందర్ నాగరాజు కే కుమార్ లక్ష్మి రాము తిరుపతి రమణ ఎల్లయ్య మాజీ సర్పంచ్ కొమ్ము రాంబాబు ఏఎంసి డైరెక్టర్ శ్రీనివాస్ డైరీ చైర్మన్ కిషన్ రావు జీ రెడ్డి మహేందర్ రెడ్డి గ్రామ పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికైన చెగ్యాం విద్యార్థులు




ఎండపల్లి, జనవరి 29 : ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం చెగ్యాం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మండల విద్యాధికారి బోనగిరి ప్రభాకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.నవంబర్ 18న పెద్దపల్లి జోనల్ లెవెల్ 14 సంవత్సరాల బాలబాలికల పోటీల్లో అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈనెల 29 నుంచి 31 వరకు మెదక్ జిల్లాలో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీల్లో తమ పాఠశాల విద్యార్థులు పాల్గొంటున్నట్లు వివరించారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల క్రీడా ఉపాధ్యాయుడు మహేష్ ఉపా ధ్యాయబృందం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సామల కవిత గ్రామస్తులు అభినందించారు.

# ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి ని రెండు లక్షల మెజారిటీతో గెలిపించాలి.. కనకం వంశీ

మెట్ పల్లి: ప్రతినిధి జనవరి 29 (ప్రజా కలం)పట్టపద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ వి నరేందర్ రెడ్డిని రెండు లక్షల మెజారిటీతో గెలిపించాలని కనకం వంశీ,దళిత సంక్షేమ సంఘం దళిత విద్యార్థి సంఘం నాయకులు కోరారు. మెట్‌పల్లి పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణలో విద్యా వ్యవస్థను మెరుగుపరిచి ఆంధ్ర కార్పొరేట్ విద్యాసంస్థలను తలదన్నే విధంగా తెలంగాణ విద్యార్థులను తీర్చిదిద్దిన ఘనత నరేందర్ రెడ్డి కి ఉన్నదని భవిష్యత్తులో నరేందర్ రెడ్డి ప్రభుత్వ విద్యాసంస్థలు కళాశాలలు విశ్వవిద్యాలయంలో విద్యావ్యవస్థ మెరుగుపరచడానికి కృషి చేస్తాడని తెలిపారు.తనకు ఎలాంటి వ్యాపారాలు లేవని పేద విద్యార్థులకు మధ్యతరగతి విద్యార్థుల కు అన్ని వర్గాల ప్రజల శ్రేయస్కారానికి విద్యను అందించడమే తన మొదటి ప్రాధాన్యమని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు లభించాలంటే రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో 2 లక్షల మెజార్టీతో గెలిపించాలని కనకం వంశీ తెలిపారు ఇట్టి సమావేశంలో డిఎస్ఎస్ రాష్ట్ర నాయకులు శ్రావణ్ కుమార్, సీనియర్ నాయకులు మీసాలు, అంజయ్య, విద్యార్థి నాయకులు మగ్గిడి సురేష్, మగ్గిడి శ్రీహర్ష పాల్గొన్నారు.



## జర్నలిస్ట్ రాజశేఖర్ ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



కాల్వశ్రీరాంపూర్,జనవరి28:(ప్రజా కలం ప్రతినిధి) మండలంలోని చిన్నరాత్ పల్లికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ బందెల రాజశేఖర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. ఈ ప్రమాదంలో రాజశేఖర్ తన కాలును కోల్పోగా,ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. బుధవారం బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు,రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పరామర్శించారు. ఈ సందర్భంగా రూ. 5 వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. పార్టీ తరపున జర్నలిస్టు బందెల రాజశేఖర్ కుటుంబాన్ని ఆదుకుంటామని తెలిపారు. వీరి వెంట బీఆర్ఎస్ నాయకులు నారాయణదాసు, మారుతి,నూతి తిరుపతి,ఇరుగురాళ్ల శ్రావణ్,వడ్లకొండ మహేందర్, టీయుడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు బుర్ర సంపత్ కుమార్,ఐజేయూ జాతీయ కార్యవర్గ సభ్యులు అంకరి ప్రకాష్,ప్రధాన న్యూస్ ఛానల్ జిల్లా ప్రతినిధి కాల్వ రమేష్ లు ఉన్నారు.

## డ్రోన్ సర్వేను ప్రారంభించిన అదనపు కలెక్టర్



మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి జనవరి 29 (ప్రజా కలం)కోరుట్ల పట్టణ పరిధిలోని అమృత్ 2.0 పథకంలో భాగంగా నూతన మాస్టర్ ప్లాన్ అమలు కోసం ప్రభుత్వ అదేశాల మేరకు బుధవారం నాడు కోరుట్ల పట్టణంలో డ్రోన్ ద్వారా సర్వే ను అదనపు కలెక్టర్ మున్సిపల్ ప్రత్యేక అధికారి గౌతమ్ రెడ్డి డ్రోన్ ద్వారా సర్వే ను ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పట్టణ అభివృద్ధికి చేపడుతున్న సర్వేకు ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన కోరారు

## వేల గొంతులు.. లక్ష డప్పుల సభకు నారపోగు వెంకట్ సహకారం

**- తల్లాడ మండలానికి 1,80 లక్షలు అందజేత**

**- సన్మానం చేసిన ఎమ్మార్పీఎస్ శ్రేణులు**



తల్లాడ, జనవరి 29 (ప్రజా కలం న్యూస్): ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ ఫిబ్రవరి 7న హైదరాబాదులో తలపెట్టిన వేల గొంతులు, లక్ష డప్పుల బహిరంగ సభకు సర్పంచుల పోరం సంఘం మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు నారపోగు వెంకట్ తన సహకారాలను అందించారు. బుధవారం తల్లాడ మండలంలో ఉన్న అన్ని గ్రామాలకు 5వేలు చొప్పున పంపిణీ చేశారు. ఎమ్మార్పీఎస్ జాతీయ కోర్ కమిటీ సభ్యులు ఏపూరి వెంకటేశ్వరరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఇస్నేపల్లి అశోక్, జిల్లా నాయకులు దారెల్లి వెంకటేశ్వరరావు సమక్షంలో ఆ గ్రామాల బాధ్యులకు అందించారు. ఈ సందర్భంగా వెంకట్ ను ఎమ్మార్పీఎస్ నాయకులు శాలువాలతో సన్మానించి సత్కరించారు. ప్రతి గ్రామం నుండి ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి హైదరాబాదు దద్దరిల్లేలా సభ గిన్నిస్ రికార్డుల్లో నమోదు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల ఎమ్మార్పీఎస్ నాయకులు, దళిత సంఘాల ప్రతినిధులు ఉన్నారు.

## ఎస్సీ వర్గీకరణకు కాంగ్రెస్ ప్రభుత్వం అనుకూలం

**- తల్లాడలో కాంగ్రెస్ నేత నారపోగు వెంకట్**

తల్లాడ, జనవరి 29 (ప్రజా కలం న్యూస్):

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ అవార్డు గ్రహీత , ఆరోగ్యశ్రీ రూపకర్త మందాకృష్ణ మాదిగ పిలుపునిచ్చిన లక్ష డప్పులు.. వేల గొంతులు బహిరంగ సభకు నా పూర్తి సహకారం ఉంటుందని కాంగ్రెస్ పార్టీ నేత, సర్పంచుల సంఘం రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు నారపోగు వెంకట్ అన్నారు. బుధవారం ఖమ్మంజిల్లా తల్లాడలో ఎమ్మార్పీఎస్ జాతీయ కోర్ కమిటీ సభ్యులు ఏపూరి



వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన లక్ష డప్పులు.. వేల గొంతుల ర్యాలీకి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. సుప్రీంకోర్ట్ తీర్పు ఇచ్చిన వెంటనే దేశంలోనే అన్ని రాష్ట్రాల కంటే ముందుగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణకు అనుకూలంగా మాట్లాడారని గుర్తు చేశారు. కొన్ని శక్తులు అడ్డుపడుతున్నప్పటికీ వర్గీకరణ జరిగి తీరుతుందని స్పష్టం చేశారు. ఎస్సీ వర్గీకరణకు అన్ని వర్గాల ప్రజలు, మేధావులు అనుకూలంగా ఉన్నారన్నారు. సత్తుపల్లి నియోజకవర్గంలో ఈ బహిరంగ సభకు వెళ్లేందుకు తన సహాయ సహకారాలు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఇస్నేపల్లి అశోక్ మాదిగ, ఖమ్మం జిల్లా నాయకులు దారెల్లి వెంకటేశ్వరరావు మాదిగ, మాగంటి శ్రీనివాసరావు మాదిగ, ఎక్కిరాల నాగేశ్వరరావు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత నియమాలు,నిబంధనలు పాటించాలి

**- నవాబుపేట్ ఎస్సై కే అరుణ్ కుమార్**

వికారాబాద్ జనవరి 29(ప్రజాకలం ప్రతినిధి ):

రోడ్డు భద్రత నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని నవాబుపేట్ ఎస్సై కే. అరుణ్ కుమార్ అన్నారు. బుధవారం నవాబుపేట మండల కేంద్రంలో రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా.. ప్రయాణికులకు, విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వాహనదారులు బయటికి వెళ్లేటప్పుడు కుటుంబ సభ్యులు తమకోసం వేయికళ్లతో ఇంటి దగ్గర ఎదురు చూస్తున్నారన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. అధిక వేగంతోనే ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగి, ప్రాణ నష్టం జరుగుతుందని పేర్కొన్నారు. వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలన్నారు. కారు నడిపేటప్పుడు సీట్ బెల్ట్ ను తప్పనిసరిగా ధరించాలని సూచించారు. యూటర్న్ చేస్తున్నప్పుడు వెనక నుండి వస్తున్న వాహనాలను వారి ఉద్దేశాన్ని తెలియజేస్తూ ఇండికేటర్స్ వేయాలని సూచించారు. మార్నింగ్ వాకింగ్ చేసే వాళ్లు జాతీయ రహదారులు ఉపయోగించరాదని, వాకింగ్ కు ఇతర మార్గాలను ఎంచుకోవాలన్నారు. వానాలను ఎట్టి పరిస్థితుల్లోనూ రోడ్డుపై పార్కు చేయరాదని, ఒకవేళ తమ వాహనం బ్రేక్ డౌన్ అయినట్లయితే వెనకవైపు ఉన్న రెఫ్లెక్టివ్ ట్రయాంగిల్ ఉంచాలన్నారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారిని రక్షిస్తే,



రక్షించిన వారిని విచారణ పేరుతో పోలీస్ స్టేషన్ల చుట్టూ, కోర్టుల చుట్టూ తింపుతారనే ఆపోహాలు చాలామందికి ఉంటాయి, కానీ మోటార్ వెహికల్స్ యాక్ట్ 1988 సెక్షన్ 134 ఏ ప్రకారం రోడ్డు ప్రమాదాల బారిన పడిన బాధితులను రక్షించినందుకు చట్టపరంగా నగదు, ప్రశంసలుంటాయని తెలిపారు. ఇలాంటి వారికి గుర్తింపునిచ్చేందుకు రోడ్డు రవాణా మరియు రవాణా మంత్రిత్వ శాఖ వారు 'స్కీమ్ ఫర్ గుడ్ సమారిటన్' అనే కొత్త పథకాన్ని ప్రవేశపెట్టారని అన్నారు. ఈ పథకం అక్టోబర్ 15 2021 నుండి మార్చి 31 2026 వరకు అమలులో ఉంటుందన్నారు. ఈ పథకం ప్రకారం రోడ్డు ప్రమాదా బాధితులని త్వరగా గోల్డెన్ అవర్‌లోపు హాస్పిటల్లలో చేర్చినట్లయితే వారికి 25000 రూపాయల నగదు మరియు ప్రశంస పత్రం అందించబడుతుందని తెలిపారు. తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలను ఇవ్వద్దని, లైసెన్సులు లేకుండా వాహనాలను నడిపితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు . ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పులిగుండల ప్రాజెక్టు కు సందర్శకులు పెంచేలా చర్యలు

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**- ప్రకృతి సోయగంతో కనువిందు చేస్తున్న పులిగుండల ప్రాజెక్టు ఎకో టూరిజంను ఫిబ్రవరి నుండి ప్రారంభానికి సన్నాహాలు**

**- అడవులను, ప్రాణవాయివు ఇచ్చే ప్రకతిని మనం కాపాడుకోవాలి**



ఖమ్మం జనవరి 29( ప్రజా కలం న్యూస్)

పచ్చని అడవి, ఆహ్లాదకరమైన వాతావరణంలో కనువిందు చేస్తున్న పులిగుండాల ప్రాజెక్టు ను ఎకో టూరిజం ప్రాంతంగా ఫిబ్రవరి నుండి ప్రారంభించేందుకు చర్యలు చేపట్టుతున్నట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్, సత్తుపల్లి డివిజన్ తల్లాడ పరిధిలోని కనకగిరి రిజర్వ్ ఫారెస్ట్ పులిగుండల ప్రాజెక్ట్ ను ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్ లతో కలిసి పరిశీలించారు. సుమారు 5 కిలోమీటర్లు అడవిమార్గం గుండా కాలినడకన గుట్ట పైకి ఎక్కి పులిగుండాలను కలెక్టర్ సందర్శించారు. ఎకో టూరిజం ప్రణాళికలో భాగంగా కలెక్టర్ కమాండర్ జీపులో ప్రయాణించి పచ్చని సోయగంతో ఉన్న అటవీని సంరక్షిస్తూ ఇక్కడ ఆహ్లాదకరమైన పరిస్థితులు ఏర్పాటు చేసేందుకు కార్యాచరణ కోసం మొత్తం ఏరియాని పరిశీలించారు. పాలపిట్ట ఓరియల్ టవర్ ఎక్కి బైనాక్యులర్ ద్వారా చుట్టుపక్కల ఏరియల్ వ్యూ కలెక్టర్ చూశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎక్కువగా మనకు ప్రకృతి పరంగా అందమైన గుట్టలు, చెరువు, గుట్టల నుండి జాలువారే నీళ్ల తో అడవిని పర్యాటక రంగంగా అభివృద్ధి చేసుకోవాలని, దీనివల్ల ఆర్యోగమనే సంపద వస్తుందని అన్నారు. రానున్న తరాలకు పర్యాటక ప్రాంతంగా తీసుకొని వచ్చి ప్రకృతిని కాపాడుతూ, అభివృద్ధి చేస్తామని తెలిపారు. ప్రకృతిని కాపాడుకోలేక మనకు అనేక ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని, దానిని నివారించేందుకు అభివృద్ధి చేపట్టామన్నారు. పులిగుండల ప్రాజెక్టు లో ఆహ్లాదం పంచే విధంగా సౌకర్యాలు ఏర్పాటు చేసి సందర్శకులను ఆకర్షించేలా చర్యలు చేపట్టామని కలెక్టర్ తెలిపారు. పర్యాటకుల కోసం చెరువులో బోటింగ్, వసతి కాటెజ్ లు, భోజనం, త్రాగునీరు వసతులను కల్పిస్తున్నామని అన్నారు. ప్రతి ఒక్కరూ కుటుంబం, పిల్లలతో సందర్శించి ఆనందంగా గడిపేలా కార్యక్రమం తయారు చేస్తామని అన్నారు. చెరువులో సంచరించే పక్షులు, పులిగుండల చరిత్ర చెప్పే విధంగా వినూత్న కార్యక్రమాల నిర్వహణకు గైడ్ లు కూడా అందుబాటులో ఉంటారని అన్నారు. పిల్లలకు సైక్లింగ్, ఓపెన్ జిమ్, అడ్వెంచర్ యాక్టివిటీస్ వంటివి అభివృద్ధి చేస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సిఇఓ దీక్షా రైనా, అటవీ అభివృద్ధి అధికారిణి మంజుల, అటవీ రేంజ్ అధికారి జి. నాగేశ్వరరావు, అటవీశాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సీడీసీ చైర్మన్ గా సూర్యనారాయణ రెడ్డి

**- ఉత్తర్వులు జారీ చేసిన కేన్ కమిషనర్ జి. మల్సూర్**

**- మంత్రి పొంగులేటి సూచనల మేరకు నూతన కౌన్సిల్ ఏర్పాటు చేసినట్లు జీవోలో వెల్లడి**

ఖమ్మం జనవరి 29(ప్రజా కలం న్యూస్)

ఖమ్మం నగరంలోని బుధవారం కేన్ డెవలప్మెంట్ కౌన్సిల్ చైర్మన్ గా కూసుమంచి మండలం ఈశ్వరమాదారం గ్రామానికి చెందిన యరబోలు సూర్యనారాయణ రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు డైరెక్టర్ ఆఫ్ షుగర్ అండ్ కేన్ కమిషనర్ డాక్టర్ జి. మల్సూర్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచనల మేరకు నేలకొండపల్లి మండలం రాజేశ్వరపురంలోని మధుకాన్ షుగర్ అండ్ పవర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ కి నూతన కౌన్సిల్ ఏర్పాటు చేసినట్లు ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. నేలకొండపల్లి మండలం మోటాపురం గ్రామానికి చెందిన గుదిమళ్ల మధు, చెన్నారం గ్రామానికి చెందిన జోగుపర్తి కృష్ణారావులతో పాటు షుగర్ ఫ్యాక్టరీ అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ వై. కోటయ్యను, డిప్యూటీ జనరల్ మేనేజర్ కె. అప్పారావులను సభ్యులుగా నియమించారు. ఈ కౌన్సిల్ రాబోవు మూడేళ్ల కాలం లేదా తదుపరి ఉత్వర్వులు వచ్చేంత వరకు కొనసాగుతుందని



తెలిపారు. మంత్రి పొంగులేటి ఆశీస్సులతోనే తమకు ఈ పదవులు దక్కినట్లు యరబోలు సూర్యనారాయణ రెడ్డి తెలిపారు. చక్కెర కార్మాగారం అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని పేర్కొన్నారు.

## ఖబర్దార్ బండి సంజయ్..నోరు అదుపులో పెట్టుకో..

**ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్**

పాలేరు జనర 29(ప్రజా కలం న్యూస్)ఎదులాపురం బుధవారం మున్సిపాలిటీ ,వరంగల్ క్రాస్ రోడ్ ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రూపాయిస్తే, ముక్కుకుంటూ,మూలుగుకుంటూ కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు ఇచ్చేది 0.43 పైసలు. తెలంగాణ కేంద్రానికి ఇచ్చింది ఎంత?మీరు తెలంగాణ కు ఇచ్చిందెంత?తెలంగాణ ఇచ్చేది మొత్తం అప్పజెప్పి ఆపైన మీరు ఏదైనా ఇస్తే చెప్పండి.



అప్పుడు ఆలోచిస్తాం పథకాలకు మీ పేరు పెట్టాలా లేదా అని. తెలంగాణ గడ్డ మీద పుట్టి,నీ బి జె పి పార్టీ ఇప్పటిదాక విభజన చట్టం లోని ఒక్క హామీ అయిన నెరవేర్చకపోయిన నోరు మెదపని నువ్వు,ఇప్పుడు పేదలకు లబ్ధి చేసి పథకాలకు మోకాలడ్డుతున్నవా?ఖబర్ధార్ బండి సంజయ్ నోరు అదుపులో పెట్టుకో అని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తిన సురేష్ నాయక్.

## కొడుకు కు ప్రభుత్వ ఉద్యోగం రాలేదని తండ్రి ఆత్మహత్య

కాల్వశ్రీరాంపూర్,జనవరి28:(ప్రజాకలం ప్రతినిధి) కొడుకుకు ఉద్యోగం రాలేదని తండ్రి ఆత్మహత్య చేసుకున్న ఘటన పెగడపల్లి గ్రామంలో బుదవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని పెగడపల్లి గ్రామానికి చెందిన అడ్డగుంట సారంగం (55) వ్యవసాయం చేసుకుంటూ జీవనం కోనసాగిస్తూన్నాడు. కొడుకును ప్రభుత్వ ఉద్యోగం సాధించాలని ఉన్నత చదువులు చదివించగా,గత కొన్ని సంవత్సరాల నుండి ఉద్యోగం ప్రయత్నించగా,ఎన్ని ప్రయత్నాలు చేసిన ఉద్యోగం రాకపోవడంతో కొడుకు భవిష్యత్తుపై,తండ్రి సారంగం



మానసిక క్షోబానికి గురై,ఇంట్లో ఎవరూ లేని సమయంలో మంగళవారం సాయంత్రం పురుగుల మందు సేవించాడు. అధి గమించిన కుటుంబసభ్యులు హుటాహుటిన సుల్తానాబాద్ ప్రభుత్వ తరలించారు, పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు కొడుకు శ్రీధర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకటేష్ పేర్కొన్నారు.

## కిష్టాపురం గురుకుల పాఠశాలలో ఆత్మహత్య చేసుకున్న విద్యార్థి కుటుంబానికి చెక్కు అందజేసిన ఆర్డీవో

**- సహాయం హామీని నెరవేర్చిన డిప్యూటీ సీఎం**



మధిర జనవరి 29( ప్రజా కలం న్యూస్)

మధిర మండల పరిధిలోని కృష్ణాపురం గ్రామంలో ఉన్న ముదిగొండ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ కళాశాలలో చదువుతూ ఆత్మహత్య చేసుకున్న విద్యార్థి కుటుంబానికి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఐదు లక్షల రూపాయల చెక్కును బుధవారం ఖమ్మం ఆర్టీవో నరసింహారావు విద్యార్థి తల్లిదండ్రులకు అందజేశారు. ముదిగొండ తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ సునీత ఎలిజబెత్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు బుల్లెట్ బాబు,బుల్లెట్ బాబు ఆర్డీవో ఎమ్మార్వో ముదిగొండ సునీత ఎలిజిబెత్ స్కూల్ చైర్మన్ చప్పిడి వెంకట్రావు టి జి పి ఏ భద్రాద్రి జోన్ కమిటీ జనరల్ సెక్రెటరీ సుదర్శన్, జాయింట్ సెక్రెటరీ చప్పిడి అనూష, స్కూల్ కమిటీ ఉపాధ్యక్షులు కట్టకూరు ఉమారావు నాతో కలిసి తల్లిదండ్రులు మాడుగుల రాంబాబు సునీత లకు చెక్కును అందజేశారు.

## స్వేచ్ఛ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో రాజుపాలెం పాఠశాల విద్యార్థులకు స్టడీ మెటీరియల్ మరియు పరీక్ష ఫ్యాడ్లు పంపిణీ




మధిర జనవరి 29( ప్రజాకలం న్యూస్)

ఎర్రుపాలెం మండల పరిధిలోని రాజుపాలెం ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు స్వేచ్ఛ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్ మరియు పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆ సంస్థ కార్యదర్శి డాక్టర్ చల్లా కోటయ్య మాట్లాడుతూ విద్యార్థులు మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని అదేవిధంగా ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని, ప్రతి ఒక్క వ్యక్తి ఒక మొక్కను నాటాలని మత్తుమందుల వినియోగానికి అలవాటు పడవద్దని ప్రతి ఒక్కరూ పట్టుదలతో క్రమశిక్షణగా మంచిగా చదువుకొని ఉన్నత స్థాయిలో స్థిరపడాలని సూచించారు . ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయిరాలు టి రత్నమ్మ ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేయడం అభినందనీయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆ సంస్థ డైరెక్టర్ నాళ్ళ భానుచందర్ పదో తరగతి విద్యార్థులకు పరీక్షలకు సంబంధించి అనేక సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రేమిడిచర్ల హెడ్మాస్టర్ కే శ్రీనివాసరావు మరియు పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది పాల్

## ఆత్మ కమిటీ చైర్మన్ గా బాధితులు చేపట్టిన కర్నాటి రామకోటేశ్వర రావు

మధిర జనవరి 29( ప్రజా కలం న్యూస్)

మధిర రైతు వేదిక నందు ఏర్పాటు చేసిన సమావేశంలో సహాయ వ్యవసాయ సంచాలకులు మధిర మిట్టపల్లి సతీష్ అధ్యక్షతన ఆత్మ కమిటీ డైరెక్టర్లు మరియు బిఎఫ్ఏసీ కమిటీ సభ్యులు శ్రీ. కర్నాటి రామకోటేశ్వర రావు ని ఏకగ్రీవంగా ఆత్మ కమిటీ చైర్మన్ గా ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశంలో డిస్ట్రిక్ట్ ఫార్మర్స్ అడ్వైసరీ కమిటీ కి కొప్పుల గోవింద రావు లచ్చగూడెం నల్లమోతు సత్యనారాయణ రామాపురం, బోనకల్ ఎన్నిక చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారులు కె. సాయి దీక్షిత్ మధిర పి. వినయ్ కుమార్ బోనకల్ బి. సాయి శివ ఎర్రుపాలెం యెస్. మానస చింతకాని టి. వేణు యాదవ్ ముదిగొండ వ్యవసాయ విస్తరణ అధికారులు టి. జిష్ణు, బి. అమృత, కె. గురుమూర్తి, టి. సింధూర్, ఎన్. నాగసాయి మరియు ఆత్మ సిబ్బంది రమేష్ బిటిఎం బి. కార్తిక్, ఏ టీఎం పాల్గొన్నారు.



# జియో ట్యాగ్ నెంబర్ ఉంటేనే చేనేత సంక్షేమ పథకాలు అర్హులు

జియో ట్యాగ్ లేని వాళ్ళు కూడా దరఖాస్తు చేసుకోవాలి

చేనేత అనుబంధ సంస్థల ప్రతినిధులు జియో ట్యాగ్ నెంబర్ దరఖాస్తు చేసుకోవాలని

చేనేత అభయస్తం పొదుపు స్కీం ఫిబ్రవరిలో ప్రారంభం

పోచంపల్లి చేనేత కార్మిక సంఘం అధ్యక్షుడు అంకం పాండు

భూదాన్ పోచంపల్లి, (ప్రజా కలం)



పోచంపల్లి చేనేత కార్మిక సంఘం అధ్యక్షుడు అంకం పాండు

జియో ట్యాగ్ నెంబర్ ఉంటేనే చేనేత సంక్షేమ పథకాలు అర్హులు అని పోచంపల్లి చేనేత కార్మిక సంఘం అధ్యక్షుడు అంకం పాండు అన్నారు. జియో ట్యాగ్ నెంబర్ లేని వాళ్ళు ఇప్పటికి వరకు కొంతమంది దరఖాస్తు చేసుకున్నారు. ఇంకా జియో ట్యాగ్ లేని వాళ్ళు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు అని అంకం పాండు అన్నారు. జియో ట్యాగ్ నెంబర్ ఉంటేనే చేనేత సంక్షేమ పథకాలు అర్హులు కాబట్టి ప్రతి ఒక్కరు చేనేత అనుబంధ సంస్థల ప్రతినిధులు కూడా జియో టాక్ నెంబర్ దరఖాస్తు చేసుకోవాలని అంకం పాండు విజ్ఞప్తి చేశారు. ఫిబ్రవరి మొదటి వారంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రకటించిన చేనేత అభయస్తం పొదుపు స్కీం ప్రారంభం కాబోతుందని కాబట్టి పొదుపు స్కీం పూర్తి వివరాలు పోచంపల్లి లో ఉన్న వివిధ బ్యాంకర్స్ మేనేజర్ల తోటి సంబంధిత చేనేత శాఖ అధికారుల తోటి తో ఒక అవగాహన ప్రోగ్రాం ఏర్పాటు చేస్తున్నామని ఇందులో పూర్తి సమాచారం తెలియజేస్తామని ఇంకా ఏమైనా సమాచారం కావాలనుకుంటే పోచంపల్లి పద్మశాలి చేనేత కార్మిక సంఘం కార్యవర్గ సభ్యులను సంప్రదించగలని అంకం పాండు తెలిపారు.

# నేటి యువత డ్రగ్స్ కు బానిస కావద్దు

క్రీడోత్సవాలు ముగింపు కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్యఅతిథిగా

మహేశ్వరం ఎంఈఓ కసన్ నాయక్

ఏబీవీపీ తెలంగాణ జాయింట్ సెక్రెటరీ కందడి శ్రీరామ్

మహేశ్వరం, జనవరి 29, (ప్రజా కలం)



నేటి యువత డ్రగ్స్ కు బానిస కావద్దని మహేశ్వరం ఎంఈఓ కసన్ నాయక్, ఏబీవీపీ తెలంగాణ జాయింట్ సెక్రెటరీ కందడి శ్రీరామ్ అన్నారు. అఖిల్ భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ మహేశ్వరం శాఖ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న చలో భారత్ లో భాగంగా ఈరోజు మహేశ్వరం మండల కేంద్రంలోని అక్కన్న మాదన్న గడికోటలో నిర్వహించిన క్రీడోత్సవాలు ముగింపు కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్యఅతిథిగా స్థానిక ఎంఈఓ కసన్ నాయక్, ఏబీవీపీ తెలంగాణ జాయింట్ సెక్రెటరీ కందడి శ్రీరామ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ అవగాహన ప్రతి విద్యార్థి పాల్గొనాలని యువత దేశానికి పట్టుకోలు అనేవారు అడ్డ దారిలో నడుస్తే దేశానికి ముప్పు జరుగుతుందని సాధారణ విద్యార్థులు మత్తుకు బానిసలు అవుతున్నారని డ్రగ్ మాఫియా నుండి విముక్తి పొందాలని విద్యార్థి జీవితాన్ని జాగ్రత్తగా వినియోగించుకోవాలని అన్నారు. ముగింపు కార్యక్రమంలో బహుమతి ఇవ్వడానికి విచ్చేసిన శంషాబాద్ విభాగ్ సంఘటన మంత్రి పృథ్వీరాజ్ జి, అతిథులతో కలిసి బహుమతులు ఇవ్వడం జరిగింది, ఈ క్రిటి వాచాలో పాల్గొన్న 14 పాఠశాలలు కబడ్డీ మొదటి బహుమతి గెలుపొందిన వివేకానంద హై స్కూల్ గర్ల్స్ మొదటి బహుమతి గెలుపొందిన శ్రీ రామచంద్ర స్కూల్ కొక్కో మొదటి బహుమతి గెలుపొందిన టి ఎస్ మోడల్ పాఠశాల గర్ల్స్ కొక్కో మొదటి బహుమతి వివేకానంద స్కూల్ వాలీబాల్ మొదటి బహుమతి గెలుపొందిన టిఎస్ మోడల్ పాఠశాల అదేవిధంగా ఈ కార్యక్రమంలో ఎబివిపి మహేశ్వరం నగర అధ్యక్షులు శ్రీనివాస్, ఏబీవీపీ మహేశ్వరం నగర కార్యదర్శి రాజేష్, మహేశ్వరం నగర కార్యకర్తలు రాఘవేంద్ర,వంశి,ప్రణీత్, సయీద్, రోహిత్, అభిలాష్, దుర్గ, సాయి కార్తీక్,శ్రీకాంత్, తదితరులు అదేవిధంగా పూర్వ కార్యకర్తలు మునవత్ దేవేందర్ మూయడ శివకుమార్ పాల్గొన్నారు.

## మోసం చేస్తున్న బడా కార్పొరేట్ సంస్థల వాటి పైన

# చర్యలు తీసుకోవాలి




- ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు
- ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి దత్తు నాయక్

మహేశ్వరం, జనవరి 29,(ప్రజా కలం)

బహుళ అంతస్తుల నిర్మాణాలు చేపడుతున్న బడ నిర్మాణ సంస్థలు వాటిలో పని చేస్తున్న ఇతర రాష్ట్రాల నుండి వచ్చి పని చేస్తున్న మై గ్రేడ్ కార్మికులను కంపెనీలు నిలువునా మోసం చేస-్తున్నాయని ఆ కంపెనీ యాజమాన్యాల పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు డిమాండ్ చేశారు. బుధవారం నాడు జరిగిన మహేశ్వరం భవన నిర్మాణ కార్మిక సంఘం మండల మూడవ మహాసభ కాకి సత్యనారాయణ గార్డెన్ లో నిర్వహించడం జరిగింది. ఈ మహా-సభకు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. మండల అధ్యక్షుడు గోపాల్ ఆధ్వర్యంలో ఈ మహాసభ జరిగింది భవన నిర్మాణ రంగంలో పని చేస్తున్న కార్మికులకు భవన నిర్మాణ కార్మిక చట్టం ప్రకారం వేతనాలు చెల్లించకుండా మైగ్రేడ్ లేబరును అతి తక్కువ వేతనాలు ఇచ్చి పని చేయించుకుంటూ వారిని ఆర్థికంగా దోపిడీకి గురి చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. లేబర్ అడ్డాల దగ్గర మౌలిక సదుపాయాలు మంచినీళ్లు టాయిలెట్స్ లేక అడ్డాల దగ్గర కార్మికులు అనేక అవస్థలు పడుతున్నారని లేబర్ అధికారులు తక్షణమే అన్ని లేబర్ అడ్డాల దగ్గర మౌలిక సదు-పాయాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశా-ారు. బయోమెట్రిక్ విధానం వల్ల కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారని తక్షణమే దానిని మార్చాలని ఆయన అన్నారు. ఈ మహాసభలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి దత్తు నాయక్ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ మల్లేష్ ఏఐటీయూసీ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు దాసరి ప్రసాద్ జిల్లా కార్యదర్శి కన్య గారి నరసింహారెడ్డి మహాసభలో పాల్గొని మాట్లాడారు. భవిష్యత్తులో భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో చేయాల్సిన కర్తవ్యాలను తీర్మానాలను మహాసభ ఆమోదించినట్లు పర్వతాలు తెలిపారు.

ఈ మహాసభలో ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు దేవేందర్ గౌడ్,రాజు, బ్రహ్మచారి, నాయకులు చంద్రయ్య కోటేష్, శ్రీశైలం, నరసింహ బన్నీ రాజు, యాదయ్య తదితరులు ,రవి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి యువత క్రీడల పట్ల ఆసక్తి చూపించాలి

- ముఖ్య అతిథి విశ్రాంత జాయింట్ కలెక్టర్ బిఎస్వివిఎస్ మూర్తి
- తుక్కుగుడ నగర శాఖ ఆధ్వర్యంలో ఖేలో భారత్ క్రీడోత్సవం

మహేశ్వరం, జనవరి 29, (ప్రజా కలం)






నేటి యువత క్రీడల పట్ల ఆసక్తి చూపించాలని ముఖ్య అతిథిగా విశ్రాంత జాయింట్ కలెక్టర్ బిఎస్వివిఎస్ మూర్తి అన్నారు. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ తుక్కుగుడ నగర శాఖ ఆధ్వర్యంలో ఖేలో భారత్ క్రీడోత్సవ్ -2025 నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విశ్రాంత జాయింట్ కలెక్టర్ బిఎస్వివిఎస్ మూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు విద్యార్థులు ఆటల పట్ల ఆసక్తి పెంచుకోవాలి తెలియజేసారు. ఆటల పోటి అనంతరం ఆటల్లో పాల్గొని విజేతలగా నిలిచిన వారికి బహువ-ంతులు అందజేసారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రా లా ఫోరమ్ కన్వీనర్ సాయి చరణ్ ,విశాల్ సంజీవన డైరక్టర్ కిరణ్ కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గుణవంత్ ,ఖేల్ ఉత్సవ్ కన్వీనర్ వెంకటరమణ,అఖిల్, మహేష్,శంకర్,సోను,వరుణ్,త్రిశుల్ తదితరులు పాల్గొన్నారు.

ఈ పోటీలో 15 గ్రామాల జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్ నుండి వచ్చిన టిమ్ పోటీలో మన రావిర్యాల స్కూల్ కీ బాయ్స్ లో ప్రథమ బాహుమతి గర్ల్స్ లో ద్వితియ బహుమతి గెలుపొందరు.

## మార్కెట్ కమిటీ ఉద్యోగుల సెంట్రల్ ఫోరం డైరీ క్యాలెండర్ ఆవిష్కరించిన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

కందుకూర్ జెడ్పిటిసి బొక్క జంగారెడ్డి

మహేశ్వరం, జనవరి 29,(ప్రజా కలం)



వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉ ద్యోగుల సెంట్రల్ ఫోరం డైరీ క్యాలెండర్ ఆవిష్కరణకు మహేశ్వరం నియోజకవర్గం ఆర్కేపురం డివిజన్ ఎన్టీఆర్ నగర్ మార్కెట్ కు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి , ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ శ్రేణులు, కందుకూరు జెడ్పిటిసి బొక్క జంగారెడ్డి, సిహెచ్ యాదయ్య మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, రాజరాజేశ్వరి దేవాలయం కమిటీ చైర్మన్ అల్లే కుమార్, గుండమోని అంజయ్య, ప్రశాంత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# బండి సంజయ్ వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి

- ఎస్ ఎఫ్ ఐ జిల్లా నాయకులు లికిత్ కుమార్
- ఎన్ఎస్యూఐ కందుకూర్ మండల అధ్యక్షుడు ప్రభాకర్

కందుకూరు, జనవరి 29,(ప్రజా కలం).




పదవుల కోసమో, డబ్బు కోసమో, అవార్డుల కోసమో గద్దర్ పని చేయలేదని ఎస్ ఎఫ్ ఐ జిల్లా నాయకులు లికిత్ కుమార్, ఎన్ఎస్యూఐ కందుకూర్ మండల అధ్యక్షుడు ప్రభాకర్ అన్నారు. తెలంగాణ కోసం, పేద ప్రజల కోసం, అణగారిన వర్గాల కోసం గద్దర్ పోరాడారు. శరీరంలో బుల్లెట్లు ఉంచుకొని కూడా ప్రజల కోసం కొట్లాడిన వ్యక్తి గద్దర్. మీరు తక్కువ చేసి మాట్లాడినంత మాత్రాన గద్దర్ స్థాయి తగ్గదు అసలు అవార్డులు ఇచ్చేది కేంద్ర ప్రభుత్వమా ? లేక బీజేపీ పార్టీనా ? అని ప్రశ్నించారు. బండి సంజయ్ మాటలు వెనకి తీసుకొని తక్షణమే బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని కోరారు. కందుకూర్ చౌరస్తా వద్ద కేంద్ర మంత్రి బండి సంజయ్ దిష్టి బొమ్మ దహనం చేయడం జరిగింది. దివంగత నేత యుద్ధనౌక గద్దర్ గరిపై చేసిన అనుచిత వాక్యాలను ఖండిస్తు నిరాసన కార్యక్రమం చేపటారు. బండి సంజయ్ తక్షణమే యావత్ తెలంగాణ ప్రజానీకానికి క్షేమపణ చెప్పాలని లేని పక్షాన బీజేపీ నాయకులని బయట తిర్గనివ్వమని వారికి తగ్గిన బుద్ధి చెప్తాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు లికిత్ కుమార్,ప్రభాకర్,అజయ్,రాజ్ కుమార్, నరేష్,శివ,విధ్యార్థులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి కబడ్డీ క్రీడోత్సవాలను విజయవంతం చేయండి :- ముక్కామల శ్రీకాంత్ యాదవ్

అడ్డగూడూరు/జనవరి29 (ప్రజాకలం ప్రతినిధి)

యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల పరిధిలోని రాపాక(డి) గ్రామంలో ఫిబ్రవరి 01,02 మరియు 03 తేదీలలో రాపాక(డి) యువజన కాంగ్రెస్ పార్టీ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలంగాణ రాష్ట్రస్థాయి కబడ్డీ క్రీడోత్సవాల్లో పెద్ద ఎత్తున క్రీడాకారులు పాల్గొని ఈ క్రీడలను విజయవంతం చేయగలరని క్రీడల కార్యనిర్వాక కమిటీ అధ్యక్షులు ముక్కామల శ్రీకాంత్ యాదవ్ అన్నారు.

ఇట్టి క్రీడలకు విచ్చేయుచున్న క్రీడాకారులకు భోజన వసతి మరియు క్రీడాకారులకు వసతిగృహం సౌకర్యం కలదు. ఈ క్రీడలకు విజేతలకు బహుమతులు




మొదటి బహుమతి 40,116/-, రెండో బహుమతి 30,116/-, మూడవ బహుమతి 25,116/-, నాలుగో బహుమతి 20,116/-, ఐదవ బహుమతి 15,116/- ఆరవ బహుమతి 10,116/- లు కలదు. సంప్రదించాల్సిన నెంబర్లు 9676841956 (శ్రీకాంత్), 9618800838 (పరుశరాములు), 9705530224 (లక్ష్మణ్), 9010317473 (మహేష్) ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు చిప్పలపల్లి పరుశరాములు, యూత్ కాంగ్రెస్ తుంగతుర్తి నియోజకవర్గ ప్రధానకార్యదర్శి చిప్పలపల్లి మహేష్, కమిటీ సభ్యులు ముక్కముల మహేష్, గొలుసులు ఉమేష్, సుంకే రవి, శీలం సంపత్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# వేల గొంతుకలు లక్ష డప్పులు మహాసభను విజయవంతం చేయాలి. ఎమ్మార్పీఎస్ నాయకులు




అడ్డగూడూరు/జనవరి29(ప్రజాకలం ప్రతినిధి)

యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల కేంద్రంలో రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య ఆదేశాలనుసారం ఎమ్మార్పీఎస్ సంస్కృతిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బాలెల పరుశరాములు మండల అధ్యక్షులు ఇటికాల అంజయ్య ఆధ్వర్యంలో జనవరి 7న హైదరాబాదులో జరుగే వేల గొంతుకలు లక్ష డబ్బులు సంస్కృతిగా ప్రదర్శన సభను జయప్రదం చేయాలని అడ్డగూడూరు మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద డప్పుల ప్రదర్శన ర్యాలీని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఇన్చార్జి కూరేళ్ల మహేష్ మాదిగ హాజరై మాట్లాడారు. ఎస్సీలో ఉన్న 59 ఉప కులాలకు జనాభా తమాషా ప్రకారం ఏబిసిడి పృగీకరణ జరగాలని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో గత 30 సంవత్సరాల నుండి అలుపెరుగని పోరాటం చేయడం జరుగుతుంది. అందుకు పద్మశ్రీ అవార్డు గ్రహీత మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ ఫిబ్రవరిలో హైదరాబాద్ లో తలపెట్టిన వేల గొంతుకలు లక్ష డప్పుల సంస్కృతి మహా ప్రదర్శన ను జయప్రదం చేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఏబిసిడి వర్గీకరణ జరిగేల సెంట్రల్ లో తీర్మానం చేసేలా ఒత్తిడి తీసుకురావాలని అందుకు మండలంలో ఉన్న అన్ని గ్రామాల నుండి ప్రజలు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బోడ వెంకటయ్య, బోట్ల అనిల్, నిర్మాల వెంకటేష్, బోనాల మహేందర్, ఇటికాల ఎల్లేష్, మంద విష్ణు, ఇటికల హరికృష్ణ, చెడు రవి, ఎడ్ల రవి,నీర్మాల సందీప్, మందుల అంజయ్య, బాలె ల బాబు, పనికిర సూర్య, ఈదుల బాబు తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపల్ అవుట్సోర్సింగ్ కాంట్రాక్ట్ కార్మికులకు రెండు నెలల వేతనాలు వెంటనే చెల్లించాలి:ఏఐటీయూసీ

ప్రజాకలం/మేడ్చల్ (ప్రతినిధి)

ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మున్సిపల్ స్టేట్ కార్యదర్శి యేసు రత్నం మరియు డి రాములు మున్సిపల్ ప్రిన్సిపల్ సెక్రెటరీని కలిసి తెలంగాణ రాష్ట్రంలో 40 మున్సిపాలిటీలకు రెండు నెలల వేతనాలు కార్మికులకు వెంటనే చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఆ తర్వాత ఫైనాన్స్ అకౌంట్ సెక్రటరీకి వినతి పత్రం అందజేశారు. అదేవిధంగా అదిలాబాద్ మున్సిపాలిటీలోని కమిషనర్ ఇచ్చిన చెక్కు నెంబర్ తీసుకొని దీన్ని పరిశీలించి అన్ని మున్సిపాలిటీలకు నిధులు మంజూరు చేసి వేతనాలు రావడానికి ఫైనాన్స్ సెక్రెటరీతో చర్చించి త్వరలో వేతనాలు వచ్చే విధంగా నా వంతు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారని తెలిపారు. కార్మికుల వేతన బకాయిలు వెంటనే చెల్లించాలని కోరారు. కార్మికులను ఇబ్బంది పడితే పనులు బంద్ చేస్తామని చెప్పారు.

# కట్ట మైసమ్మ జాతరను విజయవంతం చేసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి:ఎమ్మెల్యే కెపి.వివేకానంద్.



ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి)

బుధవారం సూరారం కట్ట మైసమ్మ దేవాలయం వద్ద అత్యంత వైభవోపేతంగా ఫిబ్రవరి 8వ తేదీ నుంచి ఐదు రోజులపాటు నిర్వహించ నున్న "శ్రీశ్రీశ్రీ కట్టమైసమ్మ తల్లి & రేణుక ఎల్లమ్మ తల్లి బోనాల జాతర"ను విజయవంతం చేసేందుకు చేపట్టవలసిన ఏర్పాట్లపై ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఆలయ కమిటీ సభ్యులు & వివిధ విభాగాల అధికారుల తో సన్నాహాక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... కట్ట మైసమ్మ అమ్మవారి జాతరకు ప్రతి యేట లక్షలాదిమంది భక్తులు తరలి వస్తారు. నీటి సదుపాయం, ట్రాఫిక్, ఎలక్ట్రిసిటీ, తాత్కాలిక మరుగుదొడ్లు, విద్యుత్ దీపాల ఏర్పాట్లు, సీసీ కెమెరాలతో నిఘా వ్యవస్థ ఏర్పాటు, ఆర్టీసీ బస్సుల సంఖ్య పెంపు వంటి ఏర్పాట్లను అన్ని విభాగాల అధికారులు ఆలయ కమిటీ సభ్యులతో సమన్వయం చేసుకుంటూ భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. అదేవిధంగా జాతరలో పోకిరిల బెడద లేకుండా షీ టీమ్స్ ను ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం బోనాల జాతర వాల్ పోస్టర్ ను, కరపత్రికను ఎమ్మెల్యే ఆవిష్కరించారు.

ఈసందర్భం గా ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమం లో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ శంభీపూర్ కృష్ణ, జిహెచ్ఎంసి ఉప కమిషనర్ మల్లారెడ్డి, సీఐ భరత్ కుమార్, ట్రాఫిక్ సీఐ శ్రీనివాస్, వాటర్ వర్క్స్ జీఎం అశోక్, ఈఈ క్రిష్టప్ప, ఆలయ కమిటీ మాజీ చైర్మన్ మన్నె బాలేష్, సభ్యులు ఆలయ కమిటీ సభ్యులు వీరారెడ్డి, ప్రసాద్, మల్లేష్, దారం సాయి, కృష్ణారెడ్డి, ఈ.సురేష్, ఇంద్రసేన, సాయిగౌడ్, మహేష్ కుమార్, శివరాజ్, వెంకటేష్, లక్ష్మారెడ్డి, గోపాల్ మరియు డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, పోలే శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.




# నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడు కృషి చేస్తా:ఎమెల్సీ శంభీపూర్ రాజు.

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్

మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలువురు ప్రజాప్రతినిధులు, ప్రజలు శంభీపూర్ కార్యాలయంలో బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి సమస్యలు మరియు మౌలిక వసతులు కల్పించాలని కోరారు. వారు సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పరిష్కరించాలని ఆదేశించారు. సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కృషి చేస్తానని తెలిపారు. అనంతరం పలు శుభ కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆహ్వాన పత్రికలను అందజేశారు. టి-మీడియా వారి నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు.

# సైబర్ నేరాల మోసాలపై అప్రమత్తంగా ఉండాలి - ఎస్సై యుగేందర్ గౌడ్

వలిగొండ జనవరి 29 ప్రజాకలం: సోషల్ మీడియాలో ఆశ చూపడం, ఉపాధి కల్పిస్తామని వచ్చే పోస్టులను ఎట్టి పరిస్థితిలో నమ్మవద్దని ఎస్సై యుగేందర్ గౌడ్ అన్నారు. బుధవారం స్థానిక శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ లక్ష్మీకాంత్ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు సైబర్ నేరాల పట్ల ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండి తల్లిదండ్రులకు,



స్నేహితులకు అవగాహన కల్పించాలని,డ్రగ్స్ కు అలవాటు పడి నిండు జీవితాన్ని నాశనం చేసుకోవద్దని,చెడు వ్యసనాలకు బానిసలై కనిపెంచిన తల్లి తండ్రులకు దుఃఖన్ని మిగిల్చవద్దని సూచించారు. ఎవరైనా డ్రగ్స్ వాడుతున్నారన్న సమాచారం తెలిపిన,మీరు చూసిన వెంటనే 100 నెంబర్ కు ఫోన్ చేసి డ్రగ్స్ రహిత సమాజం కోసం సహకరించాలని సూచించారు. అదేవిధంగా సిగరెట్స్, గుట్కామద్యం అలవాటు చేసుకోకుం డా, చదువుపై శ్రద్ధ వహించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని సూచించా రు. లైసెన్స్ లేకుండా వాహనం నడప కూడదు, ముఖ్యంగా హెల్మెట్ లేకుండా నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడపవద్దని, ట్రాఫిక్ రూల్స్ తప్పక పాటించాలని అన్నారు. ఈ కార్యక్ర మంలో కళాశాల అధ్యాప కులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి: కమిషనర్ సాబేర్అలీ

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి)

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరధిలోని పలు కాలనీ అభివృద్ధి పనుల కొరకు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి దృష్టికి రాగ బుధవారం నిజాంపేట్ కార్పొరేషన్ కమిషనర్ ఎండీ సాబీర్అలీ కాలనీలో పర్యటించారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరధిలో 17 డివిజన్ కౌసల్య కాలనీ సమస్యలను పరిశీలించారు. ఆయా డివిజన్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, డివిజన్ అధ్యక్షులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీ విద్యుత్ సంక్షేమ డైరీ అందజేసిన నాయకులు




అడ్డగూడూర్/ జనవరి 29(ప్రజాకలం ప్రతినిధి)

యాదాద్రి భువనగిరి జిల్లా విద్యుత్ సూపరింటెండెంట్ ఇంజనీర్ సుదీర్ కుమార్, సీనియర్ అకౌంట్ ఆఫీసర్ హరీష్ కుమార్ డిఈ టెక్నికల్ శ్రీనివాస చారి, భువనగిరి ఆపరేషన్ డివిజన్ ఇంజనీర్ వెంకటేశ్వర్లు లకు ఎస్సీ ఎస్టీ విద్యుత్ ఉద్యోగుల సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఏంఆర్ రవీందర్ జెనరల్ సెక్రటరీ బోట్ల రాజేశ్వర్, భువనగిరి డివిజన్ అధ్యక్షులు సిలివేరు జైపాల్, వర్కింగ్ ప్రసిడెంట్ బాలెంల దుర్గయ్య మహిళా విభాగం ప్రతినిధి యాట స్వరూప గారల ఆధ్వర్యంలో సంక్షేమ డైరీ అందిచడం జరిగింది ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఈ డైరీ లో విద్యుత్ కార్మికుల యొక్క పూర్తి సమాచారం, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రకారం హక్కులు, విధుల ను పొందుపరచడం జరిగింది అన్ని జిఓ కాఫి లను ఉంచడం జరిగింది అని అన్నారు ఈ కార్యక్రమం లో యూనియన్ నాయకులు జెఏఓ నరేష్,ముక్క శ్రీనివాస్, ముక్క వెంకటయ్య, రమేష్ కుమార్, బాల నర్సింహా, మల్లేష్, గంగయ్య తదితర నాయకులు పాల్గొన్నారు

**దక్షిణ మధ్య రైల్వే**
Follow us on X@SCRailwayindia
ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్సైట్ www.scr.indianrailways.gov.in పై చూడవచ్చును.

**టెండరు నోటీసు నం. 03 DRM W HYB 25 తేది: 25/01/2025** PUB/0075

దిగువ పనుల కొరకు భారత రాష్ట్రపతి తరపున, డివిజనల్ రైల్వే మేనేజర్/వర్క్స్, హైదరాబాద్ డివిజన్, దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్ వారు ఇ-ప్రొక్యూర్మెంట్ ద్వారా 17-02-2025న 15.00 గం.ల వరకు ఓపెన్ టెండర్లు కోరుచున్నారు.

టెండరు నం. : 03 DRM W HYB 25 పని పేరు: 1) SC-MUE: TRR(P)-14.20 Km. 2) SC-MUE: TBR-BCM తో డీప్ స్క్రీనింగ్-19.70 Km 3) SC-MUE: జియో టెక్స్టైల్ మరియు జియో గ్రిడ్ తో సహా BCM డీప్ స్క్రీనింగ్-2.60 Km 4) SC-MED సెక్షన్: TWSతో 39 పాయింట్స్ మరియు క్రాసింగ్స్ యొక్క TTRR. సుమారు విలువ: రూ. 1,81,31,352, బయానా: రూ. 2,40,700.

తదుపరి వివరాల కోసం వెబ్సైట్ www.ireps.gov.inను దర్శించండి.
డివిజనల్ రైల్వే మేనేజర్/ వర్క్స్, హైదరాబాద్

**నెం.NW/148/WIII/టెండరు ప్రకటన/ 2024-25, తేది: 28-01-2025** PUB/0079

టెండర్ వివరాలు www.ireps.gov.inలో ఇంతకుముందే అప్లోడ్ చేయబడినవి

క్ర.సం.01. **టెండర్ నెం.**T-202425-1-074, **అథారిటీ:** కో-ఆర్డ్, **టెండర్ విలువ:** రూ. 6829214.38, **బయానా:** రూ. 136600.00, **పూర్తి చేయు కాలం:** పన్నెండు నెలలు. **పని వివరణ:** SW I లాల్వాడి పిట్ లైన్ నాందేడ్ వద్ద LHB కోచెస్ యొక్క నిర్వహణ కోసం 750 V సబ్ స్టేషన్, SW II- నాందేడ్ డివిజన్ ఆదిలాబాద్ పిట్లైన్ వద్ద LHB కోచెస్ యొక్క నిర్వహణ కోసం 750 V సబ్ స్టేషన్ కొరకు ప్రతిపాదన. SW III- నాందేడ్ డివిజన్లో 05 హాస్పిటల్స్లో టాయ్ లెట్, ర్యాంప్, డ్రింకింగ్ వాటర్ సదుపాయాలు, అందుబాటులో ఉన్న క్యారిడార్లు మొదలైనటు వంటి దివ్యాంగ్ సదుపాయాల యొక్క ఏర్పాటు. **టెండరుఫారం ధర రూ:** 0. **అదే తరహా పని (50 లక్షలకు పైగా వ్యయం కొరకు)** ఏదైనా సివిల్ ఇంజినీరింగ్ పనులు. (ట్రక్ వర్క్స్/జోనల్ వర్క్స్ మినహాయించి)

పై టెండరు ముగింపు తేది: 21-02-2025న 15.00 గంటలు. Sr.DEN/Co-ord/NED

**టెండరు ప్రకటన** PUB/0080

దిగువ పనుల కొరకు భారత రాష్ట్రపతి తరపున సీనియర్ డివిజినల్ సిగ్నల్ & టెలికాం ఇంజినీర్/నాందేడ్ డివిజన్,దక్షిణ మధ్య రైల్వే, నాందేడ్ వారు 18-02-2025న 15.00 గంటల వరకు ఇ-టెండరింగ్ ద్వారా టెండర్లు కోరుతున్నారు.
**టెండరు తేది: 27-01-2025**

క్ర.సం.01. **టెండర్ నెం.**N-SG-36-2024-25PAU-Jn-41, **పని పేరు:** నాందేడ్ డివిజన్లో పూర్ణ స్టేషన్ (కామన్ లైన్గా అప్ & డౌన్ మెయిన్ లైన్) వద్ద పూర్ణ-అకోలా లైన్ని కలుపుట & జంక్షన్ టైప్ అరేంజ్మెంట్, అనుకూలమైన క్రాస్ ఓవర్ కొరకు ప్రతి పాదన. **సుమారు విలువ** (రూ): 2,55,38,341/-, **బిడ్ సెక్యూరిటీ డిపాజిట్** (రూ) 2,77,700/-, **పూర్తిచేయు కాలం:** 12 నెలలు. **టెండరు ఫారం ధర (రూ)** లేదు.

పై టెండరు ముగింపు తేది: **18-02-2025న 15.00 గంటలకు.**
తదుపరి వివరాల కొరకు వెబ్సైట్ www.ireps.gov.in దర్శించండి.
**సీనియర్ డివిజినల్ సిగ్నల్ & టెలికాం ఇంజినీర్/ నాందేడ్**

**టెండరు ప్రకటన నెం. NED/E-35 & 36/ 2024-25, తేది: 24-01-2025** PUB/0081

దిగువ ఇ-టెండర్ల కొరకు **www.ireps.gov.in** వద్ద ఆఫర్లు కోరబడినవి:

**క్ర.సం. 1, NED/E-35/2024-25. పని పేరు:** ఫ్లోర్ వీల్ క్రింద CNC యొక్క సరఫరా మరియు సంస్థాపన. స్పెసిఫికేషన్ నెం. COFMOW/IR/ CNC-UFWL (BG)/2019 ప్రకారం వించ్ ప్లస్ షెడ్తో లాత్ (BG) లేదా కోచింగ్ డిపో నాందేడ్ - ఎలక్ట్రికల్ అరేంజ్మెంట్స్లో తాజాది. **సుమారు వ్యయం:** రూ. 14,34,048/-, **బిడ్ సెక్యూరిటీ:** రూ. 28,700/-, **ఆఫర్ చెల్లుబాటు:** 60 రోజులు, **పూర్తిచేయు కాలం:** 6 నెలలు, **లభ్యత:** **www.ireps.gov.in, నాందేడ్ డివిజన్ అడ్మినిస్ట్రేషన్ క్రింద ముగింపు తేది మరియు సమయం:** 17-02-2025న 15:00 గంటలు.

**క్ర.సం. 2, NED/E-36/2024-25. పని పేరు:** నాందేడ్ డివిజన్లో LC గేట్ నెం.లు: 7, 53, 39, 83, 99, 77, 125, 129, 121, 163, 29 & 171 వద్ద ఎలక్ట్రికల్లీ ఆపరేటెడ్ లిఫ్టింగ్ బేరియర్తో మెకానికల్లీ ఆపరేటెడ్ లిఫ్టింగ్ బేరియర్ యొక్క రీప్లేస్మెంట్ - విద్యుత్ ఏర్పాట్లు. **సుమారు వ్యయం:** రూ. 63,25,947/-, **బిడ్ సెక్యూరిటీ:** రూ. 1,26,500/-, **ఆఫర్ చెల్లుబాటు:** 60 రోజులు, **పూర్తిచేయు కాలం:** 12 నెలలు, **లభ్యత:** **www.ireps.gov.in, నాందేడ్ డివిజన్ అడ్మినిస్ట్రేషన్ క్రింద ముగింపు తేది మరియు సమయం:** 17-02-2025న 15:00 గంటలు.

టెండరు డాక్యుమెంట్ కొరకు అర్హతా ప్రమాణాలు, ప్రత్యేక షరతులు మొ॥వాటి వివరాలకు పైన తెలిపిన మా వెబ్సైట్కు వెళ్లండి. ఆఫర్ దాఖలుకు ముందు ఆన్లైన్లో ఏదైనా సవరణ ప్రచురించబడిందో లేదో తనిఖీ చేయాలని సూచించబడినది.
**డివిజినల్ రైల్వే మేనేజర్ (ఎలక్ట్రికల్), నాందేడ్.**
A0101

**తదుపరి టెండరు నిబంధనలు/వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్లోడింగ్ కోసం వెబ్సైట్ https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in దర్శించండి**





# కొహెడా మార్కెట్ కు అంతర్జాతీయ గుర్తింపు

## మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

## ఇంచార్జి కాంగ్రెస్ నేత కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి

మహేశ్వరం, జనవరి 29, (ప్రజా కలం)

రంగారెడ్డి జిల్లాలో అతిపెద్ద మార్కెట్ కొహెడాను గత బీఆర్ఎస్ పాలకులు పట్టించుకోలేదని మహేశ్వరం నియోజకవర్గం ఇన్చార్జి, కాంగ్రెస్ నేత కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లారు.
వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉద్యోగుల సెంట్రల్ ఫోరం డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పాల్గొన్నారు.
ఈ కార్యక్రమంలో పాల్గొన్న కేఎల్ఆర్ మాట్లాడుతూ మార్కెటింగ్ ఉద్యోగులకు ఒకటో తేదీన జీతాలు ఇస్తున్న సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. వ్యవసాయదారులను అప్పుల ఊబి నుంచి బయటపడేసేందుకు మార్కెటింగ్ ఉద్యోగులు, మంత్రి తుమ్మల కృషి చేయాలని లక్ష్మారెడ్డి అన్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన రైతన్నకు వ్యవసాయ శాఖ ఉద్యోగులు అండగా ఉండి గౌరవించాలని కిచ్చెన్నగారు కోరారు. కర్షకులతోపాటు కూలీలకు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇస్తున్న రైతన్న తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. కొహెడా మార్కెట్ ను రూ. 2 వేల కోట్లతో అభివృద్ధి చేసి అంతర్జాతీయ స్థాయి గుర్తింపు తెస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హామీ ఇచ్చారు. అందుకు మంత్రి తుమ్మలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ సభ్యులు, ఉన్నతాధికారులు, కాంగ్రెస్ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు బీఆర్ఎస్ శ్రేణుల భరోసా

**బాధిత కుటుంబాలకు బీఆర్ఎస్ 15,000 వేల ఆర్థిక సహాయం**

కడ్తాల్, జనవరి 29,(ప్రజా కలం)





కడ్తాల మండల కేంద్రానికి చెందిన వరికుప్పల బాలయ్య కొద్ది రోజుల క్రితం మృతిచెందారు. స్థానిక బీఆర్ఎస్ నేతలు వైస్ ఎంపీపీ ఆనంద్, మాజీ సర్పంచ్ లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ రామకృష్ణ ఇతర నేతలతో కలిసి మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. మృతుడి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని కుటుంబ సభ్యులకు భరోసానిచ్చారు. బీఆర్ఎస్ పార్టీ తరఫున వైస్ ఎంపీపీ 5,000 మరియు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి 5,000/- చొప్పున వారి కుటుంబానికి 10వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం బీఆర్ఎస్ కార్యకర్త కేశని మహేష్ కొద్దిరోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. బాధితుడిని ఆయన నివాసగృహంలో పరామర్శించి మెరుగైన వైద్య సేవల కోసం మాజీ సర్పంచ్ లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి 5,000/- ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ శ్రేణులు మాట్లాడుతూ గ్రామపంచాయతీ మరియు మండల పరిధిలో ఎవరికి ఏ ఆపద వచ్చినా వే-ంమున్నామని బాధితులను అన్ని విధాలుగా ఆదుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు, మూడ అశోక్, అమృతం పాండు దేరంగుల నాగార్జున, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు వాంతులు విరోచనాలతో

# గురుకుల పాఠశాల విద్యార్థులు స్వసత





## కందుకూరు గురుకుల పాఠశాలను సందర్శించిన

## బడంగ్పేట్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షుడు రామిడివీర కర్ణ రెడ్డి రామకృష్ణారెడ్డి

బాలాపూర్, జనవరి 29,(ప్రజా కలం)

గురుకుల పాఠశాలను భారతీయ జనతా పార్టీ నాయకులు బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాదల్ గ్రామంలో కందుకూరు గురుకుల పా-ఠశాలను సందర్శించారు.
జనవరి 26 రోజున సుమారు 80 మంది విద్యార్థులకు, పిల్లలకు ఫుడ్ పాయిజన్ అవ్వడం జరిగింది. విద్యార్థులు వాంతులు విరోచనాలతో తీరా స్వసతకు గురి కావడం జరిగింది. ఈ విషయాన్ని పై స్పందించి భారతీయ జనతా పార్టీ బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో గురుకుల పాఠశాలను సందర్శించి అక్కడ ఉన్న పరిస్థితులను తెలుసుకోవడం జరిగింది. అక్కడ చూసినట్టయితే నాసిరకం బియ్యం ముక్క పోయినటువంటి బియ్యం, పందికొక్కులు, ఎలుకలు తిరుగుతున్నటువంటి బియ్యాన్ని పిల్లలకు వండి పెట్టడంతో పిల్లలు తీవ్ర అస్సలకు గురుకోవడం జరిగింది. మీ సందర్భంగా బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి 1,2,అధ్యక్షులు రామిడివీర కర్ణ రెడ్డి, రామకృష్ణారెడ్డి, మాట్లాడుతూ గత మూడు నెలల కిందట భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఈ గురుకుల పాఠశాలను సందర్శించడం జరిగింది. తీవ్ర చలికాలంలో కూడా హాస్టల్ కు కనీసం కిటికీల అద్దాలు కూడా లేకుండా సరైన వసతులు లేకుండా మంచినీటి శుభ్రం లేకుండా బాత్రూంలో అధ్వానంగా ఉండడం గమనించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తే వారం పది రోజుల్లో పూర్తి చేస్తామని చెప్పి హామి ఇవ్వడం జరిగింది. మూడు నెలలు గడిచినా కూడా అక్కడ ఎలాంటి వసతులు మెరుగుపరచకపోగా పిల్లలను అదే చలిలో పడుకోబెట్టడం, గోన సంచులు కిటికీలకు అడ్డం కట్టి పిల్లలను పడుకోబెట్టడం జరుగుతుంది సరైన ఆహారాన్ని కూడా అందించకుండా పిల్లల ప్రాణాలతో అధికారులు చెలగాటమాడుతున్నది. గత ఎనిమిది తొమ్మిది నెలలుగా హాస్టల్ వసతి గృహానికి కనీస రెంట్ కూడా కట్టలేని దుస్థితిలో ఈ ప్రభుత్వం ఉన్నదని ఇక మౌలిక వసతుల విషయానికొస్తే పై అధికారులకు ఎవరికి చెప్పినా కూడా పట్టించుకోవడం లేదని చేపడం స్థానిక ప్రిన్సిపల్ మాట్లాడడం చాలా దురదృష్టకరం అని ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి శాశ్వత భవన నిర్మాణాన్ని పూర్తి చేయాలని చెప్పి గురుకుల విద్యార్థులకు మంచి ఆహారాన్ని పౌష్టికమైై రహా అనే ఆహారాన్ని సన్నబియ్యాన్ని వండించిన ఆహారాన్ని పెట్టాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుంది లేని పక్షంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని ఈ సందర్భంగా హెచ్చరించడం జరుగుతోంది. ఈ కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ నాయకులు రామిడి శురకర్ణ రెడ్డి , ప్రవీణ్ కుమర్,శివరాం రెడ్డి గారు, సురేష్ , అగ్నిసైదులు, లక్ష్మీనారాయణ, రాంబాబు గౌడ్ ,శేఖర్ గౌడ్, ప్రవీణ్ గౌడ్, శ్రీకృత్ రెడ్డి, నరసింహారెడ్డి, భరత్ ముదిరాజ్ ,మల్లెల మహేందర్ ,తిరుమలేష్, సంతోష్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఐసిడిఎస్ ను తరలించడం పట్ల ధర్నా చేసిన మహేశ్వరం బీజేపీ నాయకులు

## మాజీ ఎంపీటీసీ సుదర్శన్ యాదవ్ శ్రవణ్ కుమార్

మహేశ్వరం, జనవరి 29,(ప్రజా కలం)





మహేశ్వరం మండల కేంద్రం నుండి ఐసిడిఎస్ తరలించడం పట్ల బీజేపీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ మాజీ ఎంపీటీసీ సుదర్శన్ యాదవ్,శ్రవణ్ కుమార్ నిరసన వ్యక్తం చేస్తూ ఐసిడిఎస్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ మహేశ్వరం నుండి ప్రభుత్వ కార్యాలయం ఒక్కొక్కటిగా తరలిస్తున్నారని ఇక్కడ ఎలాంటి కార్యాలయాలు లేకుండా తరలించడం ప్రభుత్వ ఉద్దేశం ఏంటి అని వారు ప్రశ్నించారు. మహేశ్వర అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధి లేదా అని ప్రశ్నించారు. ఇక్కడ ఉండి ఎలాంటి ప్రభుత్వ కార్యాలయాలు తరలించకూడదని బిజెపి నాయకులు ధర్నా చేశారు. ప్రభుత్వం వెంటనే ప్రభుత్వ కార్యాలయం తరలించడం విరమించుకోవాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తున్న బిజెపి నాయకులు హెచ్చరించారు.

# రైతులను రాజులను చెయడమే ప్రభుత్వ లక్ష్యం



## ▪ డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి

కడ్తాల్, (ప్రజా కలం)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఆరు గారెంటీల పథకాలతో భాగంగా రైతుల సంక్షేమమే ధ్యేయంగా రైతులకు ఎకరాకు 6000/- రైతు భరోసా నిధులు విడుదల చేసిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేస్తూ కడ్తాల్ మండల కేంద్రంలో డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో రైతులతో కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారికి పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, అమనగల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, నాయకులు మాట్లాడుతూ రైతులకు రైతు భరోసా నిధులు విడుదలను హర్షిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ధన్యవాదాలు అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం శ్రీ రేవంత్ రెడ్డి సారాధ్యంలో రైతులందరికీ రైతు భరోసా పథకంలో ఎకరాకు 6000/-రూ మరియు రైతు ఆత్మీయ భరోసాలు భూమీలేని ఉపాధి హామీ కూలీలకు 6000/-రూ విడుదల చేసిన నేపథ్యంలో రైతులందరు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. మాది ప్రజా శ్రేయస్సుకోరే ప్రజా ప్రభుత-్వమని, అర్హులైన ప్రతీ ఒక్కరికీ సంక్షేమ పథకాలను చేరుస్తామని అన్నారు. ఒకే రోజు నాలుగు సంక్షేమ పథకాలను ప్రారంభించిన ముఖ్యమంత్రి కి, మంత్రులకు ధన్యవాదాలు తెలిపారు. ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారెంటీలను అమలుచేస్తున్న ప్రభుత్వం తెలంగాణ రైతుల సంక్షేమ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించాల్సిన రోజని అన్నారు. అన్నం పెట్టే రైతులను అప్పుల ఊపి నుండి ఆశల ఆకాంక్షల వైపు నడిపించే మహోత్తర ఘట్టమని అన్నారు. ప్రతి రైతును రాజును చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. గత అసెంబ్లీ ఎన్నికలలో రైతు భరోసా శ్రీ రాహుల్ గాంధీ ప్రకటించి ఆరోజు మాట ఇచ్చారని, అదే మాట తప్పకుండా రైతు భరోసాతో రైతులను ఆదుకుంటున్నామని అన్నారు. గత పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు కూడా మంజూరు చేయకుండా బిఆర్ఎస్ సర్కార్ కాలయాపన చేసిందని అన్నారు. ప్రభుత్వం వచ్చిన ఏడాదిలోపే ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలు లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. అర్హులైన ప్రతీ ఒక్కరికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందని భరోసా ఇచ్చారు. ప్రతిపక్షాలు ఎన్ని మాయమాటలు చెప్పిన క్షేత్ర స్థాయిలో ప్రజలు వాటిని పట్టించుకోవడం లేదని, తమ ప్రభుత్వం పై పూర్తినమ్మకంతో ఉన్నారని గుర్తుచేశారు. రైతులకు రైతు భరోసా అమలు చేసినట్లే పేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించడం పట్ల ప్రజానీకం తరఫున ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి బీఖ్యా నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ, సేవాదళ్ మండల అధ్యక్షులు లక్ష్మయ్య, బ్లాక్ ఎస్సీ సెల్ అధ్యక్షులు రామకృష్ణ, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు బాలరాజ్, రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి క్యామ రాజేష్, అసెంబ్లీ ఉపాధ్యక్షులు షాబుద్దీన్ ఇమ్రాన్, మండల అధ్యక్షులు బోస్ రవి, టౌన్ అధ్యక్షులు భాను కిరణ్, ఎర్రోళ్ల శ్రీకాంత్, నాయకులు బ్రహ్మచారి, చందోజి, సత్యం యాదవ్, లక్ష్మణ్ నాయక్, లకృతి నాయక్, బిక్షపతి, పర్వతాలు, జంగారెడ్డి, మల్లయ్య, శ్రీను, రమేష్, హిరాసింగ్, తులసి రాం, సత్యం, మహేష్, కుమార్, రైతులు శ్రీశైలం, జంగయ్య, వెంకటయ్య, చెన్నయ్య, సేవ్యా నాయక్, నరసింహ, లింగం ప్రజలు, అభిమానులుపాల్గొన్నారు.





## గాడాల రోడ్డుపై అదుపుతప్పిన ద్విచక్ర వాహనం ఇద్దరికి తీవ్ర గాయాలు ఒకరి పరిస్థితి విషమం

ప్రజాకలం మహాదేవపూర్ జనవరి 29

మహాదేవపూర్ మండల కేంద్రంలోని జాతీయ రహదారి 365 ఆయప్ప టెంపుల్ వద్ద గాడాలు పడ్డ రోడ్డు పై అదుపుతప్పి ద్విచక్ర వాహనం పై నుండి పడి ఇద్దరికీ తీవ్ర గాయాలు అయ్యాయి వెంటనే 108 సమాచారం ఇవ్వగా మహాదేవపూర్ సామాజిక ఆసుపత్రికి తీసుకెళ్లారు ఇద్దరి పరిస్థితి విషమించడంతో వరంగల్ ఎమ్ జి ఎమ్ ఆసుపత్రికి తరలించారు కాటారం నుండి సూరారం గ్రామం కు వెళ్లి పని ముగించుకుని తిరుగు ప్రయాణంలో ఈ ఘటన చోటుచేసుకుంది ఏదేమైనా మహాదేవపూర్ మండల జాతీయ రహదారిపై లారీలు ఎక్కువ ఉండటంతో ఒక సైడు రోడ్డు గాడాలు ఉండడంతో ద్విచక్ర వాహనాలు తరచుగా అదుపుతప్పి పడిపోతున్నారు చాలామంది చనిపోయారు కూడా కొంతమంది మంచానికి పరిమిత అయ్యారు వరస సంఘటనలు వరుస ప్రమాదాలు జరిగిన పత్రికలలో వరుస కథనాలు రాసిన అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నట్టు వ్యవహరిస్తున్నారని అని ప్రజల నుంచి విమర్శలు నిలువెత్తుతున్నాయి.

## భేటీ బచావో బేటి పడావో

తుర్కపల్లి, జనవరి 29(ప్రజా కలం ప్రతినిధి)

బేటి బచావో బేటి పడావో శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా జిల్లా మహిళా సాధికారిక బృందం, జిల్లా మహిళా శిశు, వికలాంగుల, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో తుర్కపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రంలో ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా మహిళా సాధికారత కేంద్రం జిల్లా జెండర్ స్పెషలిస్టులు భార్గ, నికిత లు మాట్లాడుతూ




మహిళలకు సంబంధించిన పిసిపిఎన్డిటి చట్టాలు, లింగ వివక్షత, గృహహింస చట్టాలు, మహిళా ఆర్థిక అభివృద్ధి ,సుకన్య సమృద్ధి యోజన పథకం ,మహిళా సంఘాల యొక్క ప్రయోజనాలు, పి ఎంఈజిపి పథకాల గూర్చి వివరించారు. అత్యవసర సమయాల్లో ఉపయోగించు ఉమెన్ హెల్ప్ లైన్ నెంబర్లు, చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్లు181,1098 ,వృద్ధులకు 14567 సైబర్ క్రైమ్ 1930 గురించి తెలిపారు. ఆడబిడ్డ పుట్టిన సందర్భంగా జన్మించిన పాప పేరు పై ప్రతి ఒక మొక్కను నాటాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సుహాసిని ,ఎంపీహెచ్ఏ జానీ పాషా, అంగన్వాడీ టీచర్లు పుట్ట సునీత, తోట భాగ్యలక్ష్మి, ఆశా కార్యకర్తలు వరమ్మ ,వరలక్ష్మి, బాలింతలు, గర్భిణీలు, మహిళలు పాల్గొన్నారు

## షీ టీంలు మహిళలకు భద్రత కల్పిస్తాయి

### : షీ టీం ఇన్చార్జి ఎస్ఐ శ్రీనివాస్

శామీర్‌పేట / జనవరి 29 (ప్రజా కలం ప్రతినిధి ) :

షీ టీంతో మహిళలకు ఎంతో భద్రత కలుగుతుందని షీ టీం ఇన్చార్జి ఎస్ఐ శ్రీనివాస్ అన్నారు. బుధవారం మూడుచింతలపల్లి మండలం లక్ష్మాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో షీ టీం పేట్ బషీరాబాద్ డివిజన్ శామీర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో షీ టీంపై ఎస్సై శ్రీనివాస్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. షీ టీం అంటే ఏమిటి, అది ఎలా పనిచేస్తుంది, మహిళలకు ఏ విధంగా ఉపయోగపడుతుందో అవగాహన కల్పించారు. ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, ఫోన్ కాల్స్, సోషల్ మీడియా ద్వారా వేధింపులు, బాల కార్మికుల వేధింపులు, బాల్య వివాహాలు, స్త్రైల్ టీం గురించి వివరించారు. ప్రభుత్వం మహిళలకు పూర్తి భద్రత ఇవ్వాలనే ఉద్దేశంతోనే షీ టీం ఏర్పాటు చేసిందని పేర్కొన్నారు. షీ టీంను ఎలా సంప్రదించాలనే విషయాలను, అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 కి కాల్ చేయాలని లేదా నేరుగా కార్యాలయంలో సంప్రదించవచ్చని ఆయన అన్నారు. ఫిర్యాదుదారుల వివరాలు కచ్చితంగా రహస్యంగా ఉంటాయని, మహిళల రక్షణ కోసమే ఎల్లవేళలా షీ టీం అందుబాటులో ఉంటుందని, ఎవరైనా వేధింపులకు గురైతే నిశ్శబ్దంగా ఉంటూ బాధపడకూడదని, ఆపదలో ఉన్న స్త్రీలకు సహాయం అందించేందుకే షీ టీం ఉందని భరోసా ఇచ్చారు. సుమారు 150 మంది బాలురకు, 200 మంది మహిళలకు షీ టీంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో టీం ఇన్చార్జ్ తుల్జారాం, కానిస్టేబుళ్లు వెంకటేష్, రాజేష్, అనూష, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శంకర్, ఉపాధ్యాయులు, బాలురు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.





## శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయం వద్ద ఘనంగా అన్నదానం

శామీర్ పేట / జనవరి 29 ( ప్రజా కలం ప్రతినిధి ) :

శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయం వద్ద ఘనంగా అన్నదానం చేపట్టారు. బుధవారం శామీర్ పేట మండలం తూంకుంట మున్సిపల్ ఉప్పర్ పల్లి పరిధిలో శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయం వద్ద అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. బోడుప్పల్ కు చెందిన శ్రీనివాసరావు వారి కుటుంబ సభ్యులు, ఉప్పరపల్లి కి చెందిన కర్కపట్ల సతీష్ వారి కుటుంబ సభ్యులు, ఉప్పరపల్లి కి చెందిన వల్లపు సత్యనారాయణ, వారి కుమారుడు ప్రభాకర్, తుర్కపల్లి కి చెందిన కీ.శే. దాసరి రాములు జ్ఞాపకార్థం ఆయన కుమారుడు దాసరి బిక్షపతి వారి కుటుంబ సభ్యులు అన్నదానం చేపట్టారు. వివిధ గ్రామాల భక్తులు పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు.

## జర్నలిస్ట్ డైరీని ఆవిష్కరించిన కలెక్టర్ క్రాంతి వల్లూరు

ప్రజా కలం ప్రతినిధి జనవరి29

సంగారెడ్డి:ప్రజాస్వామ్యంలో మీడియా రంగం అత్యంత ప్రాధాన్యత కలిగినదని, ఒక్క మాటలో చెప్పాలంటే ప్రజాస్వామ్యానికి మూలస్తంభం మీడియా అని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. బుధవారం సంగారెడ్డి కలెక్టరేట్లోని కలెక్టర్ ఛాంబర్ లో సంగారెడ్డి వర్కింగ్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ 2025 డైరీని కలెక్టర్ క్రాంతి వల్లూరు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజలకు, పాలకులకు వారధిగా ఉంటూ ఎప్పటికప్పుడు సమాచారం అందించడం గొప్ప విషయమని తెలిపారు. టెక్నాలజీకి అనుగుణంగా మీడియా రంగంలో వస్తున్న మార్పులను అందిపుచ్చుకొని రిపోర్టర్లు పనిచేస్తున్నారని మెచ్చుకున్నారు. సమాజం కోసం నిరంతరం పనిచేస్తున్న విలేకరులు ఆదర్శప్రాయులని కొనియాడారు. ఈ సందర్భంగా అందరినీ పలకరించి, మీడియా రంగంలో వస్తున్న మార్పులు, సమస్యల గురించి ఆమె అడిగి తెలుసుకున్నారు. జర్నలిస్ట్ డైరీలో జిల్లాకు సంబంధించిన జిల్లా జర్నలిస్టు ప్రతినిధుల, ఫోటో జర్నలిస్టు వీడియో జర్నలిస్టుల, జిల్లా అధికారులు, పోలీస్ అధికారుల ఫోన్ నెంబర్ల మంచి సమాచారంతో రూపొందించిన అసోసియేషన్ అధ్యక్షులు ఎం. సాయినాథ్ ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి వర్కింగ్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ సలహాదారుడు సునీల్, గౌరవ అధ్యక్షులు శంకర్రావు,



ఉపాధ్యక్షులు ఎర్ర. వీరేందర్ గౌడ్, రాజ్ కిషోర్, ప్రధాన కార్యదర్శి కృష్ణ, కోశాధికారి నాగభూషణం, అసోసియేషన్ సభ్యులు, పుండరీకం, లక్ష్మణ్, నర్సింలు, సంగమేశ్వర్, రాజేష్, బక్కప్ప, ప్రవీణ్, అంజిరెడ్డి, సకినాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కూకట్‌పల్లి జంట సర్కిళ్ల డిసి లపై జర్నలిస్టుల ఆగ్రహం

### -జర్నలిస్టుల బూచితో వసూళ్లకు పాల్పడుతున్న టౌన్‌ప్లానింగ్ అధికారులపై చర్యలు తీసుకోవాలి

### -బదనాం చేస్తే ధర్నా చేస్తాం అని హెచ్చరించిన కూకట్‌పల్లి ప్రెస్‌క్లబ్

కూకట్ పల్లి, జనవరి 29, ప్రజా కలం ప్రతినిధి:

విలేకరులను బూచిగా చూపిస్తు ఇళ్ళ నిర్మాణదారులను టౌన్‌ప్లానింగ్ అధికారులు, సిబ్బంది ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఇలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని కూకట్‌పల్లి ప్రెస్‌క్లబ్ డిమాండ్ చేసింది. ఈ మేరకు కూకట్‌పల్లి, మూసాపేట జంట సర్కిల్ డిప్యూటీ కమిషనర్‌లను కలిసి ఈ మేరకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగ జర్నలిస్టులు మాట్లాడుతూ టౌన్‌ప్లానింగ్ అధికారులు, సిబ్బంది వ్యవహారశైలితో సమాజంలో జర్నలిస్టుల విలువలు దిగజారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

విలేకరులకు డబ్బులు ఇవ్వాలంటూ నిర్మాణదారుల వద్ద నుంచి పెద్ద మొత్తంలో వసూళ్ళకు పాల్పడుతున్నారని ఆరోపించారు. సోషల్ మీడియాలో రాతలు రాయించి వాటిని విలేకరులు రాస్తున్నారంటూ




భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. టౌన్‌ప్లానింగ్ సిబ్బంది, అధికారులే వారి అవసరాల కోసం సోషల్ మీడియాలో ఉన్నవారిని విలేకరులుగా ప్రచారం చేస్తున్నారని డిసిల దృష్టికి తీసుకువచ్చారు. భవనాల వద్ద డబ్బులు ముడితే ఒక విధంగా ముట్టకపోతే మరోలా ప్రవర్తిస్తున్నారని ఆరోపించారు.

విలేకరులకు డబ్బులు పంచుతున్నామని చెప్పుకుతిరుగుతున్న టౌన్‌ప్లానింగ్ అధికారిపై తగిన చర్యలు తీసుకోవాలని మూసాపేట డిసి గంగాధర్‌ను డిమాండ్ చేశారు. తప్పుడు ప్రచారం చేస్తున్నవారిపై తగిన చర్యలు తీసుకోకపోతే సర్కిల్ కార్యాలయం ఎదుట ధర్నా చేపడుతామని హెచ్చరించారు. కూకట్‌పల్లి సర్కిల్ టౌన్‌ప్లానింగ్‌లో ఉన్న అవినీతి సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ఉపకమిషనర్ వంశీకృష్ణకు సూచించారు. ఈ సందర్భంగా డిసిలు వంశీకృష్ణ, గంగాధర్‌లు మాట్లాడుతూ ఆయా విషయాలను జోనల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో జర్నలిస్ట యూనియన్ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు గడ్డమీది బాలరాజు, రాష్ట్ర నాయకులు ఆర్ కె దయాసాగర్, నిమ్మల శ్రీనివాస్, కూకట్‌పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎంఏ కరీం, జర్నలిస్టు సంఘం నాయకులు మాణిక్యరెడ్డి, గంగరాజు, సదా మహేశ్, శ్రీనివాస్‌యాదవ్, చంద్ర, భాస్కర్ చారి, పవన్, సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలు అకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్





నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) జనవరి 29: విద్య, వైద్య రంగాల పనితీరులో గణనీయమైన మార్పు కనిపించేలా అంకిత భావంతో పని చేయాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. బుధవారం ఆయన వర్ని మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను, పాత వర్ని లో ఒకే ప్రాంగణంలో కొనసాగుతున్న ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలతో పాటు, మహాత్మా జ్యోతిబాపూలే బాలికల గురుకులాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. సీ.హెచ్.సీ లోని లేబొరేటరీ రూమ్, ఇన్ పేషంట్ వార్డ్, హెల్ప్ డెస్క్, వ్యాక్సినేషన్ రూమ్ తదితర వాటిని పరిశీలించారు. డ్రగ్ స్టోర్ రూమ్ లోని మందుల నాణ్యత, వాటి కాలపరిమితిని చెక్ చేశారు.

ప్రతిరోజూ ఎంతమంది రోగులు సందర్శిస్తారు, ఎంతమంది ఇన్ పేషంట్లుగా చేరుతున్నారు, సరిపడా వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉన్నారా? అన్ని రకాల మందులు ఆసుపత్రి లోనే ఉచితంగా అందిస్తున్నారా తదితర వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నా రు.జ్వరం వంటి వ్యాధులతో చికిత్స కోసం వచ్చే వారికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని, మలేరియా వంటి వ్యాధులు సోకకుండా ముందస్తుగానే నివారణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ హితవు పలికారు. ప్రతి ఒక్కరు సమయ పాలన పాటిస్తూ, మెరుగైన సేవలు అందించాలన్నారు.అనంతరం కలెక్టర్ పాత వర్ని గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలు, జ్యోతిబాపూలే గురుకులాన్ని సందర్శించి అందుబాటులో ఉన్న వసతి సదుపాయాలు పరిశీలించారు. స్టోర్ రూమ్, కిచెన్ లను తనిఖీ చేసి బియ్యం, కూరగాయలు, ఇతర సరుకుల నాణ్యతను పరిశీలించారు.

నిత్యావసర సరుకులు, బియ్యం, కూరగాయల సరఫరా విషయంలో ఏవైనా ఇబ్బందులు ఉన్నాయా అని నిర్వాహకులను ఆరా తీశారు.తరగతి గదులను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న బోధన తీరును కలెక్టర్ పరిశీలించారు. ఐదవ తరగతి విద్యార్థినులతో ఆంగ్లం సబ్జెక్టులోని పాఠాలు చదివించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఏకాగ్రతతో చదువుకుని ఉన్నత స్థానాలలో రాణించాలని, ప్రభుత్వం కల్పిస్తున్న సదుపా యాలను సద్వినియోగం

చేసుకోవాలని మార్గ నిర్దేశం చేశారు. కాగా, ఉన్నత పాఠశాలలో తరగతి గదుల కొరత ఉందని ప్రధానోపా ధ్యాయులు కలెక్టర్ దృష్టికి తేగా, అదనపు తరగతి గదులను మంజూరు చేస్తామని అన్నారు. కలెక్టర్ వెంట స్థానిక అధికారులు ఉన్నారు.





## ఎన్పిడీసీఎలో నిజామాబాద్ జిల్లా కు మూడో స్థానం

నిజామాబాద్ : జిల్లా ప్రతినిధి జనవరి 29 (ప్రజా కలం)

నిజామాబాద్ జిల్లాకు ఎన్పీడీసీఎల్ కంపెనీలో మూడో స్థానం లభించింది. ఉత్తమ సేవలకు జిల్లాలకు సీఎండీ ఎన్పీడీసీఎల్ (వరంగల్) గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ప్రకటించారు. ఇందులో భాగంగా నిజామాబాద్ జిల్లాకు మూడో స్థానం లభించింది. ఈ సందర్భంగా జిల్లా సమీక్షలో చీఫ్ ఇంజినీర్ బూస అశోక్ (వరంగల్) ఆపరేషన్-1 నిజామాబాద్ జిల్లా ఎస్సీ రాపల్లి రవీందర్కు సర్టిఫికెట్, మెమెంటోను అందజేశారు.

## సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలిగా నూర్జహాన్



నిజామాబాద్ : జిల్లా ప్రతినిధి జనవరి 29 (ప్రజా కలం) సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలిగా నూర్జహాన్ ఎన్నికయ్యారు. సీపీఎం రాష్ట్ర నాలుగవ మహాసభలు ఈ నెల 25 నుంచి 28వ తేదీ వరకు సంగారెడ్డి పట్టణంలో జరిగాయి. ఈ మహాసభల్లో భాగంగా 28న నూతన రాష్ట్ర కమిటీని రాష్ట్ర మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మహాసభల్లో నిజామాబాద్ జిల్లా నుంచి పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు, కార్మిక సంఘం నాయకురాలు నూర్జహాన్ను రాష్ట్ర కమిటీ ఆహ్వానితులుగా ఎన్నుకున్నారు.



## అక్రమంగా తరలిస్తున్న నల్ల బెల్లం పట్టివేత

నిజామాబాద్ : జిల్లా ప్రతినిధి జనవరి 29 (ప్రజా కలం)

రైలులో అక్రమంగా తరలిస్తున్న నల్లబెల్లం పట్టుకున్నట్లు రైల్వే పోలీసులు బుధవారం తెలిపారు. నిజామాబాద్ రైల్వే స్టేషన్లో దేవగిరి, నాందేడ్, సంబల్పూర్ ఎక్స్ప్రెస్ రైళ్లలో తనిఖీలు చేపట్టారు. జనరల్ కోచ్లలో సీట్ల కింద పెట్టిన నల్ల బెల్లం 19 సంచులు స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. ఎవరు తరలిస్తున్నారనే వివరాలు తెలియాల్సి ఉందన్నారు. నల్ల బెల్లం విలువ రూ.3.80 లక్షలు, పటిక విలువ రూ. 11,900 ఉంటుందని తెలిపారు

## తొలి కిరణాలు" పుస్తకావిష్కరణ..

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) జనవరి 29:

ఆర్మూర్ పట్టణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళా గురుకుల డిగ్రీ కళాశాలలో "తొలి కిరణాలు" పుస్తకావిష్కరణ కార్యక్రమం బుధవారం




నిర్వహించడం జరిగింది. కళాశాలలో చదివిన పూర్వవిద్యార్థిని వద్ల శ్రీజ కవిత్వ పుస్తకాన్ని రాసింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎస్.చంద్రిక,వైస్ ప్రిన్సిపల్ డా. ఎన్. సుజాత ఎడపల్లి ఎం.ఈ.ఓ సాయిలు, విద్యార్థి తండ్రి గంగరాజు, చిన్ననాటి గురువు డాక్టర్ శారద హనుమాన్లు చేతుల మీదుగా పుస్తకావిష్కరణ కార్యక్రమం నిర్వహించినారు. కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.అతి చిన్న వయసులో పుస్తకం రాసి ముద్రించటం గొప్ప విషయమని శ్రీజని ప్రిన్సిపాల్ తో పాటు కళాశాల అధ్యాపకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం, తదితరులు పాల్గొన్నారు.

## పసుపు పరిశోధన స్థానాన్ని సందర్శించిన సిరిసిల్ల విద్యార్థులు

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) జనవరి 29:

కమ్మర్ పల్లి శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వ విద్యాలయం, పసుపు పరిశోధన స్థానాన్ని సిరిసిల్ల జిల్లా బాబు జగ్జీవన్ రావు వ్యవసాయ విశ్వ విద్యాలయం విద్యార్థులు స్టడీ టూర్ లో భాగంగా బుధవారం సందర్శించారు. పరిశోధన స్థానాన్ని సందర్శించిన విద్యార్థులకు పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త మహేందర్, ఇతర శాస్త్రవేత్తలు పసుపులో తెగుళ్ళు, చీడపీడల నివారణ పై అవగాహన కల్పించారు. పరిశోధన స్థానంలో అభివృద్ధి చేస్తున్న వివిధ రకాల పసుపు వంగడాలపై విద్యార్థులకు శాస్త్రవేత్తలు వివరించారు. పసుపు సాగు విధానంపై, వివిధ రకాల పసుపులో ఉండే కురుకుమిన్ శాతంపై, పసుపు వల్ల ఉపయోగాల గురించి విద్యార్థులకు శాస్త్రవేత్తలు సవివరంగా తెలియజేశారు.విద్యార్థులకు శాస్త్రవేత్తలు సలహాలు, సూచనలు చేశారు. కార్యక్రమంలో శాస్త్రవేత్త శ్రీనివాస్, పూడూరు జగిత్యాల జిల్లా పూడూరుకు చెందిన అభ్యుదరైతు రామిరెడ్డి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# కుంభమేళా గంగా నదిపై కర్గే వ్యాఖ్యలు తీవ్రంగా ఖండిస్తున్నాం

### -హిందువుల మనోభావాలను దెబ్బతీయద్దు
### -కుంభమేళకు మీరేమైనా సహాయం చేశారా..
### - బిజెపి మండల అధ్యక్షులు నవీన్ గుప్తా



హైదరాబాద్, జనవరి 29 (ప్రజాకలం ప్రతినిధి): కుంభమేళాలా గంగా నదిలో మునిగితే పేదరికం పోతుందా అని అడిగిన కాంగ్రెస్ పార్టీ జాతీయా అధ్యక్షుడు కార్గే చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని బిజెపి మండల అధ్యక్షులు నవీన్ గుప్తా తెలిపారు. అయ్యా మేము కుంభమేళా పోతే మీరు గాని మీ ప్రభుత్వం గానీ ఎవరికైనా ఏదైనా సహాయం చేస్తుందా, సబ్సిడీస్తుందా అని ప్రశ్నించారు. మా డబ్బులు మేము పెట్టుకొని పోయి మా కోసం ,మా నమ్మకం కోసం ,మేము నమ్ముకున్న సనాతన ధర్మం కోసం మునుగుతున్నామన్నారు. ఎవరి నమ్మకం వారిది వారి మనోభావాలను దెబ్బతీసేలా మాట్లాడిన కార్గే భక్తులకు క్షమాపణ చెప్పాలన్నారు. కుంభమేళాకు భారీ సంఖ్యలో భక్తులు తరలి వెళ్తుంటే మీకు వచ్చిన నష్టం ఏందయ్యా? మీరు ఒక హెూదాలో ఉండి మీ కార్యకర్తలకు నేర్పిస్తున్నది ఇదేనా అని ప్రశ్నించారు . ఎప్పుడూ హిందువుల పండుగలపైన ,హిందువుల పైన పడి ఏడవటమేనా మీ కాంగ్రెస్ బతుకు .. కొంచెం మారండి అని తెలిపారు. భక్తుల మనోభావాలను దెబ్బతినేలా మాట్లాడిన కార్గే మాటలను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. టేక్మల్ బిజెపి మండల అధ్యక్షులు డాకప్పగారి నవీన్ గుప్తా మరియు జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల మల్లికా అశోక్ గారు అన్నారు

# నిజామాబాద్ లో నకిలీ వైద్యుడు అరెస్ట్



నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) జనవరి 29:

ఎటువంటి లైసెన్స్ లేకుండా వైద్య వృతిని నిర్వహిస్తున్న పీఎంపీ డా.హరి కృష్ణ చారి అనే వ్యక్తిని బుధవారం అరెస్ట్ చేసినట్లు నిజామాబాద్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ రాజా వెంకట్ రెడ్డి తెలియజేశారు. ఈ మేరకు బుధవారం నగరంలోని ఏసిపి కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేసు కు సంబంధించిన వివరాలను ఎసిపి రాజ వెంకటరెడ్డి వెల్లడించారు.ఎటువంటి లైసెన్స్ లేకుండా వైద్య వృతిని నిర్వహించు చున్న పీఎంపీ డాక్టర్ హరి కృష్ణ చారి అను వ్యక్తిని అరెస్ట్ చేసి అతని వద్ద నుండి ప్రథమ చికిత్స కిట్, మందులు, స్వాదిన పరచుకున్నారు. ముప్కాల్ మండలంలోని రెంజర్ల గ్రామానికి చెందిన డా. గజ్జల హరి కృష్ణ చారి అనే నకిలీ వైద్యుడు సావెల్, మెండోరా మండల ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని అన్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు అతడిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రూరల్ సౌత్ సిఐ శ్రీనివాస్ మాక్లూరు ఎస్సై శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎంపీడీఓ..

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) జనవరి 29



బుధవారం భీంగల్ మండల అభివృద్ధి అధికారి సంతోష్ కుమార్ మండలంలోని మెండోరా గ్రామ జెడ్ పి హెచ్ ఎన్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.పాఠశాలలో విద్యార్థుల హాజరు,సిలబస్ పూర్తి పై సమీక్ష,మధ్యాహ్న భోజనం,చదువుతున్న విద్యాభివృద్ధిని స్వయంగా పరిశీలించారు. వచ్చే పదవ తరగతి పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలని విద్యార్థులకు తెలియజేశారు.100% ఫలితాలు సాధించేలా కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాలలోని తరగతి గదులు, వంటగది, స్టోర్ రూమ్, పరిశీలించారు. అనంతరం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు,బిఆర్ఎస్ నాయకులు, విడిసి సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయుల సమక్షంలో ఎంపీడీవో సంతోష్ కుమార్ కు ఉత్తమ ఎంపీడీవో అవార్డు పొందినందుకు సన్మానించారు.

# బి.అర్.ఎస్ మాజీమంత్రి శ్రీనివాస్ గౌడ్ చైత్యభూమి సందర్శన



ముంబై,(ప్రజా కలం ప్రతినిధి) జనవరి 29:

టిజేఏసి ఉద్యమ నేత, భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) మాజీమంత్రి శ్రీనివాస్ గౌడ్ బుధవారం ముంబై దాదర్లో డాక్టర్ అంబేడ్కర్ సమాధి ఐన చైత్యభూమి సందర్శించారు. బాబాసాహెబ్ కు పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళి అర్పించారు. ముంబైలోని ఎస్సి ఎస్టీ బీసీ సంఘాల ప్రతినిధులు శ్రీనివాస్ కు పంచశీల - నీలి కండువా కప్పి ఘన స్వాగతం పలికారు. ముంబై వలస జీవులు ఎదురుకొంటున్న పలు సమస్యలు మాజీ మంత్రికి సవిస్తరంగా వివరించారు. ఈ సందర్భగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఓబీసీ ల కుల గణన జరిపించాలని,

చట్ట సభల్లో కుల దామాషా ప్రకారం ప్రతినిధిత్వం కల్పించాలి, ప్రైవేటు రంగంలో ఎస్సీ ఎస్టీ బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని చైత్యభూమి సాక్షిగా డిమాండ్ చేశారు. ఇందులో బి.అర్.ఎస్ ముంబై ప్రధాన కార్యదర్శి శివరాజ్ బొల్లె, కురుమ సంఘం నేత జెట్టా కృష్ణ, రజక సంఘం నేత తడకపెల్లి నరేష్ రజక, బందు రత్నవాత్, కార్మిక నేత సిరిపంగి రవీందర్ మహారాజ్, జనగం సైదులు గౌడ్, మందపెల్లి లక్ష్మణ్ నాయి, పులిగిల్ల అశోక్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మాఘ అమావాస్య పోటెత్తిన భక్తులు

### - స్వయం భూ గా వెలిసిన శ్రీ ఉమా సంగమేశ్వర స్వామి క్షేత్ర కోనేటిలో స్నానాలు ఆచరించి పునీతులు అయిన భక్తులు





మెదక్ జిల్లా, జనవరి 29, పెద్ద శంకరం పేట ప్రజాకలం ప్రతినిధి

మాఘం మాసంలో శివరాత్రి ముందు వచ్చే ఈ మౌని అమావాస్యకు ఒక పవిత్రత ఉంది. దీనితో పెద్ద శంకరంపేట మండలం పరిధిలో కొత్తపేట కొప్పోల్ లో వెలిసిన స్వయం భూ శ్రీ ఉమా సంగమేశ్వర స్వామిని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. ఈ అమావాస్య రోజున గంగమ్మ తల్లి ఆకాశం నుండి అమృతంగా మారి కిందికి వస్తుందని నమ్ముతారు అంతేకాదు ప్రవహించే నీటిలో స్నానం చేయటం ఆనవాయితీ. దీంతో స్వామి దారి కోనేటిలో స్నానాలు ఆచరించి పవిత్రంగా భక్తులు ఉమా సంగమేశ్వర స్వామిని దర్శించుకున్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఆలయ కమిటీ వారు సకల సౌకర్యమైన ఏర్పాట్లు చేశామని అధ్యక్షులు పద్మ బాపు రాజా వివరించారు. భక్తులకు ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా అన్నదాత కిష్టప్ప గారి సంగమేశ్వర్ వరలక్ష్మి కుటుంబ సభ్యులు అన్నదానం గావించారని తెలిపారు

## థియోలాజికల్ యూనివర్సిటీ ద్వారా డాక్టర్ రేట్ తీసుకున్న కొరిపల్లి శ్రీనివాస్ ను శాలువా కప్పి అభినందనలు తెలియజేసిన డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్



ఖమ్మం ( ప్రజా కలం న్యూస్)

శ్రీ అభయ హాస్పిటల్, కూరపాటి పిల్లల వైద్యశాల చైర్మన్ డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్, డాక్టరేట్ పొందిన కొరిపల్లి శ్రీనివాస్ గారిని ఖమ్మం శ్రీ అభయ హాస్పిటల్ వైరా రోడ్డు ఖమ్మం నందు శాలువా కాపీ అభినందనలు తెలిపి మాట్లాడుతూ తల్లి తండ్రి కూతురు పేరు మీద ట్రస్ట్ ఏర్పాటు ప్రజలకు చేస్తున్న సేవ కు మంచి గుర్తింపునిచ్చి "డాక్టర్ రేట్ " తీసుకున్నందుకు నందన తెలియజేసినారు శ్రీ అభయ హాస్పిటల్ చైర్మన్ కూరపాటి ప్రదీప్ కుమార్ ఈ కార్యక్రమంలో పాల్గొన్న హాస్పిటల్ స్టాఫ్ నాగేశ్వరరావు నజీర్ రవి తదితరులు పాల్గొనరు అనంతరం శుభాకాంక్షలు తెలియజేశారు.

## శ్రీ సత్యసాయి సేవా సంస్థ, తెలంగాణ, తెలంగాణలోని నిరుద్యోగ యువత కోసం ఉచిత డేటా ఇంజనీర్ కోర్సును ప్రకటించింది

హైదరాబాద్, జనవరి 29 (ప్రజాకలం ప్రతినిధి):

తెలంగాణ యువతకు విలువైన కెరీర్ అవకాశాలను అందించే ప్రయత్నంలో, శ్రీ సత్యసాయి సేవా సంస్థ, తెలంగాణ, శ్రీ సత్యసాయి స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ కింద ఉచిత డేటా ఇంజనీర్ కోర్సును ప్రారంభిస్తోంది. వేగంగా అభివృద్ధి చెందుతున్న డేటా ఇంజనీరింగ్ రంగంలో విజయవంతం కావడానికి అవసరమైన నైపుణ్యాలతో నిరుద్యోగ గ్రాడ్యుయేట్లను సన్నద్ధం చేయడం ఈ చొరవ లక్ష్యం.

ఈ కోర్సుకు అర్హత BSc, MSc, B.Tech, M.Tech లేదా MCAలో డిగ్రీలు కలిగి ఉన్న 2021-2024 పాస్-అవుట్ గ్రాడ్యుయేట్లందరికీ ఉంటుంది. శిక్షణా కార్యక్రమం డేటా ఇంజనీరింగ్లో ప్రయోగాత్మక అనుభవాన్ని అందిస్తుంది, పాల్గొనేవారు ఈ రంగంలో సంబంధిత నైపుణ్యాలను పొందేలా చూస్తారు. ప్రోగ్రామ్లో భాగంగా, విజయవంతమైన అభ్యర్థులు కోర్సు పూర్తయిన తర్వాత ప్లేస్మెంట్ సహాయం కూడా అందుకుంటారు, డేటా ఇంజనీరింగ్లో కెరీర్లోకి ప్రవేశించడంలో వారికి సహాయపడుతుంది. ఆసక్తి గల అభ్యర్థులు మరింత సమాచారం కోసం www.sethu.aiలో నమోదు చేసుకోవచ్చు లేదా 9052372023కు కాల్ చేయవచ్చు.



## అన్నదానం మహాదానం - ఎన్ సీ రాజమౌళి

గజ్వేల్:29 జనవరి 2025 ( ప్రజా కలం ప్రతినిధి )

అన్నదాన మహాదానమని గజ్వేల్- ప్రజ్ఞాపూర్ మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ ఎన్ సి రాజమౌళి అన్నారు. బుధవారం గజ్వేల్ పట్టణ కేంద్రంలో ఇందిరా పార్క్ చౌరస్తా వద్ద అమావాస్య అన్నప్రసాద వాసవి సేవా సమితి



ఆధ్వర్యంలో అమావాస్య అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ రాజమౌళి, నాచారం దేవస్థానం మాజీ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ మాట్లాడుతూ అన్నదానం మహాదానమని గత నాలుగు సంవత్సరాలుగా ప్రతి అమావాస్య రోజున అన్నదాన కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని, కీ"శే నేతి అనసూయ జ్ఞాపకార్థం వారి కుమారులు నేతి సత్యనారాయణ, నేతి లక్ష్మి నర్సయ్య, నేతి శ్రీనివాస్, నేతి వేణుగోపాల్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అమావాస్య అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అమావాస్య నాడు అన్నదానం చేస్తే పితృదేవతలకు శాంతి కలుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కిరాణా అసోసియేషన్ అధ్యక్షుడు సిద్ధి బిక్షపతి,రీజియన్ చైర్మన్ గోలి సంతోష్, సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ సీ సంతోష్, కొమురవెల్లి సుధాకర్, సూర ఆంజనేయులు, లయన్ మల్లేశం గౌడ్, రుక్మయ్య, ఆర్యవైశ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఎన్ ఐ ఈ పీ ఐ డి రాష్ట్ర గవర్నర్

### స్పెషల్ ఎంప్లాయీస్ నేషనల్ సమావేశం

కాంటోన్మెంట్ : జనవరి 29: ప్రజా కలం ప్రతినిధి

నేషనల్ ఇన్స్టిట్యూట్ ఫర్ ది ఎంపవర్‌మెంట్ ఆఫ్ పర్సన్స్ విత్ పర్సన్స్ విత్




ఇంటలెక్చువల్ డిజేబిలిటీస్ ఆధ్వర్యంలో సికింద్రాబాద్‌లోని మనోవికాస్ నగర్‌లోని క్యాంపస్‌లో ఈ నెల 30వ తేదీన స్పెషల్ ఎంప్లాయీస్ నేషనల్ సమావేశంను తలపెట్టారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ముఖ్య అతిధిగా హాజరు కానున్నారు.ఈ కార్యక్రమంలో 150 మందికి పైగా మేధో వికలాంగులు తమ ప్రతిభను ప్రదర్శించనున్నారు. PWID యొక్క కాబోయే యజమానులు గా ఉన్న సుమారు 15 కంపెనీలు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు. వికలాంగుల ప్రతిభపై అవగాహన కల్పించడమే కాకుండా సమ్మిళిత సమాజాన్ని నిర్మించడంలో సహాయపడు తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## నూతన మెనును వెంటనే అమలు చేయాలి

### యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు రవి, తిరుపతి డిమాండ్

గజ్వేల్:29 జనవరి 2025 ( ప్రజా కలం ప్రతినిధి )

గజ్వేల్ పట్టణంలో ఉన్న బాలుర ఎడ్యుకేషన్ హబ్ హాస్టల్స్ సందర్శించిన యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు తాటికొండ రవి, మాదం తిరుపతి.



అనంతరం వారు మాట్లాడుతూ నూతన మెనూ మొదలైన కూడా అమలుకు నోచుకోలేని పరిస్థితి గజ్వేల్ హబ్ హాస్టల్లో ఉందన్నారు, స్కూల్ హాస్టల్స్ వార్డెన్ లు సమయానికి రావట్లేదని అన్నారు. విద్యార్థులకు నాసిరకం భోజనం పెడుతున్నారు. బియ్యంలో పురుగులు ఉండడంతో విద్యార్థులు ఉదయం సమయంలో బయట టిఫిన్ చేసి వస్తున్నారన్నారు. నాసి రాకపు భోజనం పెడుతూ నీళ్ల చారు పోస్తున్నారు, రాత్రి మిగిలిన చారు ఉదయం టిఫిన్ లోకి వాడుతున్నారు, నూతన మెను అమలు చేయమంటే డబ్బులు ఎక్కువగా అవుతున్నాయని పాత మెను పెడుతున్నారు, మరియు ఈ హాస్టల్స్ ని పై అధికారుల తనిఖీలు లేవన్నారు వందల మంది ఉన్న విద్యార్థులకు న్యాయం చేయలేని వార్డెన్లపై చర్యలు తీసుకోవాలని అన్నారు. లేనియెడల విద్యార్థులతో కలిసి ఉద్యమాలు చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజేష్, రాష్ట్ర కమిటీ సభ్యులు నాచారం శేఖర్, డివిజన్ నాయకులు తిమ్మాపురం యాదగిరి, సందీప్, నిఖిల్ , దినేష్ తదితరులు ఉన్నారు.



## విశ్వకర్మ మనుమయ సంఘం ఆధ్వర్యంలో మున్సిపల్ మాజీ చైర్మన్ రాజమౌళి కి ఘన సన్మానం




గజ్వేల్:29 జనవరి ( ప్రజా కలం ప్రతినిధి )

గజ్వేల్- ప్రజ్ఞాపూర్ మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ ఎస్ సీ రాజమౌళి ని బుధవారం విశ్వకర్మ మనుమయ సంగం అధ్యక్షులు గడియారం వెంకటాచారి ఆధ్వర్యంలో విశ్వకర్మ మనుమయ సంఘం కమ్యూనిటీ హాల్లో ఘనంగా సన్మానించారు.విశ్వకర్మ మనుమయా సంఘం అధ్యక్షులు గడియారం వెంకట చారి మాట్లాడుతూ ఐదు సంవత్సరాల నుండి గజ్వేల్- ప్రజ్ఞాపూర్ అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారన్నారు. వారి సారథ్యంలోనే విశ్వకర్మమైన సంఘం కమిటీ హాలు నిర్మాణం జరిగిందని రాష్ట్రంలోనే గజ్వేల్- ప్రజ్ఞాపూర్ అభివృద్ధికి విశేష కృషిచేసి ఆదర్శ మునిసిపాలిటీగా తీర్చిదిద్దిన ఘనత రాజమౌళి దే అని అన్నారు. వారి సేవలను ప్రజలు ఎప్పటికీ గుర్తుంచుకుంటారని రాబోయే రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని కోరుకుంటూ వారికి అభినందనలు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందని అన్నారు. వారితోపాటు స్థానిక మాజీ కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్య ను శాలువాతో సన్మానించారు.

ఈ కార్యక్రమంలో సంఘం పట్టణ ప్రధాన కార్యదర్శి గడియారం విఠలాచారి, కోశాధికారి అరుణోజి లక్ష్మీనరసింహ చారి, గడియారం నాగరాజు చారి, పల్లెపాడు మాజీ సర్పంచ్ కొక్కొండ శ్రీనివాస్ చారి , టిఆర్ఎస్ పట్టణ యువజన అధ్యక్షులు గడియారం స్వామి చారి, అరుణోజి శ్రీనివాస్ చారి,బాల చారి ,పరిపూర్ణ చారి,వడ్ల నరసింహ చారి, మహేష్ చారి, నారాయణ చారి, తదితరులు పాల్గొన్నారు.




విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ,
పాఠకుల విశేష ప్రజాదరణ పొందుతూ
విజయవంతంగా రెండు తెలుగు రాష్ట్రాలలో నడపబడుతున్న
'ప్రజాకలం' తెలుగు దినపత్రికకు
జర్నలిజంపై ఆసక్తి, తెలుగు భాష పట్ల అవగాహన కలిగి
వ్రాయడం, చదవడంతో పాటు ప్రస్తుత సమాజం పట్ల బాధ్యత
కలిగిన విలేకరులు అన్ని జిల్లాల నుండి బ్యూరో ఇన్‌చార్జ్‌లు, స్టాప్
రిపోర్టర్లు మండలాల వారిగా కావలెను.

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily | తెలుగు దినపత్రిక

తెలంగాణలో జిల్లాల వారిగా ఇంఛార్జ్ కావలెను



సంప్రదించాల్సిన నంబరు:
+91 95535 39999

ఆంధ్రప్రదేశ్‌లో జిల్లాల వారిగా ఇంఛార్జ్ కావలెను



## శ్రీ వసంత పంచమి వేడుకలకు మంత్రి పొన్నం ప్రభాకర్

గజ్వేల్ నియోజకవర్గం:29 జనవరి ( ప్రజా కలం ప్రతినిధి )

శ్రీ వసంత పంచమి పర్వదినాన వర్గల్ శ్రీ విద్యాధరి అమ్మవారిని దర్శించుకోనున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 3వ తేదీన జరగనున్న శ్రీ వసంత పంచమి వేడుకల ఆహ్వాన పత్రాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ కు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అమ్మవారి సంపూర్ణ కృపాకటాక్షాలు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆకాంక్షించారు. చదువుల తల్లి శ్రీ విద్యాధరి క్షేత్రాన్ని ఇప్పటికే పలు సందర్భాల్లో సందర్శించి అమ్మవారి ఆశీస్సులు పొందినట్లు స్పష్టం చేశారు. అంతేకాకుండా ఆలయ అభివృద్ధికి ప్రభుత్వ సంపూర్ణ సహకారాలు ఉంటాయని వివరించారు.

## మాజీ తహసిల్దార్ కు వీడ్కోలు పలుకుతూ నూతన తహసిల్దార్ కు స్వాగతం పలికిన కాంగ్రెస్ నాయకులు తుమ్ శ్రీకాంత్ రెడ్డి

గజ్వేల్ నియోజకవర్గం:29 జనవరి 2025 ( ప్రజా కలం ప్రతినిధి )

బదిలీపై వెళ్తున్న కుకునూరుపల్లి మండల తహసిల్దార్ మల్లికార్జున రెడ్డి కి ముద్దాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తూమ్ శ్రీకాంత్ రెడ్డి మర్యాద



పూర్వకంగా కలిసి శాలువా తో సత్కరించారు. నూతనంగా కుకునూరుపల్లి మండల తహసిల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన సుజాత కి హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ పదవిలో బదిలీ అనేది సహజం కానీ కుకునూరు పల్లి లో ఉన్న కొద్ది రోజుల్లోనే ప్రభుత్వ పాలన ప్రజలను ఒక క్రమ పద్ధతిలో తీసుకువెళ్లి మంచి పేరు సంపాదించుకున్న మల్లికార్జున రెడ్డి బదిలీపై వెళ్లిపోవడం చాలా బాధాకరంగా ఉంది అని అన్నారు.వారి యొక్క సేవలు కుకునూరుపల్లి ఎప్పుడు మర్చిపోలేను అని శ్రీకాంత్ రెడ్డిఅన్నారు.




## కుంభమేళలో భారీగా స్నానాలు

న్యూఢిల్లీ : మహా కుంభమేళా 2025.. ఇప్పుడు అన్ని దారులు పవిత్ర ప్రయాగ్ రాజ్ వైపే.. భక్త జనసంద్రానికి తీరమా.. అన్నట్టుగా త్రివేణి సంగమం సకల జనుల సందడితో కిక్కిరిసిపోతుంది.. ఈ నెల 13న మొదలైన మహాకుంభమేళ వచ్చే నెల 26 వరకు కొనసాగుతోంది. విభుడు, దేవాదిదేవతలు దివి నుంచి దిగి వచ్చే అమృత కాలమే మహా కుంభమేళ. ఈ 45 రోజుల్లో ఏ రోజులు త్రివేణి సంగమంలో పుణ్య స్నానం ఆచరిస్తే సకల శుభాలు కలుగుతాయనేది భక్తుల విశ్వాసం. అందుకే భువి నలుచెరుగుల నుంచి సాధుసంతులు, అఘోరాలు, మాన్యులు, సామాన్యులు ప్రయాగ్ రాజ్‌కు పోటెత్తుతున్నారు. డే బై డే రద్దీ పెరుగుతోంది. ఇప్పటికే కోట్ల మంది భక్తులు స్నానం ఆచరించారు . ఇన్ని రోజులు ఒక లెక్క. ఈ నెల 29న పోటెత్తే రద్దీ మరో లెక్క. జనవరి 29 ఈసారి మహాకుంభమేళలో వెరీ వెరీ స్పెషల్. ఎందుకంటే ఆరోజు అద్వీతియమైన రోజు. బుధవారం మాఘమాస మౌని అమావాస్య మహిమాన్వితమైన సుదినం..మహాకుంభ మేళలో స్నానమాచరించడమే ఎంతో పుణ్యం. ఇక మాఘ మాస మౌని అమావాస్య కలిసొచ్చిన వేళ.. గంగా స్నానం చేస్తే మరెంతో పుణ్యం. దానాలు చేస్తే జన్మ ధన్యం అనేది భక్తుల విశ్వాసం.. మౌని అమావాస్య రోజున అందరూ షాహి స్నాన్ ఆచరిస్తారు..మౌని అమావాస్య ధ్యానానికి జ్ఞానానికి చిహ్నం. ఆరోజు మౌనంగా వుంటూ ..పరమేశ్వుడిని ధ్యానిస్తూ పవిత్ర గంగా స్నానంచేసి పితృదేవుళ్లకు నీరాజనాలు అర్పిస్తారు. తద్వారా పూర్వీకులకు సద్గతులు కలగడం సహా అందరికీ సకల శుభాలు కలుగుతాయంటారు పండితులు. మహాకుంభమేళానే ఎంతో మహిమాన్వితం. ఇక ఈసారి మౌని అమావాస్య కలిసిరావడం మరెంతో శుభప్రదం..ఇప్పటికే మహా కుంభ మేళాలకు కోట్లలో తరలి వస్తున్నారు భక్తులు.ఇక మాఘ మాస మౌన అమావాస్య ఒక్కరోజే పది కోట్లకు మంచి భక్తులు తరలి వస్తారనేది అంచనా. మౌన అమావాస్య కోసం భారత రైల్వే 150 ప్రత్యేక రైళ్లను నడుపుతోంది. ఎవరికీ ఎక్కడా ఎలాంటి అసౌకర్యం కలుగకుండా యూపీ సర్కార్ పకడ్బందీ ఏర్పాట్లు చేసింది.ఈసారి ప్రయాగ్ రాజ్‌లో యువతరంగాల జోరు వెల్లి విరుస్తోంది. ఎక్కడ చూసినా యువోత్సాహం కనిపిస్తోంది. పీఠాధిపతులు, సన్యాసులు, నాగా సాధువులు, పెద్దవాళ్లకు దీటుగా యువత కన్పిస్తున్నారు. భక్తిశ్రద్ధలతో కుంభమేళలో పాల్గొంటున్నారు. కుంభమేళాకు వస్తున్న యువత గురించి ప్రధాని మోదీ ప్రత్యేకంగా ప్రస్తావించారు.. దేశంలోని యువత తమ ఆచార సంప్రదాయాలను తెలుసుకున్నప్పుడే మన మూలాలు బలపడతాయన్నారు ప్రధాని. ఇక మౌని అమావాస్య కోసం దేశ విదేశాల నుంచి యువత ప్రయాగ్ రాజ్ పయనమైంది. జనవరి 29 బుధవారం.. మాఘమాస మౌని అమావాస్య మహాకుంభ మేళ సందడి ఇక పక్కగా మరో లెవల్ కానుంది.

# మంత్రి శ్రీధర్ బాబును కలిసిన మాస్టర్ మైండ్స్ స్కూల్స్ అధినేతలు

మల్కాజిగిరి,జనవరి29,(ప్రజా కలం ప్రతినిధి)

విదేశాల్లో పర్యటించి వచ్చిన తెలంగాణ రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్,పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీదర్ బాబు ను మాజీ సైనికుడు, యూత్ కాంగ్రెస్ సంయుక్త కార్యదర్శి సంతోష్ రెడ్డి, మాస్టర్ మైండ్స్ ఇంటర్నేషనల్ స్కూల్ అధినేతలు సుధాకర రెడ్డి, హరిబ్రహ్మం,రామకృష్ణ, శ్రీకాంత్ రెడ్డి,అభిజిత్,భాను ప్రకాష్ రెడ్డి లు మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించినట్లు తెలిపారు. విదేశీ పర్యటనలో అనేక ముఖ్యమైన కంపెనీ లతో ఒప్పందాలు కుదుర్చుకోని రావడం రాష్ట్ర అభివృద్ధికి గర్వకారణం అన్నారు.విదేశీ పర్యటనలో



భాగం గా మొత్తం 1,78,950 కోట్ల పెట్టుబడుల ను తెలంగాణ రాష్ట్రానికి ఆకర్షించడమే కాకుండా 49,500 ఉద్యోగాల భరోసాను కూడా సాధించారని మంత్రి శ్రీధర్ బాబును కొనియాడారు.ఈ పెట్టుబడుల ద్వారా తెలంగాణ రాష్ట్రం ప్రపంచ ఆర్థిక ప్రాధాన్యత కలిగిన అగ్రరాజ్యాలలో బహుళ జాతి కంపెనీల తో భాగ స్వామ్యం గా మారింది అన్నారు.ఈ పర్యటనలో ఎన్నో ప్రముఖ కంపెనీ ల ప్రతినిధులతో మం త్రి సమావేశమై,రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు అనువైన పరిస్థితుల గురించి వివరి స్తూ,పారదర్శకతతో కూడిన పాలన,అవలంబ నీయమైన విధానాలను చూపించారు అని తెలిపారు.మంత్రి స్వదేశానికి,స్వరాష్ట్రానికి తిరిగి వచ్చిన సందర్భంగా ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి, ఈ ఘనతను అభినందిస్తూ సత్కరించామని అన్నారు. విజయవంతమైన పర్యటన తెలంగాణ రాష్ట్రానికి ఒక కొత్త మార్గదర్శకంగా నిలవడం తథ్యం అని చెప్పారు.

# ఘనంగా ప్రముఖ పారిశ్రామికవేత్త మన్నె సుబ్రమణ్యం 56 వ జయంతి

మల్కాజిగిరి,జనవరి 29(ప్రజా కలం ప్రతినిధి)

ప్రముఖ పారిశ్రామికవేత్త మన్నె సుబ్రమణ్యం 56వ జయంతి వేడుకలలో భాగంగా బుదవారం మన్నె సుబ్రమణ్యం చారిటబుల్ ట్రస్ట్,మన్నె మిత్రమండలి అధ్వర్యంలో కుషాయిగూడ ఇండస్ట్రీయల్ క్యాంటిన్ వద్ద రక్తాదాన శిబిరం,అన్నదానం నిర్వహించారు. ఈసందర్భంగా ఎన్టీఆర్ బ్లడ్ బ్యాంక్ వారితో కలసి నిర్వహించిన కార్యక్రమంలో పెద్ద ఎత్తున రక్తాదానం చేశారు. రక్తాదానం చేసిన వారికి మన్నె సుబ్రమణ్యం తనయుడు నాగఫణీంద్ర సర్టిఫికెట్లను అందజేశారు. అనంతరం అన్నదానం చేశారు.వివిధ పార్టీలకు చెందిన పలువురు



నాయకులు మన్నె సుబ్రమణ్యం చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావులు మాట్లాడుతూ నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన మన్నె సుబ్రమణ్యం ఎంతో మంది పేదలకు ఆర్థికంగా,విద్యా,వైద్యం, విదేశాల్లో చదువులు వంటి ఎన్నో సహాయసహకరాలు అందిచారని తెలిపారు. పరిశ్రమలు, ఆసుపత్రి, వంటి ఎన్నో పరిశ్రమలు స్థాపించి లక్షల మంది కి ఉపాది కల్పిచారని గుర్తు చేశారు. ఆయన చేసిన సేవ లు ఆయన అశయాలను కొనసాగిం చేందుకు మన్నె సుబ్రమణ్యం ట్రస్ట్ పేరుతో సేవకార్యక్రమాలు చేపడుతామని ఆయన తనయుడు నాగఫణీంద్ర తెలిపారు. ఈకార్యక్రమంలో సముద్రాల వేణుగోపాలా చారీ, నాయకులు టిజికె మూర్తి, సబ్బినేని వాను,పాపరావు, హన్మంతరెడ్డి, నాగమురళీ, వాసిరెడ్డి శివప్రసాద్, ఉప్పలపాటి రఘు,మధు, నీరుగొండ సతీన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని దానాల కన్నా అన్నదానం గొప్ప కార్యం.

## - వాసవి మిత్ర మండలి చేస్తున్న కృషి అభినందనీయం.
## - కుషాయిగూడ పోలీస్ ఇన్స్పెక్టర్ జి అంజయ్య.

మల్కాజిగిరి,జనవరి29, (ప్రజా కలం ప్రతినిధి)

అన్ని దానాల కన్న ఆకలితో ఉన్నవారి కడుపు నింపే అన్నదానం గొప్పదని కుషాయిగూడ పోలీస్ ఇన్స్పెక్టర్ జి.అంజయ్య అన్నారు.ప్రతి నెల అమావాస్య రోజున అన్నదాన కార్యక్రమాన్ని వాసవి మిత్ర మండలి పూనుకోవడం శుభ పరిణామం అని ఈ సందర్భంగా నిర్వాహకులను అభినందించారు. బుధవారం వాసవి మిత్రమండలి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆధ్వర్యంలో ఈసిఐఎల్ క్రాస్ రోడ్ లో అమావాస్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమానికి చర్లపల్లి కాలనీల సమాఖ్య సిసిఎస్ అధ్యక్షులు ఎంపల్లి పద్మా రెడ్డి తో కలిసి కుషాయిగూడ ఇన్స్పెక్టర్ అంజయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం కుషాయిగూడ కు చెందిన పేద వృద్ధురాలు మాలే వరమ్మ కొండూరి విజయ మరియు అంబేద్కర్ నగర్ కు



చెందిన పడకంటి రామచందర్ గుప్తాలకు ఈనెల పించిని ముగ్గురికి 1000 రూపాయలు చొప్పున అందజేశారు.ఈ కార్యక్రమం లో అధ్యక్షులు పెద్ది నాగరాజు గుప్త ప్రధాన కార్యదర్శి రెబెల్లి శ్రీనివాస్ గుప్త కార్యనిర్వాహక కార్యదర్శి ఉపాధ్యక్షులు చెన్న చక్రపాణి గుప్త నంగునూరి తదితరులు పాల్గొన్నారు.

# దోమల నివారణ చెత్త సేకరణకు స్పెషల్ డ్రైవ్

## మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్

మల్కాజిగిరి,జనవరి29, (ప్రజా కలం ప్రతినిధి) దోమల నివారణ చెత్త సేకరణకు ఫిబ్రవరి మొదటి వారంలో డివిజన్ లో స్పెషల్ డ్రైవర్ నిర్వహిస్తున్నట్లు మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవన్ తెలిపారు. బుధవారం మల్కాజిగిరి కార్పొరేటర్ కార్యాలయంలో జిహెచ్ఎంసి సానిటేషన్, ఎంతమాలజీ సిబ్బందితో కలిసి సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫిబ్రవరి మొదటి వారంలో దోమల నివారణకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు అధునాతన పరికరాలతో నూతన విధానాలతో దోమల నియంత్రణ నాలాల శుద్ధికరణ చేయాలని నిర్ణయించినట్టు చెప్పారు. కాలనీ సంఘాల ప్రతినిధులు మేధావులు యువత ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కార్పొరేటర్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏ ఎం ఓ హెచ్ మంజుల,ఎస్ఎస్ శ్రీనివాస్, ఎంతమాలజీ వనజ,శివ,గిరి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



# చేబర్తి పెద్ద చెరువు కు ప్రత్యేక పూజలు

## -కూడవెల్లి జన్మస్థలం చేబర్తి పెద్ద చెరువు
## -చేబర్తి చెరువును పర్యాటక స్థలంగా అభివృద్ధి చేయాలి
## -మాజీ సర్పంచ్ అశోక్, - ఉప సర్పంచ్ స్వామి

గజ్వేల్ నియోజకవర్గం: 29 జనవరి ( ప్రజా కలం ప్రతినిధి)

కూడవెల్లి వాగు జాతర ప్రారంభం అయిన సందర్భంగా బుధవారం గజ్వేల్ నియోజకవర్గం మర్కుక్ మండలం చేబర్తి పెద్ద చెరువులో బుధవారం నాడు గ్రామస్తుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. చెరువు కట్ట మీద వెలసిన కట్ట మైసమ్మ తల్లికి, ఎల్లమ్మ తల్లికి, హనుమాన్ స్వామికి కొబ్బరికాయలు కొట్టి విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ తాజా మాజీ సర్పంచ్ అశోక్, తాజా మాజీ ఉప సర్పంచ్ స్వామి, ఎంఈఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేబర్తి యాదగిరి, విగ్రహాల ఉత్సవ కమిటీ చైర్మన్ జాలని యాదగిరి, స్వేరో సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు చిన్ని కృష్ణ, యువ నాయకుడు పోయిల బాలస్వామి, సారధి ఫౌండేషన్ చైర్మన్ గుడాల శేఖర్ గుప్తలు మాట్లాడుతూ కూడవెల్లి వాగు జాతర ప్రారంభమైన సందర్భంగా కూడవెల్లి జన్మస్థలమైన చేబర్తి పెద్ద చెరువులో ప్రత్యేక పూజలు నిర్వహించి, చేబర్తి పెద్ద చెరువును పర్యాటక ప్రాంతంగా చేయాలని ప్రభుత్వానికి విన్నవించారు. దాదాపు 108 ఎకరాల విస్తీర్ణం కలిగిన పెద్ద చెరువు ద్వారా దాదాపు 300 ఎకరాల ఆయకట్టు ఉన్న ఈ ప్రాంతాన్ని ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారంచి అభివృద్ధి చేయాలని, చేబర్తి నుండి గంగాపురం వరకు చెరువు కట్టపై బి టి రోడ్డు నిర్మాణం చేపట్టాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జయరాం, నర్సింలు, గంధమల్ల తిరుపతి, గుడాల నరేష్, జాలని కరుణాకర్, చాట్లపల్లి సత్యం, గాలేష్, మహేష్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



# చేనేత పరిశ్రమ పరిరక్షణకు కృషి చేయాలని వినతి

## కేంద్ర జోలి శాఖ మంత్రి గిరిరాజ్ చౌహాన్ కి వినతి పత్రం అందిస్తున్న చేనేత టై అండ్ డై ట్రస్ట్ చైర్మన్ తడక రమేష్

భూదాన్ పోచంపల్లి, జనవరి 29,(ప్రజా కలం ప్రతినిధి: )

చేనేత పరిశ్రమ పరిరక్షణ కోసం కేంద్ర ప్రభుత్వ కృషి చేయాలని చేనేత టై అండ్ డై ట్రస్ట్ చైర్మన్ తడక రమేష్ అన్నారు. ఢిల్లీలో జరిగిన గణతంత్ర వేడుకల్లో పురపాలక కేంద్రానికి చెందిన జాతీయ అవార్డు గ్రహీత తడక రమేష్ కు ఆహ్వానం అందింది. ఈ నేపథ్యంలో కేంద్ర చేనేత జౌళి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో కేంద్ర చేనేత జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ చౌహాన్ తో వివిధ రాష్ట్రాలకు చెందిన చేనేత ప్రతినిధుల తో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో కేంద్ర మంత్రి తో పాటు సంబంధిత అధికారులకు తడక రమేష్ వినతి పత్రాలను అందించారు. చేనేత కళాకారులకు నూతన డిజైన్లపై శిక్షణతో పాటు ఈ రంగాన్ని జాతీయస్థాయితోపాటు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చే విధంగా ఎగ్జిబిషన్లో నిర్వహణ తో పాటు ఫ్యాషన్ షోలను ఏర్పాటు చేయాలని ఆయన వారిని కోరారు. దేశవ్యాప్తంగా ఈ పరిశ్రమకు గుర్తింపు వచ్చేలా ప్రాధాన్యత కల్పించాలన్నారు. కాగా చేనేత పరిచయం కార్డులను నిరంతర ప్రక్రియ సాగించే విధంగా ఆన్లన్ వ్యవస్థను ఏర్పాటు చేయాలన్నారు. ఇక్కత్ పరిశ్రమ వ్యాపారులకు ముద్ర రుణాలు అందించి ప్రోత్సహించాలన్నారు.



# చిన్మయి మార్గ్ బాధితులతో హైడ్రా కమిషనర్ రంగనాథ్ ను కలిసిన ఎమ్మెల్యే,కార్పొరేటర్

మల్కాజిగిరి,జనవరి 29,(ప్రజా కలం ప్రతినిధి)

మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రామ యాదవ్ తో కలిసి బుధవారం చిన్మయ మార్గ్ కాలనీవాసులు హైడ్రా కమిషనర్ రంగనాథ్ ను కలిశారు.ఇటీవల మీరు మిర్జాగూడ చిన్మయి మార్గ్ అసోసియేషన్



ప్రతినిధులు 66 ఫీట్ల మాస్టర్ ప్లాన్ ఉందని దానికి అనుగుణంగా రోడ్డు ఆక్రమణలకు పాల్పడ్డ ఇళ్లను కూల్చివేయాలని హైడ్రా ను ఆశ్రయించారు. స్పందించిన హైడ్రా బృందం కొద్ది రోజుల క్రితం చిన్మయి మార్గ్ కు వచ్చి రోడ్డు ఆక్రమణలకు గురైన ఇళ్లను గుర్తించి మార్కింగ్ చేసి వెళ్లారు.దీంతో బాధితులు బుధవారం మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మరియు స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రామ్ యాదవ్ లతో కలిసి హైడ్రా కమిషనర్ ను కలిశారు. ఎన్నో సంవత్సరాల నుంచి ఇల్లు నిర్మించుకొని చిన్మయి మార్గ్ ప్రాంతంలో నివాసముంటున్నామన్నారు ముమ్మాటికి 66 ఫీట్ల రోడ్డు లేదని స్పష్టంగా హైడ్రా కమిషనర్ రంగనాథ్ కు కాలనీవాసులు ఎమ్మెల్యే, కార్పొరేటర్ తో కలిసి చెప్పినట్లు తెలిపారు. సానుకూలంగా స్పందించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్ త్వరలో సమావేశం ఏర్పాటు చేసి వాస్తవాలు తెలుస్తామని చెప్పారన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు మేకల రాము యాదవ్ మరియు చిన్మై మార్గో ప్రజలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బోయిన్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కు శుభాకాంక్షలు

మల్కాజిగిరి,జనవరి 29 (ప్రజా కలం ప్రతినిధి)

హైదరాబాద్ బోయిన్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్గా నియమితులైన ఆనంద్ ను మల్కాజిగిరి వినాయక నగర్ కు చెందిన మైనంపల్లి యువసేన అధ్యక్షులు బాలరాజు యాదవ్ కలిసి శుభాకాంక్షలు తెలియజే సినట్లు చెప్పారు.



Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **Kalakonda Ramakrishna**, Printed at M/s. Swetha Offset Printers, H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State and Published from H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State, Editor: **Kalakonda Ramakrishna**, RNI. Regn.No. TELTEL/2010/33275, Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com